RNI No. APTEL/2006/17880 www.bharathasakthi.com



# భారత శక్తి®

తెలుగు దినపత్రిక
VOICE OF INDIAN
Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal



సంపుటి: 20 సంచిక:19 హైదరాబాద్, ఆదివారం, 29 జూన్ 2025 పేజీలు: 12 వెల: 1.00

## ఆటంకాలు అధిగమించి కంచ గచ్చిబౌలిని అభివృద్ధి చేస్తాం: సీఎం

హైదరాబాద్: ఆటంకాలను అధిగమించి కంచ గచ్చిబౌలిని అభివృద్ధి చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. అక్కడి భూముల్లో అభివృద్ధి ఆటంకాలు తాత్కాలికవేనని, కంచ గచ్చిబౌలిలో కొత్త కంపెనీల ఏర్పాటుతో 5 లక్షల ఉద్యోగాలు వస్తాయన్నారు. పీజేఆర్ ఫ్లైఓవర్‌ను ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం ప్రసంగించారు.



" హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీర్చేందుకు పి.జనార్ధన్‌రెడ్డి (పీజేఆర్) చేసిన కృషి మరువలేనిది. ఆయన పోరాటాల వల్లే హైదరాబాద్‌కు కృష్ణా, గోదావరి జలాలు వచ్చాయి. ఎప్పుడు పిలిచినా పలికే పేదల నాయకుడిగా ఎంతో గొప్ప పేరు సంపాదించారు. హైదరాబాద్ దోమలగూడలోని పీజేఆర్ ఇల్లు ఒక జనతా గ్యారేజీగా కనిపించేది. పీజేఆర్ కృషితోనే హైటెక్ సిటీ గచ్చిబౌలికి మంజూరైంది. హైటెక్ సిటీకి నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఆయన పునాది రాయి వేస్తే.. చంద్రబాబు దాన్ని మరోస్థాయికి తీసుకెళ్లారు. ప్రపంచంలోని నగరాలతో హైదరాబాద్ పోటీ పడాలి. న్యూయార్క్, టోక్యో వంటి నగరాలతో హైదరాబాద్ పోటీపడుతోంది. ఎంత మంది రాక్షసులు అడ్డుపడినా మా యజ్ఞం ఆగదు. రైజింగ్ తెలంగాణ-2047 లక్ష్యంతో మాతో అందరూ కలిసి వస్తున్నారు.

3 లేయర్లుగా తెలంగాణ..

3 లేయర్లుగా తెలంగాణ రాష్ట్రాన్ని విభజించాలనుకున్నాం. రాబోయే 100 రోజుల్లో కోర్ అర్బన్ రీజియన్‌కు సంబంధించిన ప్రణాళికలు సిద్ధమవుతాయి. కాలుష్యం కారణంగా నేడు ఢిల్లీలో నివసించలేని పరిస్థితి ఏర్పడింది. దేశ రాజధానిలో నివసించలేని పరిస్థితి వచ్చిందంటే పాలకులు సరైన ప్రణాళిక లేకపోవడమే కారణం. వర్షం వస్తే చెన్నై అతాలాకుతలమవుతోంది, బెంగళూరు నగరం ట్రాఫిక్‌లో చిక్కుకుంటోంది. ఢిల్లీ, చెన్నై, బెంగళూరు నుంచి మనం నేర్చుకోవాలి. హైదరాబాద్‌లో కాలుష్యం తగ్గించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాం. డీజిల్ బస్సులను నగరానికి అవతలకు పంపించే చర్యలు చేపట్టాం. నగరంలో 3వేల ఎలక్ట్రిక్ బస్సులు మాత్రమే తిరిగేలా చూస్తాం. ఎలక్ట్రిక్ కార్లు, ఆటోలు కొంటున్న వారికి పన్ను లేకుండా చేస్తున్నాం. నాలాలు కబ్జాలకు గురవడం వల్లే నగరంలో ముంపు తీవ్రత పెరిగింది.

చెరువుల్లో అక్రమ నిర్మాణాలను మాత్రమే హైడ్రా కూల్చి వేసింది. వరద నీళ్లు వెళ్లేందుకు చెరువుల్లేకుండా కొందరు కబ్జాలు చేశారు. బతుకమ్మకుంటను భారాస నాయకులు ఆక్రమించుకుంటే.. కబ్జా నుంచి విడిపించాం. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ అభివృద్ధి చేస్తే 5లక్షల ఉద్యోగాలు వచ్చాయి. హైదరాబాద్‌పై ఒత్తిడి పెరుగుతున్నందునే 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీని చేపట్టాం. 2029లో నియోజకవర్గాల పునర్విభజన జరగబోతోంది. శేరిలింగంపల్లి నియోజకవర్గం నాలుగు నియోజకవర్గాలుగా మారబోతోంది. అందరికీ అభివృద్ధిలో భాగస్వాములయ్యే అవకాశం వస్తుంది" అని సీఎం అన్నారు. కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, మేయర్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ తదితరులు పాల్గొన్నారు.




## తొలి భారతీయుడు శుభాన్షుతో ప్రధాని మోదీ ముచ్చట

న్యూఢిల్లీ: భారత వైమానిక దళం అధికారి, అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం లోకి ప్రవేశించిన తొలి భారతీయుడు శుభాన్షు శుక్లాతో ప్రధాని మోదీ సంభాషించారు. గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం నుండి తన అనుభవాలను ప్రధాని మోదీతో పంచుకున్నారు. ఇది ఒక అద్భుతమైన సంభాషణ అని ప్రధాని మోదీ తన సోషల్ మీడియా హ్యాండిల్ ట్విట్టర్ ద్వారా తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. వీరిద్దరూ మాట్లాడుకున్న వీడియోను ప్రధాని షేర్ చేశారు.

ఈ సందర్భంగా శుభాన్షు శుక్లా తన సంతోషాన్ని వ్యక్తపరిచారు. తన తోటి దేశస్థులకు హిందీలో సందేశం అందిస్తూ శుభాన్షు శుక్లా.. తన పట్ల ఎంతో ప్రేమాభిమానాలు కురిపిస్తూ.. తనను అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి సురక్షితంగా తీసుకువచ్చింది భారతీయ ప్రజల ప్రేమ, ఆశీర్వాదాలేనని ఈ సందర్భంగా ప్రధాని మోదీతో శుభాన్షు అన్నారు.




## పీజేఆర్ ఫ్లైఓవర్ ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: కొండాపూర్ నుంచి ఓఆర్ఆర్ వరకు నిర్మించిన పి.జనార్ధన్‌రెడ్డి(పీజేఆర్) ఫ్లైఓవర్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే గాంధీ పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఆరు వరుసలు, 24 మీటర్ల వెడల్పుతో 1.2 కి.మీ నిర్మించిన ఈ పైవంతెన అందుబాటులోకి రావడంతో గచ్చిబౌలి జంక్షన్ వద్ద ట్రాఫిక్ సమస్య నుంచి వాహనదారులకు ఊరట లభించింది. ఓఆర్ఆర్ నుంచి కొండాపూర్, హఫీజ్‌పేట్ మార్గాల్లో వెళ్లే వాహనాలకు ఇది చాలా అనుకూలంగా ఉంటుంది. హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌కు మెరుగైన కనెక్టివిటీ లభించింది. కొండాపూర్ ప్రాంతం నుంచి శంషాబాద్ విమానాశ్రయం, అక్కడి నుంచి కొండాపూర్ ప్రాంతాలకు ఎలాంటి ట్రాఫిక్ జామ్ లేకుండా నేరుగా వెళ్లే వెసులుబాటు ఈ ఫ్లైఓవర్ ద్వారా కలిగింది.

## మోదీకి ధర్మ చక్రవర్తి బిరుదు ప్రదానం

న్యూఢిల్లీ: జైన సన్యాసి ఆచార్య శ్రీ 108 విద్యానంద్ జీ మహరాజ్ శతాబ్ది ఉత్సవాలు సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కి 'ధర్మ చక్రవర్తి' ( బిరుదును శనివారంనాడు ప్రదానం చేశారు. ఆచార్య శ్రీ 108 విద్యానంద్ జీ మహారాజ్‌కు ఏడాది





పొడవునా నిర్వహించే జాతీయ నివాళికి నాంది పలుకుతూ ఈ శతాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. జైన నేత ఆధ్యాత్మిక, పండిత వారసత్వాన్ని స్మరించుకునేందుకు కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, ఢిల్లీలోని భగవాన్ మహావీర్ అహింసా భారత్ ట్రస్టు సహకారంతో ఈ శతాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తున్నారు.

ధర్మ చక్రవరి బిరుదును ప్రధాని స్వీకరిస్తూ, తనను తాను ఈ బిరుదుకు అర్హుడనని భావించడం లేదని, అయితే సాధువుల నుంచి ఏది స్వీకరించినా దానిని ప్రసాదంగా స్వీకరించాలనేది మన సంస్కృతి అని చెప్పారు. ఈ ప్రసాదాన్ని తాను వినయంగా స్వీకరిస్తూ తల్లి భారతికి అంకితమిస్తున్నానని అన్నారు.

ఆచార్య విద్యానంద్ జీ 1987 జూన్ 28న 'ఆచార్య' బిరుదును అందుకున్నారని ప్రధాని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ఇది కేవలం గౌరవం కాదని, జైన సంస్కృతిని సంయమనం, కరుణతో అనుసంధానించే పవిత్ర ధార అని అన్నారు. క్రమశిక్షణ, సన్యాసి జీవితాన్ని గుర్తుచేసే వేడుకలు ఇవని పేర్కొంటూ ఆచార్యకు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆచార్య శ్రీ 108 విద్యానంద్ జీ మహారాజ్ స్మారక పోస్టల్ స్టాంపును ప్రధానమంత్రి మోదీ, కేంద్ర సంస్కృతి, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ విడుదల చేశారు. దీనికి ముందు 'లైఫ్ అండ్ లెగసీ ఆఫ్ ఆచార్య శ్రీ 108 విద్యానంద్ జీ మహారాజ్' పేరుతో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను మోదీ, షెకావత్ సందర్శించారు. ఆచార్య ఆధ్యాత్మిక ప్రయాణంలోని కీలక ఘట్టాలను గుర్తు చేసే కుడ్యచిత్రాలను ఈ ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించారు.

## నిరుద్యోగ యువత పోరాటానికి బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు: హరీష్‌రావు

హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు అవుతున్న జాబ్ క్యాలెండర్ ఎందుకు అమలు చేయడం లేదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు (ప్రశ్నించారు. జాబ్ క్యాలెండర్ అమలు చేయకపోవడంతో నిరుద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. నిరుద్యోగులకు




ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని జూలై 4వ తేదీన ఛలో సచివాలయం సమ్మెకు నిరుద్యోగులు పిలుపునిచ్చారని తెలిపారు. నిరుద్యోగుల ఛలో సచివాలయం సమ్మెకు తాము సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని ప్రకటించారు. ఈ సందర్భంగా హలో నిరుద్యోగి, ఛలో సెక్రటేరియట్ సమ్మె పోస్టర్‌ని హరీష్‌రావు ఇవాళ(శనివారం) తెలంగాణ భవన్‌లో విడుదల చేశారు. అనంతరం మీడియాతో హరీష్‌రావు మాట్లాడారు. నిరుద్యోగుల ఛలో సచివాలయం సమ్మెకి సీపీఎం పార్టీ మద్దతు ఇచ్చినట్లు నిరుద్యోగులు చెప్పారని పేర్కొన్నారు హరీష్‌రావు.

బీఆర్ఎస్ హయాంలో 95 శాతం ఉద్యోగాలు తెలంగాణ బిడ్డలకే దక్కేలా మాజీ సీఎం కేసీఆర్ చొరవ తీసుకున్నారని హరీష్‌రావు గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తామన్న జాబ్ క్యాలెండర్‌లో ఒక్క నోటిఫికేషన్ కూడా విడుదల చేయడం లేదని.. నిరుద్యోగులు ఆందోళనలో ఉన్నారని చెప్పుకొచ్చారు. ఇది జాబ్ క్యాలెండర్ కాదు.. జాబ్ లెస్ క్యాలెండర్. ఇది దగా క్యాలెండర్ అని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఏడాదికి లక్ష ఉద్యోగాలు ఇస్తామని కాంగ్రెస్ నిరుద్యోగులకు హామీ ఇచ్చిందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 12 వేల ఉద్యోగాలకు మించి ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. ఎన్నికల సమయంలో ఇందిరమ్మ మనమరాలుగా మాట ఇస్తున్నానని ప్రియాంకాగాంధీ యూత్ డిక్లరేషన్ ఇచ్చారని గుర్తుచేశారు హరీష్‌రావు.

## దేశ రాజధానిలో బోనాల జాతర

న్యూఢిల్లీ, జూన్ 28: దేశ రాజధాని ఢిల్లీలో మూడు రోజుల పాటు లాల్ దర్వాజా బోనాల ఉత్సవాలు (జరుగనున్నాయి. సింహవాహిని మహంకాళి అమ్మవారి ఉత్సవాలు జూన్ 30 నుంచి జూలై 2వ వరకు ఢిల్లీలో ఘనంగా నిర్వహిస్తున్నామని సింహవాహిని శ్రీ మహంకాళి దేవాలయ ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. జూన్ 30న తెలంగాణ భవన్‌లో ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశామని చెప్పారు. జూలై 1న ఇండియా గేట్ నుంచి తెలంగాణ భవన్ వరకు మహంకాళి అమ్మవారి ఊరేగింపు ఉంటుందన్నారు. జూలై రెండవ తేదీన పోతురాజు, కళాకారుల నృత్యాలు ఉంటాయని వెల్లడించారు.



గత పదేళ్ల నుంచి ఢిల్లీలో తెలంగాణ భవన్‌లో సింహవాహిని మహంకాళి అమ్మవారి బోనాలు ఘనంగా నిర్వహిస్తున్నామని కమిటీ సభ్యులు తెలిపారు. ఢిల్లీలో ఉన్న తెలుగు వారంతా పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొనాలని ఆహ్వానించారు. లాల్ దర్వాజా బోనాల ఉత్సవాలకు పెద్ద సంఖ్యలో పలువురు ప్రముఖులు రాబోతున్నారని సింహవాహిని శ్రీ మహంకాళి దేవాలయ ఉత్సవ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

మరోవైపు తెలంగాణలో ఆషాఢ మాస బోనాల సందడి మొదలైంది. నెల రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో భాగంగా ఈనెల 26న గోల్కొండ జగదాంబిక మహంకాళి అమ్మవారికి తొలి బోనం సమర్పించారు. బోనాల జాతరకు భారీ సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. జూన్ 26 నుంచి మొదలైన బోనాల జాతర జూలై 24తో ముగుస్తాయి. ముందుగా గొల్కొండ జగదాంబిక అమ్మవారికి తొలి బోనం సమర్పించడంతో బోనాల ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. జూలై 13న సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళీ ఆలయంలో బోనాలు సమర్పిస్తారు. ఆ తరువాత జూలై 21న లాల్ దర్వాజ సింహవాహిని అమ్మవారికి బోనాలు సమర్పిస్తారు. ఇక చివరగా గోలకొండ కోటలో బోనాల సమర్పణతో బోనాల సంబరాలు ముగియనున్నాయి.

భారత శక్తి
VOICE OF INDIAN

## ఐక్యరాజ్యసమితి ఏం చేస్తోంది

కొన్నేళ్లుగా ప్రపంచంలో యుద్ధాలు వివిధ దేశాల మధ్య జరుగుతున్నా అడ్డు కోవలసిన యుఎన్ఓ అసలు పట్టించుకోకుండా ప్రేక్షక పాత్ర వహిస్తున్నదని ఆరోపణలు వస్తున్నాయి. నిజానికి ఇది వాస్తవం కూడా. ఈనెలలో ఇజ్రాయెల్-ఇరాన్‌ల మధ్య అత్యంత భయానకంగా మొదలైన యుద్ధాన్ని కూడా నిలువరించే ప్రయత్నాలను ఐరాస చేయడం లేదని విమర్శలు వస్తున్నాయి.మానవుని మనుగడ కోసం వనరులకు మరింతగా అవసరాలు తీర్చేందుకు పెరిగిన సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకుని గ్రహాంతరాల కు వెళ్లి మరీ ఖనిజాలు, నీటి వనరులు తదితర ప్రకృతి వనరులు కనుగొనే ప్రయత్నం చేస్తుంటే అదే పరిజ్ఞానం వినియోగించుకొని భూమండలంలో కొన్ని దేశాలు యుద్ధం పేరుతో విధ్వంసం సృష్టి స్తూ మానవ వినాశనం కోరుకోవటం క్షమించరాని నేరంఅసలు యుద్ధం అంటేనే ఒక అనాగరిక చర్య. ఇలాంటి అనాగరిక వ్యవస్థలో వున్న కొన్ని దేశాలను యుద్ధం నివారించేందుకు మరికొన్ని మా నవ సంక్షేమ కార్యక్రమాలకు భిన్నంగా మారకుండా ఉండే లక్ష్యంతో అమెరికాలోని న్యూయార్క్‌లో ఐక్యరాజ్యసమితి (యుఎన్ఓ) ఏర్పాటైంది. అయితే కొన్నేళ్లుగా ప్రపంచంలో యుద్ధాలు వివిధ దేశా ల మధ్య జరుగుతున్నా అడ్డు కోవలసిన యుఎన్ఓ అసలు పట్టించుకోకుండా ప్రేక్ష క పాత్ర వహిస్తున్నదని ఆరోపణలు వస్తున్నాయి. నిజానికి ఇది వాస్తవం కూడా. ఇజ్రాయిల్, హమాస్, రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య సుమారు రెండేళ్లుగా జరుగు తున్న యుద్ధంలో ఆస్తి ప్రాణ నష్టాలు దా రుణంగా సంభవిస్తున్నా ఏ మాత్రం పట్టించుకోకపోగా ఈనెలలో ఇజ్రాయెల్- ఇరాన్ మధ్య అత్యంత భయానకంగా మొదలైన యుద్ధాన్ని కూడా ఐరాస పట్టించుకు న్నట్టు కనిపించడం లేదు. పైగా రగులుతున్న రావణకాష్టంలో ఐరాసలో శాశ్వత సభ్యత్వం కలిగిన అగ్రదేశాలు మరింతగా ఆజ్యం పోస్తూ యుద్ధాన్ని ఉధృతం చేసే ప్రయత్నం చేయటం మరింత విషాదకరం. ఐక్యరాజ్యసమితి స్థాపనకు ముఖ్య కారణం పరిశీలిస్తే అసలు విషయాలు బోధపడతాయి. ఐరాస రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత 1945 అక్టోబర్ 24న అధికారికంగా ప్రారంభమైంది. దాని చార్టర్‌ని చైనా, ఫ్రాన్స్, సోవియట్ యూనియ న్, యునైటెడ్ కింగ్‌డమ్, యునైటెడ్ స్టేట్స్, ఇతర దేశాలకు సంతకం చేసి, వారు ఆమోదించిన తరువాత ఉనికిలోకి వచ్చింది.ప్రస్తుతం 75 సంవత్సరాలు గడచినా తొలుత రూపొందించిన చార్టర్ ప్రకారం అంతర్జాతీయ శాంతిభద్రతలు కాపాడటం, అవసరమైన వారికి మానవతా సహాయం చెయ్యటం వంటివాటితో పాటు మానవ హక్కులు పరిరక్షించటానికి కృషి కూడా ఐరాస ఆధ్వర్యంలో పెద్దగా జరగడం లేదు. అంతర్జాతీయ చట్టాలను నిలబెట్టే దిశగా ఆశించిన మేర ఆ సంస్థ అంతగా చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి.అంతర్జాతీయ శాంతి కి ముప్పు ఉందా లేదా దురాక్రమణ చర్య ఉందా అని నిర్ణయించడానికి ఏర్పాటైన 15 మంది సభ్యులతో కూడిన భద్రతా మండలి సభ్యులు వుంటారు. అంతర్జాతీయ శాంతి భద్రతలు కాపాడటం ఈ మండలి ముఖ్య భాద్యత. వీరంతా ఒక్కో ఓటును కూడా కలిగి ఉంటారు.వీరు ఆదేశించిన నిర్ణయాలను అన్ని సభ్యదేశాలు పాటించాల్సి వుంటుంది. కొన్ని సందర్భాల్లో ఈ భద్రతామండలి అంతర్జాతీయ శాంతిభద్రతలను పరిరక్షించటానికి లేదా పునరుద్ధరించటానికి అంక్షలు విధించటానికి లేకుంటే బల ప్రయోగం చేసి కాపాడే అధికారాన్ని సైతం కలిగి వుంది. ఈ ఆర్థిక సంవత్సరం ఈ భద్రతామండలిలో సభ్యులుగా మనకు అత్యంత శత్రువైన పాకిస్థాన్‌తో సహా పన్నెండు దేశాలు వున్నాయి. అవి అల్జీరియా, చైనా, డెన్మార్క్, ఫ్రాన్స్, గ్రీస్, గయాన, పనామా, రిపబ్లిక్ కొరియా, రష్యా, సియెర్రా లియోన్, స్లోవేనియా దేశాలు వున్నాయి. అక్షరమాల ప్రకారం ఒక్కొక్క నెల ఒక్కో సభ్య దేశం మండలి అధ్యక్ష పదవిని నిర్వహించటం జరుగుతుంది.అయినా, ఐక్యరాజ్యసమితి భద్రతామండలిలో శాశ్వ త సభ్యతం కలిగిన చైనా, ఫ్రాన్స్, రష్యా, యునైటెడ్ కింగ్‌డమ్, యునైటెడ్ స్టేట్స్‌లు. కాగా ఈ దేశాలు అతిముఖ్య తీర్మానాలకు సంబంధించిన ఓటింగ్‌లో వీటో అధికారం కలిగి ఉన్నాయి. దాంతో ఈ ఐదు దేశాలు ‘ఆడిందే అట పాడిందే పాట’ అని చెప్పాలి. ఈ శాశ్వత సభ్యత్వం కలిగిన ఐదు దేశాలు రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో మిత్రదేశాలుగా ఉండి ఆ యుద్ధంలో విజేతలుగా నిలిచాయి.నాటి నుంచి ప్రపంచం లోనే అత్యంత శక్తివంతమైన సైనిక దళాలను నిర్వహిస్తున్నాయి. అలాగే, ప్రపంచం లోనే 10 అతిపెద్ద ఆయుధ ఎగుమతిదారుల జాబితాలో ఈ ఐదు దేశాలు వున్నాయి. ఇంకా అనేక మౌలిక సిద్ధాంతాలతో ఏర్పాటైన ఈ ఐక్యరాజ్యసమితిలో సుమారు పదివేల మంది ఉద్యోగులు వివిధ హోదాల్లో పని చేస్తున్నారు. అయినప్పటికీ యుద్ధం పేరుతో రగులుతున్న పలు దేశాల్లో జోక్యం చేసుకోవటానికి ఐక్యరాజ్యసమితి ముందుకు రాలేని స్థితి. కారణం ఈ ఐదు శాశ్వత సభ్యదేశాలు ‘తానా అంటే తందాన అనటమే’ అనే ఆరోపణలు వున్నాయి. 2019 జూన్ 13న ఐక్యరాజ్యసమితి వచ్చే 2030 నాటికి ప్రపంచ ఆర్థిక నివేదికను సుస్థిర పరిచే అజెండాని వేగవంతం చెయ్యటానికి సంతకాలు చెయ్య టం జరిగింది. అయితే, సభ్య దేశాలు 2025 నాటికి కూడా సభ్యత్వం చెల్లింపులో జాప్యం చేసిన కారణంగా సమితి ఆర్థిక సంక్షోభంలో వుంది.వీటిలో ముఖ్య సభ్య త్వం కలిగిన యునైటెడ్ అమెరికా తరచూ కావాలని యునైటెడ్ నేషన్స్‌ని ప్రభావితం చెయ్యటానికి సభ్యత్వ చెల్లింపుల్లో ఆలస్యం చేయటంతో ఇతర దేశాలు కూడా దీన్ని అనుకరించి సభ్యత్వం చెల్లించటంలో అల క్ష్యం చెయ్యటం జరుగుతోంది. ఫలితంగా ఐక్యరాజ్యసమితి ఆర్థిక సంక్షోభంలో కూరుకు పోయింది. చివరికి మొత్తం 193 సభ్య దేశాలకుగాను గత మే19 నాటికి కేవ లం 61 దేశాలు తమ బకాయలను పూర్తి గా చెల్లించటంతో కొంత ఆర్థిక స్థితి మెరుగయ్యింది. శాశ్వత సభ్యత్వం వున్న ఐదు దేశాలు మానవాళికి ముప్పు కలిగించే యుద్ధం సంభవించినప్పుడు దానిని నివారించేందుకు జోక్యం చేసుకోవు. కారణం వాటి ఆయుధ ఉ త్పత్తుల వ్యాపారం జో రందుకోవాలనేది దాని వెనుక వున్న ప్రధాన లక్ష్యం అన్నది నిపుణుల విశ్లేషణ.

# కమలం ఎందుకో సైలెంట్

విజయవాడ, జూన్ 28, (ల

వైసీపీ అధినేత జగన్ చేస్తున్న వ్యాఖ్యలపై కూటమి పార్టీలోని రెండు పార్టీలే ఎక్కువగా స్పందిస్తున్నాయి. తెలుగుదేశం పార్టీ ఎటూ అందులో ముందుంటుంది. ఇక జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ కూడా జగన్ వ్యాఖ్యలకు గట్టిగానే కౌంటర్ ఇస్తున్నారు. కానీ మూడో మిత్రపక్షమైన భారతీయ జనతా పార్టీ మాత్రం జగన్ విషయంలో ఎందుకో మౌనంగా ఉన్నట్లు కనిపిస్తుంది. జగన్ చేసే విమర్శలను తిప్పికొట్టడానికి బీజేపీ నేతలు ఎవరూ పెద్దగా ముందుకు రావడం లేదు. రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి నేతలు ఎవరూ జగన్ పై విమర్శలు చేయకపోవడం ఇప్పుడు ఏపీ పాలిటిక్స్ లో హాట్ టాపిక్ గా మారిందంటున్నారు. కనీసం రాష్ట్రంలో బీజేపీ లో ఉన్న జగన్ వ్యతిరేక నేతలు కూడా పెదవి విప్పడం లేదు. ధాని నరేంద్ర మోదీ నుంచి మొదలు పెడితే కేంద్ర మంత్రులు రాష్ట్రానికి వచ్చినా జగన్ ప్రస్తావన తేవడం లేదంటున్నారు తెలుగు తమ్ముళ్లు. గతంలో రాష్ట్రానికి వస్తే మోదీ, నిర్మాలా సీతారామన్, అమిత్ షా వంటి వారు వచ్చినప్పుడు చంద్రబాబు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా విమర్శలు చేసే వారని, కానీ నేడు కేంద్ర మంత్రులు సయితం జగన్ పేరు ప్రస్తావించకపోవడం ఎక్కడో డౌట్ కొడుతుందని అంటున్నారు. రాజధాని అమరావతి పనుల రీలాంచ్ కు వచ్చిన సందర్భంలోనూ ప్రధాని నరేంద్ర మోదీ జగన్ పేరును తన ప్రసంగంలో చోటు ఇవ్వలేదు. ఇక జగన్ కు బీజేపీలో వ్యతిరేకులు రాష్ట్రంలో చాలా మంది నేతలున్నారు. పురంద్రీశ్వరి, సుజనా చౌదరి, సీఎం రమేష్ వంటి వారు కూడా మౌనంగా ఉన్నారు.. వైఎస్ జగన్ పర్యటన నేపథ్యంలో ఇటీవల పొదిలి, రెంటపాళ్ల పర్యటనల్లో అపశృతి జరిగింది. పొదిలిలో వైసీపీ కార్యకర్తలు పోలీసులపై రాళ్లు రువ్వారంటూ కేసు నమోదయింది. అలాగే రెంటపాళ్ల పర్యటనలో జగన్ వాహనం కింద పడి సింగయ్య అనే వ్యక్తి మృతి చెందినట్లు మరో కేసు నమోదయింది. అయినా సరే టీడీపీ, జనసేన నేతలు మినహాయించి బీజేపీ నేతల నుంచి రియక్షన్ పెద్దగా రాకపోవడం తెలుగుదేశం పార్టీలో చర్చనీయాంశమైంది. టీడీపీ సోషల్ మీడియాలో కూడా పలువురు సైకిల్ పార్టీ అభిమానులు ఇదే అనుమానాలను ప్రశ్నిస్తున్నారు. జగన్ పట్ల అంత సాఫ్ట్ కార్నర్ కమలం పార్టీకి ఎందుకు వచ్చిందన్న ప్రశ్నలతో అధినాయకత్వాన్ని నిలదీస్తున్నారు. జగన్ పర్యటనలకు వస్తున్న ప్రజా స్పందనతో కేంద్ర ఇంటలిజన్స్ నివేదికలు ఏమైనా బీజేపీకి అందాయా? అన్న అనుమానాన్ని కొందరు వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర పార్టీ నుంచి ఆదేశాలు ఏమైనా వచ్చాయా? అని ప్రశ్నిస్తున్నారు. కూటమి ప్రభుత్వంపై దారుణమైన విమర్శలు చేస్తున్నప్పటికీ కమలం పార్టీ నేతలు కామ్ గా ఎందుకుంటున్నారని? ఇదేదో లోపాయికారీ ఒప్పందంలా తమకు అనిపిస్తుందని కొందరు టీడీపీ సీనియర్ నేతలు కూడా అభిప్రాయపడుతున్నారు. అదే నిజమయితే కూటమికి భవిష్యత్ లో ఇబ్బందులు ఎదురు కాక తప్పదన్న విశ్లేషణలు కూడా వెలువడుతున్నాయి. ఎన్నికలకు ముందు విమర్శలుచేసిన వారు ఇప్పుడు చేయకపోవడాన్ని చాలా మంది సోషల్ మీడియా హ్యాండిల్స్ లో గుర్తు చేస్తున్నారు.

# కాటమనేని భాస్కర్ కు స్థానచలనమేనా

విజయవాడ, జూన్ 28 (

ఏపీ సీఆర్డీఏ కమిషనర్‌కు స్థాన చలనం తప్పదని అధికార వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. నాలుగేళ్లలో అమరావతికి ఓ రూపునివ్వాలని భావిస్తున్న కూటమి ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా సీఆర్డీఏ అధికారుల పనితీరు లేదని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి.ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక ఏపీ క్యాపిటల్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ-సీఆర్డీఏ బాధ్యతల్ని కాటమనేని భాస్కర్‌కు అప్పగించారు. కొద్ది నెలలకే మంత్రి నారాయణతో పొసగక పోవడంతో ఆయన్ని బదిలీ చేశారు. మంత్రి నారాయణ ఆదేశాలకు అనుగుణంగా పనిచేయక పోవడంతోనే కాటమనేని భాస్కర్‌ను సీఆర్డీఏ బాధ్యతల నుంచి తప్పించారనే ప్రచారం జరిగింది.కాటమనేని బదిలీ వ్యవహారంపై ముఖ్యమంత్రి స్థాయిలో అధికారులకు సర్ది చెప్పాల్సి వచ్చింది. కాటమనేని భాస్కర్ బదిలీ తర్వాత కన్నబాబుకు సీఆర్డీఏ కమిషనర్ పదవి దక్కింది.కమిషనర్ మారినా ఆ తర్వాత కూడా సీఆర్డీఏలో పాలనా వ్యవహారాల్లో ఎలాంటి మార్పు రాలేదనే అసంతృప్తి మంత్రి నారాయణలో ఉంది. ఈ క్రమంలో సీఆర్డీఏ సమిక్ష సమావేశాల్లో ముఖ్యమంత్రి అధికారులు, పురపాలక శాఖ మంత్రిపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.రాజధాని పనుల్లో వేగం లేకపోవడం, నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా పనులు ముందుకు సాగక పోవడం సీఆర్డీఏ సమీక్షల్లో ప్రస్తావనకు వచ్చింది. రాజధాని పనుల విషయంలో అలసత్వాన్ని సహించేది లేదని ముఖ్యమంత్రి హెచ్చరించినట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో అధికారుల నుంచి తనకు సహకారం లభించడం లేదని మంత్రి నారాయణ వాపోతున్నారని ఆయన సన్నిహితులు చెబుతున్నారు.సీఆర్డీఏలో పనులు మందకొడిగా సాగుతుండటంపై టీడీపీ స్ట్రాటజీ బృందం కొందరు అధికారుల్ని కీలక బాధ్యతల నుంచి తప్పించాలని సూచించినట్టు తెలుస్తోంది. ప్రస్తుతం కీలక బాధ్యతల్లో ఉన్న కొందరు అధికారులు గతంలో వైసీపీ నేతలతో అంట కాగారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో నలుగురు అధికారుల్ని సీఆర్డీఏ నుంచి తప్పించాలని టీడీపీ స్ట్రాటజీ బృందం సిఫార్సు చేసినా కమిషనర్ వాటిని పట్టించుకోలేదని తెలుస్తోంది.మరోవైపు సీఆర్డీఏలో కీలకమైన పనులు ఏడీసీ ఆధ్వర్యంలో జరుగుతుంటే, భూసేకరణ పనులు సీఆర్డీఏ ఆధ్వర్యంలో చేపడుతున్నారు. ఏడీసీకి రిటైర్డ్ ఐఏఎస్ అధికారి లక్ష్మీ పార్థసారథి సారథ్యం వహిస్తున్నారు. ఏడీసీ ఏర్పాటైనప్పటి నుంచి ఆ స్థానంలో ఆమె ఉన్నారు. ఏడీసీకి రెగ్యులర్ ఐఏఎస్ అధికారి లేకపోవడంతో కింద స్థాయి సిబ్బంది ఆడింది ఆటగా సాగుతోంది. సీఎం సమక్షంలో జరిగే సమీక్షల్లో కింది స్థాయి అధికారులపై ఆధారపడాల్సి వస్తోందని అధికార వర్గాలు చెబుతున్నాయి.ఈ క్రమంలో ఏడీసీ, సీఆర్డీఏలలో ఎవరు ఏ పనిచేస్తున్నారనేది కనీసం ఆ శాఖ మంత్రికి కూడా తెలియదని, సమిక్షలో చివాట్లు మాత్రం మంత్రికి దక్కుతున్నాయని చెబుతున్నారు. ఏడీసీ-సీఆర్డీఏల మధ్య సమన్వయం లేక పోవడంతో ఎవరి దారి వారిదే అన్నట్టు ప్రస్తుతం వ్యవహారం సాగుతోంది.ఏడీసీ, సీఆర్డీఏ ఉద్యోగ నియామకాల్లో ఏమి జరుగుతుందో కూడా ఎవరికి తెలియడం లేదు. సీఆర్డీఏలో పరిమిత సంఖ్యలో శాశ్వత ఉద్యోగులు ఉండటంతో ఇతర శాఖల నుంచి డిప్యూటేషన్‌పై వచ్చిన వారితో పాటు కాంట్రాక్టు ఉద్యోగుల్ని నియమించుకున్నారు. ఈ క్రమంలో ఎవరికి నచ్చిన వారిని వారు ఉద్యోగాల్లో పెట్టేసుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి.మరోవైపు సీఆర్డీఏలో కీలక బాధ్యతలు నిర్వర్తించే అధికారి తన స్థానం మారినపుడల్లా తనతో పాటు ఆరుగురు సిబ్బందిని వెంట తీసుకు వెళ్లడం రివాజుగా మారింది. డ్రైవర్, అడెండర్, సీసీ వంటి వారిని ఎక్కడకు వెళితే అక్కడకు బదిలీ చేయించుకుంటున్నారనే విమర్శలు ఉన్నాయి. సాధారణంగా ఏ శాఖకు సంబంధించిన సిబ్బంది అదే శాఖలో కొనసాగాల్సి ఉన్నా సదరు అధికారి మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి.అమరావతి రాజధాని నిర్మాణంలో భాగంగా రెండో దశ ల్యాండ్ పూలింగ్‌కు ఏపీ ప్రభుత్వం సిద్ధం అవుతోంది. ఈ క్రమంలో 2014-16 మధ్య కాలంలో సమీకరించిన 34వేల ఎకరాలకు సంబంధించి రైతుల వాటా ఫ్లాట్ల రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ఇంకా కొనసాగుతోంది. రైతులకు ఇచ్చిన ఫ్లాట్లలో మౌలిక సదుపాయాల లేకపోవడంపై వారి నుంచి అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ క్రమంలో రెండో దశ సమీకరణకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. రైతుల ఫిర్యాదులను పరిసీఆర్డీఏలో జరుగుతున్న పరిణామాలపై ఆరా తీసిన ముఖ్యమంత్రి దాని బాధ్యతల్ని సీనియర్ ఐఏఎస్ అధికారికి అప్పగించే యోచనలో ఉన్నట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో ప్రస్తుత కమిషనర్ కన్నబాబును రాజ్‌భవన్‌లో గవర్నర్ కార్యదర్శిగా నియమించనున్నట్టు వార్తలు వెలువడ్డాయి.ప్రస్తుతం గవర్నర్ కార్యదర్శిగా ఉన్న హరిజవహర్‌లాల్ జూన్ 30న పదవీ విరమణ చేయనుండటంతో ఆ పోస్టులోకి కన్నబాబును పంపే అవకాశాలు ఉన్నాయని ప్రచారం జరుగుతోంది. ఆయన స్థానంలో వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి కృష్ణబాబుకు సీఆర్డీఏ బాధ్యతలు అప్పగించే అవకాశాలున్నాయని ప్రచారం జరుగుతోంది

==============

# వదిలేది లేదంటున్న చెల్లెమ్మ...

ఏలూరు, జూన్ 28,



ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల తనకు తాను ఏమనుకుంటుందో తెలియదు. వైఎస్ లెగసీ తనకే ఉందన్న భ్రమలో ఆమె ఉన్నట్లు కనపడుతుంది. అన్నపై పోరాటం చేయవచ్చు. ఇరువురి పార్టీలు వేరు కాబట్టి ఎవరూ వ్యతిరేకించరు. కానీ అదే పనిగా అధికార పార్టీ కంటే ఎక్కువగా సోదరుడిపైనా, ఆ పార్టీ పైన విమర్శలు చేస్తుండటం చూస్తే వైఎస్ షర్మిలలో ఫ్రస్టేషన్ పీక్స్ కు చేరకున్నట్లు కనిపిస్తుంది. ఏ చిన్న అవకాశాన్ని కూడా షర్మిల వదిలిపెట్టడం లేదు. బహుశ అధికార పార్టీ కంటే ఎక్కువగానే విమర్శలు చేస్తుండటం కొంత ఏవగింపుగా మారింది. కేవలం వైసీపీ అభిమానులకు మాత్రమే కాదు. కాంగ్రెస్ పార్టీలోని నేతలు, వైఎస్ తో సంబంధమున్న ముఖ్యమైన సీనియర్ నేతలు సయితం ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.. ప్రజాసమస్యలపై పోరాటం చేసి ప్రజల్లోకి వెళ్లాలి. సోదరుడిని ఓడించాలంటే ఇది మార్గం కాదని వైఎస్ షర్మిలకు సన్నిహితులు, కుటుంబ సభ్యులు ఎవరు చెప్పినా ఆమె ఏకైక లక్ష్యం. జగన్ తిరిగి ముఖ్యమంత్రి కాకూడదనేలా అనిపిస్తుందని వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబంలోని కొందరు చేస్తున్న వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆస్తుల వివాదాలే ఈ కక్ష్య లకు కారణం కావచ్చు. ఆస్తి పంచి ఇవ్వకపోవడం జగన్ తప్పు కావచ్చు. అయితే అది కుటుంబ పెద్దల సమక్షంలో పంచాయతీ పెట్టి, సన్నిహితులు, బంధువుల మధ్య రాజీ కుదుర్చుకోవాల్సిన అన్నా చెల్లెళ్లు ఇద్దరూ ఆగర్భ శత్రువులుగా మారారని చెప్పడంలో అతిశయోక్తి లేదు.ఇక్కడ ఉన్న వీరు కొట్లాడుకుంటూ, వీధి పోరాటాలు చేసుకుంటుంటే కొందరు ఆనందపడవచ్చేమో కానీ పైలోకంలో ఉన్న వైఎస్ ఆత్మ మాత్రం శాంతించిందనే అంటున్నారు. అసలు అధికార పార్టీ తప్పొప్పులను అప్పుడప్పుడు ప్రస్తావిస్తున్నప్పటికీ జగన్ విషయాన్ని పట్టుకుని లాగుతుండటంతో సొంత పార్టీలోనే అసమ్మతి గ్రూపులు బయలుదేరాయి. వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలోకి వచ్చింది సొంత ప్రయోజనాలు కోసమే కాని, పార్టీ బలోపేతం చేయడం కోసం కాదని పార్టీలో ని ముఖ్యనేతలే బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారు. సుంకర పద్మశ్రీ వంటి వారు అయితే ఏకంగా జిల్లాల్లో షర్మిలకు వ్యతిరేకంగా సభలు పెట్టి కార్యకర్తలను ఏకం చేసే పనిలో ఉన్నారు. ఇప్పుడు వైఎస్ షర్మిల జగన్ పర్యటనలకు అనుమతి ఇవ్వవద్దంటూ ప్రభుత్వాన్ని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. జగన్‌ను జైల్లో పెట్టాలని కోరడం కూడా ఆమె కసికి తార్కాణమని చెప్పాలి. వివేకా ను చంపి సునీత మీద నెట్టేసినోళ్ళకు, సింగయ్యను తొక్కి చంపి ఎఐ గ్రాఫిక్స్ అనడం ఒక లెక్కనా ? అంటూ వైఎస్ షర్మిల ప్రశ్నించారు. వివేకా హత్య విషయంలో సీబీఐ అన్ని ఆధారాలు చూపుతుంటే సునీత చంపింది అనేటోళ్లకు..టైర్ల కింద తొక్కి గ్రాఫిక్స్ అనక ఏమంటారు ? అని వైఎస్ షర్మిల నిలదీశారు. ఇలా జగన్ వెంటాడమే పనిగా పెట్టుకున్నట్లుందని సొంత పార్టీ నేతలే పార్టీ హైకమాండ్ కు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. హైకమాండ్ కూడా వైఎస్ షర్మిలను పీసీసీ చీఫ్ గా కొనసాగించడంపై పునరాలోచనలో పడినట్లు సీనియర్ కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. షర్మిల కంటే చింతామోహన్, హర్షకుమార్ లాంటి నేతలు ఎక్కువగా అధికార పార్టీ నిర్ణయాలను తప్పుపడుతున్నారన్న కామెంట్స్ వినపడుతున్నాయి.

# హై లెవల్ సరే...కేడర్ సంగతేంటీ

కాకినాడ, జూన్ 28

జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఈ మధ్య తరచూ ఒక వ్యాఖ్య చేస్తున్నారు. కూటమిని ఎవరూ విడదీయలేరంటున్నారు. తమ మిత్రత్వాన్ని చెడగొట్టే పనిచేయలేరని అంటున్నారు. కరెక్టే.. టీడీపీ, జనసేన, బీజేపీ 2029 ఎన్నికల్లో కూడా కలసి పనిచేస్తాయి. అందులో ఎవరికీ పెద్దగా సందేహం లేదు. ఎందుకంటే 2024 లో జరిగిన ఎన్నికల్లోనే వైసీపీకి 40 శాతం ఓట్లు వచ్చాయంటే వచ్చే ఎన్నికల్లో విడిపోతే పడిపోక తప్పదని ముగ్గురికీ తెలుసు. చంద్రబాబు నాయుడు కానీ, నరేంద్ర మోదీ కావచ్చు.. పవన్ కల్యాణ్ అనుకోవచ్చు. తాము ముగ్గురం కలసి ఉంటే విజయం మరొసారి ఖాయమన్న విశ్వాసం ముగ్గురిలోనూ కనపడుతుంది. అందుకే చంద్రబాబు, పవన్ కల్యాణ్ లు ఇద్దరూ మరొకసారి కలిసే పోటీ చేస్తామని చెబుతుండం, జగన్ అధికారంలోకి రానివ్వబోమని చెబుతుండటాన్ని అర్థం చేసుకోవచ్చు. అయితే ఇది వింటానికి చాలా బాగుంటుంది. పవన్ కల్యాణ్ చెప్పినట్లుగానే సినిమాల్లో ఆ డైలాగులు బాగుంటాయి. బయట అంటే తొక్కి నారతీస్తాం అని హెచ్చరించారు. అలాగే స్టేజీ పై మాట్లాడిన మాటలు బాగానే ఉంటాయి. విజయం తమదేనని, కూటమి విడిపోదని చెప్పుకోవచ్చు. కానీ వేదిక కింద పరిస్థితి ఏంటన్నది పవన్ కల్యాణ్ కు అర్థమవుతుందా? అని ఆ పార్టీ నేతలే ప్రశ్నిస్తున్నారు. తన సొంత పార్టీ నేతలపైనే అనుమానంతో పవన్ కల్యాణ్ ఒక కన్నువేసి ఉంచడమే కాకుండా సర్వేలు కూడా చేయించుకోవడం చూస్తుంటే ఎమ్మెల్యేలపై వ్యతిరేకత ఎంత మాత్రం ఉందో తెలుసుకునే ప్రయత్నం అయినా ఉండాలి. లేకుంటే వారి గురించి ప్రజలు ఏమనుకుంటున్నారో తెలుసుకోవాలన్న తపన కావచ్చు మోదీ.. పవన్... చంద్రబాబు ఈ ముగ్గురు కలసి నడుస్తారు. పోటీ చేస్తారు కూడా. అందులో వివాదమే లేదు. కానీ కిందిస్థాయి క్యాడర్ కదా కలసి నడవాల్సింది. సామాజికవర్గాలు కదా కలసి పనిచేయాల్సింది. ద్వితీయ శ్రేణి నేతలు కదా కట్టడిగా ఉండాల్సింది. కానీ ప్రస్తుతం ఏడాదిలోనే కూటమి పార్టీల్లో మూడింటిలో క్యాడర్ సంతృప్తిగా లేదు. కొద్దో గొప్పో కొంత శాతం ఎక్కువగా క్యాడర్ సంతోషంగా ఉంది తెలుగుదేశం పార్టీలోనే. ఎందుకంటే పనులు జరుగుతున్నవి వారికే. కాంట్రాక్టులు దక్కుతున్నవి వారికే. చిన్నచిన్న పనులతో పాటు నామినేటెడ్ పోస్టులు కూడా అత్యధికంగా చేజిక్కించుకుంటున్నది తెలుగు తమ్ముళ్లే. అందుకే తెలుగుదేశం పార్టీలో యాభై శాతం క్యాడర్ సంతృప్తి కరంగానే ఉంది. ఇక జనసేన విషయానికి వస్తే తాము గెలిచిన 21 నియోజకవర్గాల్లో. గెలిపించిన 154 నియోజకవర్గాల్లో సంతృప్తికరంగా లేరు.

అసలు నిజం చెప్పాలంటే జనసేనఎమ్మెల్యలు ఉన్న చోట వారికంటే తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్ ఛార్జులకే పనులు ఎక్కువగా జరుగుతున్నట్లు ఆ పార్టీ నేతలే ఆరోపిస్తున్నారు. ఆ ప్రాంతం.. ఈ ప్రాంతం అని లేదు. దాదాపు 175 నియోజకవర్గాల్లో మూడు పార్టీల క్యాడర్ మధ్య సఖ్యత లేదు. కలుపుకుని పోవాలని ప్రయత్నించే నేత లేరు. అలాగే ద్వితీయ శ్రేణి నేతల్లోనూ కలసి ఉందామన్నధ్యాస లేదు. ఒకరిపై ఒకరు కసి, పగ పెంచుకునే స్థాయికి వచ్చారు. ఏడాదిలోనే ఇలా ఉంటే ఇక మీ ముగ్గురు పైన కలసి లాభమేముందయ్యా అని సోషల్ మీడియాలో సెటైర్లు పడుతున్నాయి జనసేనాని పైన.

## ఒక్కటవుతున్న ఠాక్రే బ్రదర్స్...

ముంబై, జూన్ 28,

20 ఏళ్ల తరువాత ఠాక్రే బ్రదర్స్ ఏకమవుతున్నారు. మహారాష్ట్రలో హిందీకి వ్యతిరేకంగా ఉద్దవ్ ఠాక్రే, రాజ్ ఠాక్రే ఏకమయ్యారు. జులై 5వ తేదీన హిందీకి వ్యతిరేకంగా మహారాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలకు పిలుపునిచ్చారు. శివసేన ఉద్దవ్ వర్గం, ఓఓ పార్టీలు ఉమ్మడిగా ఈ ఆందోళనను చేపట్టబోతున్నాయి. రాజకీయ ప్రయోజనాల కంటే మహారాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని ఉద్దవ్ ఠాక్రే , రాజ్ ఠాక్రే ప్రకటించారు. మహాయుతి కూటమిపై ఠాక్రే బ్రదర్స్ నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు హిందీని కంపల్సరీ చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. మరాఠీ భాషను కాపాడుకోవడానికి ఎంతటి త్యాగానికైనా సిద్దమని ఉద్దవ్ ఠాక్రే ప్రకటించారు. జాతీయ విద్యా విధానం ఔఇఖలో హిందీ తప్పనిసరి అని ఎక్కడ లేదన్నారు. ప్రతి రాష్ట్రానికి ఒక అధికారిక భాష ఉంటుందని , మహారాష్ట్రకు మరాఠీ అధికారిక భాష అన్నారు ఉద్దవ్ ఠాక్రే.తమకు మహారాష్ట్ర ప్రయోజనాలనే ముఖ్యమన్నారు ఉద్దవ్ వర్గం ఎంపీ సంజయ్ రౌత్. అందుకే మరాఠీ భాష కోసం ఇద్దరు ఏకమవుతున్నారని చెప్పారు. వాస్తవానికి జులై 7వ తేదీన ఉద్దవ్ ఠాక్రే ఆందోళనలకు పిలుపునిచ్చారని , కాని రాజ్ ఠాక్రే ఫోన్ చేసి ఐదో తేదీన ఆందోళనలు నిర్వహించాలని కోరారని చెప్పారు. మరాఠీ భాష కోసం రెండు పార్టీలు పోరాటం చేస్తున్నందున వేర్వేరుగా ఆందోళనలు చేయడం మంచిది కాదని చెప్పారన్నారు. రాజ్ ఠాక్రే విజ్ఞప్తికి ఉద్దవ్ ఠాక్రే అంగీకరించారని సంజయ్ రౌత్ వెల్లడించారు. అయితే రాజకీయ అవసరాల కోసమే ఠాక్రే బ్రదర్స్ ఏకమవుతున్నారని మహాయుతి కూటమి నేతలు విమర్శించారు. ఉద్దవ్ ఠాక్రే సీఎంగా ఉన్నప్పుడే మహారాష్ట్రలో త్రిభాషా విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించారని అన్నారు సీఎం ఫడ్నవీస్.

## కరీంనగర్ లో ట్రాఫిక్ రూల్స్ పై పోలీసుల నిఘా...

## అధిక శబ్దం వచ్చే 243 బైక్ ల సైలెన్సర్లను ధ్వంసం చేసిన పోలీసులు

కరీంనగర్

కరీంనగర్లో ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించే వారిపై పోలీసులు కొరఢా ఝుళిపిస్తున్నారు. జరిమానా విధించడంతోపాటు కేసులు నమోదు చేసే పనిలో నిమగ్నమయ్యారు. కరీంనగర్ లో ట్రాఫిక్ రూల్స్ ను పకడ్బందీగా అమలు చేసే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు. అధిక శబ్దంతో తిరిగే 243 బైకులను గుర్తించి సైలెన్సర్లను తొలగించి రోడ్డు రోలర్ తో ధ్వంసం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వాహనదారులపై జరిమానాలు విధించడంతోపాటు కేసులు పెడతామని సిపి గౌస్ ఆలం హెచ్చరించారు. ఇకనుంచి కరీంనగర్ లో 750 సీసీటీవీ కెమెరాల ద్వారా ట్రాఫిక్ నిబంధనల పర్యవేక్షణ జరుగుతుందని తెలిపారు. ట్రాఫిక్ సిగ్నల్ జంపింగ్, సీట్ బెల్ట్ లేకుండా డ్రైవింగ్, రాంగ్–సైడ్ డ్రైవింగ్, డ్రైవింగ్ చేస్తున్నప్పుడు సెల్ ఫోన్ ఉపయోగించడం, ట్రిపుల్ రైడింగ్, అతివేగం, ర్యాష్ డ్రైవింగ్ వంటి నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులకు ట్రాఫిక్ చలాన్లు జారీ చేయడం జరుగుతుందన్నారు. ప్రయోగాత్మకంగా ఒక్కరోజు పరిశీలిస్తేనే 2500 బైక్ లు వాహనాలు ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించాయని తెలిపారు.వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించి పోలీసులకు సహకరించాలని సిపి గౌస్ ఆలం కోరారు.

## కరీంనగర్ జిల్లా బోర్నపల్లి లో మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ...

కరీంనగర్

కరీంనగర్ జిల్లా హుజరాబాద్ సమీపంలోని బోర్నపల్లిలో మిషన్ భగీరథ పైప్ లైన్ లీకై స్థానికులను ఆందోళన గురిచేసింది.

పైప్ లైన్ లిక్ అయి నీరంతా వృధాగా పోయింది. రోడ్లన్నీ జలమయం అయ్యాయి. వెంటనే స్థానికులు పైప్ లైన్ లీక్ అయిన విషయాన్ని సంబధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లిన సకాలంలో స్పందించలేదు. హుజూరాబాద్ – సైదాపూర్ రోడ్డు పై భారీగా నీరు చేరి బోర్నపల్లిలో పలు ఇళ్లలో నీళ్ళు చేరాయి. రోడ్డుపై భారీగా నీరు చేరడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రాత్రిపూట పైప్ లైన్ లీక్ కావడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. రెండు గంటల తర్వాత సంబంధిత సిబ్బంది రావడంతో అప్పటికే రోడ్లన్నీ జలమయమై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తాత్కాలిక మరమ్మతులు చేసి నీరు లీక్ కాకుండా చర్యలు చేపట్టారు.

## పివి ఆర్థిక సంస్కరణలు ఆదర్శనీయం

హైదరాబాద్మాజీ ప్రధాని భారత రత్న పీవీ నరసింహారావు 104 వ జయంతి సందర్భంగా పీవీ జ్ఞానభూమి లో పీవీ కుటుంబ సభ్యులతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ నివాళులు అర్పించారు. తరువాత ఉచిత ఐ స్క్రీనింగ్ క్యాంప్ ను ప్రారంభించారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మాజీ భారత ప్రధాని పీవీ నరసింహారావు 104 వ జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పిస్తున్న. వారు దేశానికి అనేక సంస్కరణలు చేశారు. మానవ వనరులకు సంబంధించిన విద్యా వ్యవస్థలో అనేక సంస్కరణలు తెచ్చారు.. నవోదయాలు, గురుకులాలు తెచ్చారు.. విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తెచ్చారని అన్నారు.దేశం తన కాళ్ళ మీద తను నిలబడేలా ఆర్థిక సంస్కరణలు తెచ్చారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వంగర లో జన్మించారు. వంగర లో స్మృతి వనం పూర్తి చేసే కార్యాచరణ తీసుకున్నాం. వచ్చే జయంతి వరకు మెమోరియల్ సెంటర్ మ్యూజియం తో పాటు అన్ని బాగుండేలా ఏర్పాటు చేస్తాం.

# యనమలకు రిటైర్మెంట్...

కాకినాడ, జూన్ 28,(

తెలుగుదేశం పార్టీకి ఒక ప్రత్యేక వ్యూహం అంటూ ఒకటి ఉంటుంది. ఆ పార్టీ విధానాలను అనుసరించి అనుకూల మీడియాలో కథనాలు ప్రచురితం అవుతాయి. ఆ సెక్షన్ ఆఫ్ మీడియాలో ప్రాధాన్యత అంశాలు మారుతుంటాయి. ప్రస్తుతం టిడిపి అనుకూల మీడియాలో లోకేష్ బృందానికి ఎక్కువగా ప్రాధాన్యత దక్కుతోంది. వారితో పోల్చుకుంటే సీనియర్లకు ఏమంత ప్రాధాన్యత లేకుండా పోతోంది. ఇటీవల పార్టీలో సీనియర్ నాయకుడు యనమల రామకృష్ణుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతో పాటు జగన్మోహన్ రెడ్డి పై తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్నారు. ఎందుకనో ఆయన విషయంలో టిడిపి అనుకూల మీడియాలో పెద్దగా ప్రాధాన్యత దక్కడం లేదు. దీంతో రకరకాల చర్చ నడుస్తోంది. తెలుగుదేశం పార్టీలో యనమల రామకృష్ణుడి శకం ముగిసినట్లేనని టాక్ వినిపిస్తోంది. అయితే ఈ ఎన్నికల్లో ఆయన కుటుంబానికి ఎనలేని ప్రాధాన్యం ఇచ్చారు చంద్రబాబు. కూతురుకు అసెంబ్లీ టిక్కెట్ ఇచ్చారు. అల్లుడికి పార్లమెంట్ స్థానాన్ని ఇచ్చారు. ఆ ఇద్దరూ గెలిచారు. అయితే ఎమ్మెల్సీగా పదవీ విరమణ చేసిన యనమల రామకృష్ణుడు కు మాత్రం ఎటువంటి చాన్స్ లేకుండా పోయింది.తెలుగుదేశం పార్టీకి అధికారంతో సంబంధం లేకుండా యనమల రామకృష్ణుడుక ఎనలేని ప్రాధాన్యమిస్తూ పదవులు ఇచ్చారు చంద్రబాబు. చివరకు 2014లో ఆయన ఎమ్మెల్సీగా ఉంటే ఆర్థిక శాఖ మంత్రిగా తన క్యాబినెట్లో చోటిచ్చారు. 2019లో పార్టీ ఓటమి చవిచూసినా.. యనమల రామకృష్ణుడు కు ఎమ్మెల్సీగా ప్రమోట్ చేశారు. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఆయన తప్పకుండా మంత్రి అయ్యారు. అది కూడా కీలక పోర్టు పోలియోను దక్కించుకున్నారు. అయితే ఇప్పుడు యనమల రామకృష్ణుడు భవిష్యత్తుపై రకరకాల చర్చ నడుస్తోంది. ఇటీవల ఆయన భారీ స్టేట్మెంట్లు ఇచ్చారు. తన జీవితంలో చివరి కోరిక మిగిలిపోయిందని.. పెద్దల సభ ద్వారా పార్లమెంట్లో అడుగు పెట్టాలని ఉందని తన మనసులో ఉన్న మాటను బయటపెట్టారు.అయితే యనమల రామకృష్ణుడు కు తప్పకుండా రాజ్యసభ పదవి కానీ.. గవర్నర్( పోస్ట్ కానీ దక్కుతుందని అంతా భావించారు. విస్తృత స్థాయిలో చర్చ కూడా సాగింది. కానీ అటువంటిదేమీ లేకుండా పోయింది. ఇటీవల మహానాడులో యనమల రామకృష్ణుడు కు ప్రాధాన్యత దక్కింది. కానీ ఆయన సూచనలను పరిగణలోకి తీసుకోకపోవడంతో ఆయన అసంతృప్తికి లోనైనట్లు తెలుస్తోంది. ముఖ్యంగా లోకేష్ టీం ఎంట్రీ తర్వాత యనమల రామకృష్ణుడికి పక్కన పెట్టినట్లు తెలుస్తోంది. తూర్పుగోదావరి జిల్లాలో సానా సతీష్ అనే యువనేత యాక్టివ్ అయిన తర్వాత.. డిప్యూటీ సీఎం గా పవన్ బాధ్యతలు తీసుకున్నాక యనమల రామకృష్ణుడిని సైడ్ చేశారన్న టాక్ వినిపిస్తోంది. ఇప్పుడు టిడిపి అనుకూల మీడియా కూడా యనమలకు పెద్దగా ప్రాధాన్యత ఇవ్వకపోవడం పై.. ఆయన అనుచరుల్లోనే ఒక రకమైన బాధ వినిపిస్తోంది. ఇక మా సార్ కు రాజకీయ వీడ్కోలు తప్పదా అన్నట్టు వారు చర్చించుకోవడం కనిపిస్తోంది.

# అధికార పార్టీకి అనుకూలంగా నియోజకవర్గాలు...

విశాఖపట్టణం, జూన్ 28,

ఏపీలో నియోజకవర్గాల పునర్విభజన అంశం మరోసారి తెరపైకి వచ్చింది. దేశవ్యాప్తంగా వచ్చే ఏడాది జనగణన ప్రారంభం కానుంది. దాంట్లోనే కుల గణన కూడా ఒక కొలిక్కి వచ్చే అవకాశం ఉంది. దీంతో నియోజకవర్గాల పునర్విభజన అంశంపై కేంద్రం దృష్టి పెట్టే అవకాశం ఉంది. సాధారణంగా అధికార పార్టీ తమకు అనుకూలంగా నియోజకవర్గాల పునర్విభజన చేపట్టడంలో కొంతవరకు సక్సెస్ అవుతుంది. ప్రస్తుతం ఎన్డీఏలో టిడిపి కీలక భాగస్వామి కావడంతో కూటమికి అనుకూలంగా పునర్విభజన జరుగుతుందన్న టాక్ నడుస్తోంది. 2009లో చివరిసారిగా నియోజకవర్గాల పునర్విభజన జరిగింది. అప్పట్లో అధికార కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా పునర్విభజన జరిగినట్లు వార్తలు వచ్చాయి. 2009లో రెండోసారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు పునర్విభజన దోహద పడిందన్న టాక్ నడిచింది.2014లో రాష్ట్ర విభజన జరిగింది. అప్పట్లో నవ్యాంధ్రప్రదేశ్లో నియోజకవర్గాల పునర్విభజన చేపడతామని విభజన హామీల్లో సైతం పొందుపరిచారు. అయితే జనగణనతో పాటు కుల గణన జరగకపోవడంతో నియోజకవర్గాల పునర్విభజన చేయలేకపోయారు. వాస్తవానికి 2011లో జనగణన జరిగింది. సరిగ్గా పదేళ్లకు అంటే 2021లో జనగణన జరగాల్సి ఉంది. కానీ కరోనా కారణంగా అప్పట్లో జనగణన జరగలేదు. ఇప్పుడు తాజాగా జనగణన చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం షెడ్యూల్ విడుదల చేసింది. 2026లో జన గణన పూర్తి చేసి.. వెంటనే నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలని నిర్ణయించింది. అంటే 2029 నాటికి కొత్త నియోజకవర్గాల్లో ఎన్నికలు జరగనున్నాయి అన్నమాట.ఏపీలో ప్రస్తుతం 175 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. 25 పార్లమెంట్ స్థానాలు కొనసాగుతున్నాయి. పునర్విభజనతో 225 కు అసెంబ్లీ స్థానాలు పెరగనున్నాయి. పార్లమెంటు సీట్లు సైతం పెరిగే ఛాన్స్ కనిపిస్తోంది. అయితే జనగణన తరువాతే దీనిపై స్పష్టత రానుంది. ప్రస్తుతం ఉన్న 25 లోక్సభ స్థానాలను ఒక్కో జిల్లాగా మార్పు చేశారు. అయితే నియోజకవర్గాల పునర్విభజనతో ఆరు నుంచి 8 వరకు ఎంపీ స్థానాలు మహిళలకు రిజర్వ్ చేయాల్సి ఉంటుంది. మరోవైపు ఎస్సీ ఎస్టీ రిజర్వుడ్ నియోజకవర్గాలు సైతం పెరిగే అవకాశం కనిపిస్తోంది. అదే సమయంలో ఎస్సీ రిజర్వు నియోజకవర్గాలు జనరల్ కానున్నాయి.అయితే నియోజకవర్గాల పునర్విభజన తమకు లాభం అంటే తమకు లాభం అని రాజకీయ పార్టీలు చెప్పుకుంటున్నాయి. అయితే అధికార పార్టీకి అనుకూలంగా పునర్విభజన జరిగే అవకాశం ఉంది. దాదాపు 50 సీట్లు పెరగడంతో కూటమి పార్టీల మధ్య సర్దుబాటు ఆ స్థాయిలో ఉండనుంది. అటు విపక్ష వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సైతం ఆశావాహులకు అవకాశాలు ఇచ్చేందుకు ఒక అవకాశంగా భావిస్తోంది. అయితే అధికార పార్టీ కచ్చితంగా రాయలసీమ వంటి ప్రాంతాల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేసుకుంటుంది. సామాజికపరంగా పట్టున్న నియోజకవర్గాల్లో మార్పులకు ప్రయత్నిస్తుంది. 2009లో అలానే చేసింది కాంగ్రెస్ పార్టీ. ఇప్పుడు అటువంటి పరిస్థితి వస్తుందని కూడా రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## హుస్నాబాద్ లో నలుగురు మంత్రుల పర్యటన నవ్వుల పాలు:

**మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్**

**హుస్నాబాద్ ప్రబిఆర్ఎస్ హయాంలో తాము ప్రతిపాదనలు చేసి మంజూరూ చేసిన పనులకు శంకుస్థాపనలు చేయడం గొప్పనా**

**గౌరవెల్లి ప్రాజెక్టు నిర్వాసితులకు 30 లక్షలు ఇప్పిస్తానని 19 లక్షలకు పరిమితం చేసింది ఎవరు?**

**గౌరవెల్లి ప్రాజెక్టుపై గ్రీన్ ట్రిబ్యునల్ లో కేసు వేయించింది ఎవరు.. కేసు వేసిన వ్యక్తి నేటి వరకు మంత్రికి ఎందుకు చిక్కడం లేదు.**

**కొత్తపల్లి, హుస్నాబాద్ నాలుగు లైన్ల రహదారికి మంజూరే రాలేదు**

గడచిన 10సంవత్సరాలలో హుస్నాబాద్ రూపు రేఖలను మార్చి 100% అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లిన బిఆర్ఎస్ పార్టీపై విమర్శలు చేయడానికి, అభివృద్ధి పనుల పేరిట హుస్నాబాద్ కు వచ్చి, ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చి, అవాకులు చవాకులు పేల్చి, ప్రజలకు ఒరగబెట్టింది ఏమిలేక, నలుగురు మంత్రులు నవ్వుల పాలయ్యారని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ ధ్వజమెత్తారు. శనివారం హుస్నాబాద్ పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సతీష్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. నలుగురు మంత్రుల పర్యటన కొత్త సీసాలో పాత సారాయిని పోసినట్లు, పేలవంగా చెప్పగా సాగిందని విమర్శించారు. టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపాదనలు పంపిన పనులకు మంజూరు వస్తే అట్టి మంజూరైన పనులకు శిలాఫలకం పెట్టుకొని అభివృద్ధి పేరిట శంకుస్థాపనలు చేయడం కాంగ్రెస్ కపటనాటకానికి కేరాఫ్ అడ్రస్ గా చరిత్రలో నిలిచిపోతుందని ఎద్దేవ చేశారు. 2023 ఎన్నికల సమయంలో హుస్నాబాద్ ప్రజలకు కాంగ్రెస్ పార్టీతో పాటు మంత్రి పొన్నం ప్రభాకర్ ఇచ్చిన హామీలు ఏ మాత్రం అమలు కాకపోగా అభివృద్ధి పేరిట మంత్రుల పర్యటనను పెట్టుకొని ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని దుయ్యబట్టారు గౌరవెల్లి ప్రాజెక్టు నిర్వాసితులకు 30 లక్షల రూపాయలు ఇప్పిస్తానని డాంబికాలు పలికిన పొన్నం ప్రభాకర్ మంత్రి అయ్యాక సైతం ఇచ్చిన హామీ అమలు చేయకుండా కేవలం 19 పరిహారం మాత్రమే అందించి నిర్వాసితుల జీవితాలతో పరిహాసమాడాలని మండిపడ్డారు గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి కాకుండా నాడు గ్రీన్ ట్రిబ్యునల్ లో కేసు వేయించింది ఇప్పుడున్న ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్ అని కేసు వేసిన సర్పంచ్ రాజిరెడ్డి అనే వ్యక్తి ఇప్పుడు ఇదే పొన్నం ప్రభాకర్ ను విమర్శిస్తూ మంత్రికి దొరకకుండా చిక్కకుండా తిరుగుతున్నాడని ఇది పొన్నం ప్రభాకర్ పని తీరని ఎద్దేవా చేశారు. కొత్తపల్లి చిగురుమామిడి హుస్నాబాద్ నాలుగు వరసల రహదారికి ఎలాంటి మందులు రాకపోగా మంజూరు చేయించామని గొప్పలు చెప్పి శిలాఫలకం వేసి శంకుస్థాపన చేయడం తగదన్నారు ఇది హుస్నాబాద్ ప్రజలను మసిపూసి మారేడు కాయ చేయడమేనని విమర్శించారు ప్రస్తుతం ఉన్న రహదారి టిఆర్ఎస్ పార్టీ హయాంలోని నిర్మించినామన్నారు మెడికల్ కళాశాలనే రాలేదని పీజీ కాలేజీ పెట్టడం ఎలా సాధ్యమో మంత్రి పొన్నం ప్రభాకర్ కి తెలియాలని దుయ్యబట్టారు ప్రస్తుతం మంత్రి పొన్నం ప్రభాకర్ నివాసం ఉంటున్న ఎమ్మెల్యే గెస్ట్ హౌస్ తోపాటు బాలికల జూనియర్ కళాశాల భవనం మాతా శిశు 100 పడకల ఆసుపత్రి గౌరవెల్లి ప్రాజెక్టు 90% వరకు పనులు పూర్తి చేశామని పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణం ఎస్సీ ఎస్టీ గురుకులాలకు పక్కా భవనాలు నిర్మించామని బీసీ మైనార్టీ గురుకులాలను హుస్నాబాద్ కు తీసుకొచ్చామని చెప్పారు ఇవన్నీ బి ఆర్ ఎస్ పార్టీ హయాంలో ముఖ్యమంత్రి ఆనాడు కెసిఆర్ మంజూరు చేసినవి కాదా తాను ఎమ్మెల్యేగా తీసుకొచ్చినవి కాదా అని ప్రశ్నించారు కేవలం కొత్తగా తాను మంజూరు చేయించిన మాత శిశు ఆసుపత్రిలో అదనంగా 100 పడకల మంజూరు మాత్రమే పొన్నం ప్రభాకర్ తీసుకొచ్చాడని, నేడు ఇంజనీరింగ్ తరగతుల నిర్వహణకు తాము కట్టించిన పాలిటెక్నిక్ కళాశాల భవనమే గతైందన్నారు. సమీకృత కార్యాలయాల మినీ కలెక్టరేట్ తోపాటు ఏసీ?

## సిసి రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గూడెం

సంగారెడ్డిపటాన్ చెరు నియోజకవర్గం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని అంబేద్కర్ విగ్రహం నుండి మున్నూరు కాపు సంఘం వరకు ఒక కోటి 40 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటాన్ చెరు నియోజకవర్గంలోని అన్ని మండలాల గ్రామాలలో సిసి రోడ్లు, డ్రైనేజ్, నీటి, వంటి సమస్యలు తెలుసుకొని ఎక్కడిక్కడ, ప్రజలకి ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రణాళిక సిద్ధం చేసుకొని పనులు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వివిధ శాఖల అధికారులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరుల పాల్గొన్నారు.

## మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తో ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని భేటీ క్రీడాభివృద్ధి లక్ష్యంగా మంత్రి ఎంపీ భేటీ

విజయవాడ,

రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ని విజయవాడలోని క్యాంప్ కార్యాలయంలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో క్రీడా మౌలిక వసతుల అభివృద్ధి, యువతకు మెరుగైన క్రీడా అవకాశాల కల్పనపై అభిప్రాయాలు వ్యక్తం చేశారు.ఆంధ్రప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ (ఆఅం) మరియు ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాంంఖ) కార్యకలాపాల సమన్వయంపై విస్తృతంగా చర్చ జరిపారు. రాష్ట్రంలో ప్రతిభావంతులైన క్రీడాకారులకు ప్రోత్సాహం కల్పించేందుకు గల అవకాశాలపై ఇద్దరు నేతలు సమాలోచించారు.

## యాంకర్ ఆత్మహత్య

హైదరాబాద్

ఒకప్పటి టీవీ9 న్యూస్ ప్రెజెంటర్, ప్రస్తుతం టీ న్యూస్ లో పనిచేస్తున్న స్వేచ్ఛ వోటార్కర్ (40)ఆత్మహత్య చేసుకుంది. చిక్కడపల్లి పోలీసు పరిధిలోని జవహర్ నగర్ లోని తన ఇంట్లో ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు ఆమె మృతదేహాన్ని గాంధీ మార్చురికి తరలించారు. మృతురాలి ఆమె తల్లి శ్రీదేవి తండ్రి తెలంగాణ శంకర్.స్వేచ్ఛకు పెళ్లయి ఒక కూతురు కుడా వుంది. విభేదాల కారణంగా భర్తతో విడిగా వుంటోంది.

## యువకుడిని చికతబాదిన పోలీసులు విచారణకు ఆదేశించిన ఎస్పీ

అనంతపురం

పెద్దపప్పూరు యువకుడు వంశీని పోలీసులు కొట్టినట్లు వైరల్ అయిన ఘటనపై జిల్లా ఎస్పీ పి.జగదీష్ విచారణకు ఆదేశించారు.

విచారణాధికారిగా తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసారు. సదరు ఆరోపణలపై సమగ్రంగా విచారించి నివేదిక పంపాలని సూచనలు ఇచ్చారు. ×విచారణ నివేదిక అనంతరం తదనుగుణంగా చర్యలు తీసుకునేలా జిల్లా ఎస్పీ ఆదేశాలు జారీ చేసారు.

## దర్గాగా పార్క్ కబ్జా రంగంలోకి హైడ్రా మూడు గంటల్లో పార్క్ ను కాపాడిన వైనం

మేడ్చల్కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల లో సర్వే నెంబర్ 218, 214లో ఉన్న రుక్మిణి ఎస్టేట్స్ కు చెందిన పార్కు 1200 గజాలలో వుంది. దాంట్లో సగానికి పైగా కబ్జా అయిపోయింది. తప్పుడు పత్రాలతో కబ్జా చేసారని స్థానికుల ఆరోపణ.

చ ఈ కబ్జాలు తొలగించాలని కుత్బుల్లాపూర్ మున్సిపల్ సర్కిల్ కార్యాలయం ముందు రుక్మిణి ఎస్టేట్స్ రెసిడెన్షియల్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆందోళన జరిగింది, అటునుంచి నేరుగా హైడ్రా కార్యాలయానికి వచ్చి హైడ్రా కమిషనర్ రంగనాథ్ కలసి ఇదే విషయాన్ని ఫిర్యాదు చేసారు.

అయన వెంటనే జీహెచ్ఎంసి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ కు ఫోన్ చేసి ఆక్రమణలు తొలగించాలని సూచించారు. మున్సిపల్ సిబ్బందితో కలసి రంగంలోకి దిని హైడ్రా గి ఆక్రమణలను తొలగించింది. పిర్యాదు అందిన మూడు గంటల్లో కూల్చివేతలు జరగడంలో స్థానికులు సంబరపడ్డారు.

## అన్నపూర్ణ క్యాంటీన్లల పేరు మార్పు తప్పు పట్టిన బీఆర్ఎస్

హైదరాబాద్

ఐదు రూపాయల భోజనంఅన్నపూర్ణ కేంద్రాలకు ఇందిరా క్యాంటిన్ లు అని పేరు మార్చాలనే ఆలోచనను బీఆర్ఎస్ తప్పు పట్టింది. బల్దియా స్టాండింగ్ కమిటీ తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ నిరసనకు దిగింది. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం ముందు నేతలు ధర్నా చేసారు.

## ఎమ్మెల్సీ కవితతో సీపీఐ రాజ్యసభ సభ్యుడు సందోష్ భేటీ

హైదరాబాద్తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో కేరళకు చెందిన సీపీఐ రాజ్యసభ్యుడు సందోష్ కుమార్ భేటీ అయ్యారు. శనివారం ఉదయం బంజారాహిల్స్ లోని తన నివాసానికి వచ్చిన సందోష్ తో ఎమ్మెల్సీ కవిత పలు అంశాలపై చర్చించారు. సీపీఐకి చెందిన సాంస్కృతిక యువ కళావాహిని వివిధ దేశాల్లో తెలంగాణ జాగృతితో కలిసి సాహిత్య, సాంస్కృతిక అంశాల్లో పని చేస్తుందని సందోష్ తెలిపారు.

## బస్సును ఢీకొన్న బైకు ఇద్దరు యువకులకు గాయాలు

జీడిమెట్లజీడిమెట్ల పోలీస్ స్టేషన్ ముందు ఘోర రోడ్డుప్రమాదం సంభవించింది. జీడిమెట్ల డిపోకి చెందిన ఆర్టీసీ బస్సు పోలీస్ స్టేషన్ వద్ద యుటర్న్ తీసుకుంటున్న సమయంలో ఇద్దరు యువకులు శివ(19),భాను(22) లు బైక్ అతివేగంతో వచ్చి బస్సును ఢీకోని తీవ్రగాయాలతో రోడ్డుపై పడిపోయారు.

# కాంగ్రెస్ తలనొప్పిగా మారుతున్న గొడవలు

హైదరాబాద్, జూన్ 28,

పంచాయతీ ఎన్నికలు సెప్టెంబర్ 30వ తేదీలోగా నిర్వహించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేయడంతో తెలంగాణలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. అన్ని పార్టీలు స్థానిక సంస్థలకు సమాయత్తమవుతున్నాయి. అయితే అధికార పార్టీలో మాత్రం ఈ ఎన్నికలు గుబులు పుట్టిస్తున్నాయి. తెలంగాణలో కాంగ్రెస్ అధికారం చేపట్టిన తర్వాత బీఆర్ఎస్ నుంచి పది మంది ఎమ్మెల్యేలు హస్తం గూటికి చేరారు. ఆ నియోజకవర్గాల్లో ఇప్పుడు వర్గపోరు నడుస్తోంది. తామే ఒరిజినల్ కాంగ్రెస్ అని, వచ్చిన వారు వలస కాంగ్రెస్ నేతలు అన్న బేధాభిప్రాయాన్ని పాత కాంగ్రెస్ నేతలు తెస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ పట్టు నిలుపుకోవడానికి అటు వలస నేతలు, ఇటు ఒరిజినల్ నేతలు ఇప్పటి నుంచే పార్టీ పెద్దలపై తమ వారికే అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇలా రెండు వర్గాల నుంచి వస్తోన్న డిమాండ్లతో హస్తం పెద్దలు తలలు పట్టుకుంటున్నారు. ఈ గొడవలు ఇలానే ముదిరితే పంచాయతీ ఎన్నికల్లో గెలుపుపై ప్రభావం చూపుతాయని ఆందోళన చెందుతున్నారు.కాంగ్రెస్ పార్టీలో ఈ వర్గ పోరులో ఉన్నసమస్య ఏంటంటే పార్టీలోకి వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఈ ఎన్నికల్లో తమ బలం చూపించడం ద్వారా హైకమాండ్ మనసు గెల్చుకోవడం,తద్వారా తమ రాజకీయ భవిష్యతుకు మరిన్ని పెద్ద అవకాశాలు సృష్టించుకోవచ్చని ఆలోచిస్తున్నారు. ఈ దిశగా వచ్చే పంచాయతీ ఎన్నికల్లో తమ వ్యూహాలు, తమ బలంతో ఎక్కువ పంచాయతీలు గెల్చుకుని సత్తా చాటాలని చూస్తున్నారు. ఇక ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే చేతిలో దురదృష్టవశాత్తు శాసనసభ ఎన్నికల్లో ఓడిపోయినా, తమ ప్రభుత్వం అధికారంలో ఉందన్న ఆనందంలో ఓడిపోయిన అభ్యర్థులు ఉన్నారు. ఆ ఆనందానికి గండి కొడతూ, తమపైన గెలిచిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరడంతో పాత నేతలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. ఈ చేరికలు తమ రాజకీయ భవిష్యత్తును సమాధి చేస్తుందన్న ఆందోళనలో ఉన్నారు. వలస నేతలు వచ్చి పోతారని, తాము ఒరిజినల్ కాంగ్రెస్ నేతలమని, తమకు ప్రాధాన్యత లేకపోతే ఎలాగని వారు ప్రశ్నిస్తున్నారు. అధికారంలో లేకపోయినా నమ్మి తాము ఇన్నేళ్లు కాంగ్రెస్‌లో ఉంటే ఇప్పుడు తమ భవిష్యత్తును నాశనం చేస్తారా అని పాత నేతలు అంటున్నారు. ఇలా రెండు వర్గాలు స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ పట్టు నిలుపుకునేలా, తమను నమ్ముకున్న వారికి పంచాయతీ ఎన్నికల్లో అవకాశాలు కల్పించాలన్న డిమాండ్ ను పార్టీ పెద్దల ఎదుటకు తెస్తున్నారు.తెలంగాణ కాంగ్రెస్‌లో ఇప్పుడు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చేరిన నియోజకవర్గాల్లో ఒరిజినల్ కాంగ్రెస్ వర్సెస్ వలస కాంగ్రెస్ నేతలు అన్న రీతిలో చీలికలు వచ్చాయి. కొత్త నేతల రాకను, పాత నేతలు, కార్యకర్తలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. జగిత్యాల నియోజకవర్గంలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వర్సెస్ ఆపార్టీ సినియర్ నేత జీవన్ రెడ్డి మధ్య తీవ్రమైన విబేధాలు ఉన్నాయి. ఇటీవలే నియోజవర్గంలో వెలసిన ఫ్లెక్సీలలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జీవన్ రెడ్డి ఫోటోలు ప్రముఖంగా పెట్టి, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఫోటో పెట్టకపోవడం పార్టీలో ఉన్న అంతర్గత విభేదాలకు నిదర్శనంగా చెప్పవచ్చు. ఈ నియోజకవర్గంలోనే తాము ఒరిజినల్ కాంగ్రెస్ అని బ్యానర్లు జీవన్ రెడ్డి వర్గీయులు ఏర్పాటు చేయడం కూడా జరిగింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో సంజయ్ వర్గానికి ప్రాధాన్యత ఇస్తే, తాము తిరుగుబాటు చేస్తామని జీవన్ రెడ్డి వర్గీయులు ఇప్పటికే హెచ్చరికలు పంపుతున్నారు. స్టేషన్ ఘన్పూర్ లోను వర్గ విబేధాలు చోటు చేసుకున్నాయి. వరంగల్ జిల్లాలో పట్టును విడవ కూడదని అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, ఆమె భర్త మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి ప్రయత్నిస్తున్నారు. బీఆర్ఎస్ నుంచి హస్తం గూటికి చేరిన కడియం శ్రీహరి తన పట్టును కోల్పోకూడదని భావిస్తున్నారు. ఇలా రెండు వర్గాల మధ్య పోరు నడుస్తోంది. కడియం రాకను కొండా మురళి రాజకీ అవకాశవాదంగా అభివర్ణించారు. ఇక మంత్రి కొండా సురేఖ తాను మంత్రి కావడాన్ని కడియం జీర్ణించుకోలేకపోతున్నారని బహిరంగంగానే వ్యాఖ్యానించడం సంచలం సృష్టించింది. ఇలా రెండు వర్గాలు స్టేషన్ ఘన్పూర్ లో తమ రాజకీయ బలాన్ని నిలబెట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ పంచాయతీ ఎన్నికల్లో తమ అనుచరులకే అవకాశాలు ఇప్పించుకోవడానికి తీవ్రంగా ప్రయత్నాలు ప్రారంభించారు. రానున్న రోజుల్లో అంతర్గత పోరు ఎక్కడికి దారి తీస్తుందా అన్న ఆందోళనలో కాంగ్రెస్ పెద్దలు ఉన్నారు.బీఆర్ఎస్ నుంచి గెలిచిన బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి హస్తం పార్టీలో చేరికతో , జెడ్పీ ఛైర్ పర్సన్ సరిత తిరుపతయ్య మధ్య వర్గ పోరు ప్రారంభమైంది. కొద్ది రోజుల క్రితం మంత్రి పొంగులేటి సమక్షంలోనే ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, సరితకు మద్దతు ఇస్తున్న నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ఉద్దేశపూర్వకంగానే అధికార కార్యక్రమాలకు జెడ్పీ ఛైర్మన్ సరితను పిలవడం లేదని మల్లు రవి ఆరోపిస్తున్నారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డిని వ్యతిరేకిస్తూ జెడ్పీ ఛైర్మన్ సరిత వర్గం రాజకీయాలు చేస్తోంది. ఇలా రెండు వర్గాలు ఇక్కడ తయారయ్యాయి. పంచాయతీ ఎన్నికల్లో ఎవరి వర్గం వారు వారి అనుచరులకు పంచాయతీ ఎన్నికల్లో అవకాశాల కోసం ప్రయత్నాలు ప్రారంభించారుపఠాన్ చెరు నియోజవర్గం విషయానికి వస్తే ఇక్కడ మూడు వర్గాల మధ్య విబేధాలున్నాయి. ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నీలం మధు,కఠారి శ్రీనివాస్ గౌడ్ మధ్య మొదటి నుంచి విబేధాలున్నాయి. పార్టీ అవకాశాల కోసం ఇద్దరు ప్రయత్నిస్తున్నవారే. ఇలాంటి సందర్భంలో బీఆర్ఎస్ నుంచి గెలిచిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ లో చేరడంతో పఠాన్ చెరులో ఇప్పుడు మూడు వర్గాలయ్యాయి. అయితే నీలం మధు, కఠారి శ్రీనివాస్ గౌడ్ మహిపాల్ రెడ్డి తీరును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఇక కఠారి అనుచరులు అయితే ఒక అడుగు ముందుకేసి మహిపాల్ రెడ్డి కార్యాలయంపై దాడి చేశారు. అక్కడి ఫర్నీచర్, కుర్చీలను ధ్వంసం చేశారు. ఈ మూడు వర్గాలు నియోజకవర్గంలో తమ పట్టుకోసం ప్రయత్నిస్తున్నాయి. తమ అనుచరులకే స్థానిక సంస్థల ఎన్నికల్లో టికెట్లు ఇప్పించుకోవాలని ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ మూడు వర్గాలను సయోధ్య కుదర్చడం అంత సులువేమి కాదని తెలుస్తోంది. ఒక వేళ ఇదే పరిస్థితి ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ఇబ్బందులు ఎదుర్కోవడం ఖాయం.భద్రాచలం నియోజకవర్గంలో బీఆర్ఎస్ నుంచి గెలిచిన తెల్లం వెంకట్రావు కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య ఆయన వర్గం తెల్లం వెంకట్రావుకు వ్యతిరేక వర్గంగా ఏర్పడింది. ఇరు నేతలు నియోజకవర్గ పట్టు కోసం ప్రయత్నిస్తున్నారు. ఇరు వర్గాల మధ్య పెద్ద ఎత్తున ఘర్షణలు చోటు చేసుకోనప్పటికీ స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ వర్గం వారికి న్యాయం చేయాలని పార్టీ పెద్దలను డిమాండ్ చేస్తున్నారు. బాన్సువాడ నియోజకవర్గంలో బీఆర్ ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన పోచారం శ్రీనివాస్ రెడ్డి వర్సెస్ కాంగ్రెస్ లో అంతకు ముందు బీజేపీ నుంచి చేరిన ఏనుగు రవీందర్ రెడ్డి మధ్య వర్గపోరు నడుస్తోంది. పోచారం ఎమ్మెల్యేగా ఉండగా, ఏనుగు రవీందర్ రెడ్డి నియోజకవర్గ ఇన్ చార్జిగా ఉన్నారు. పోచారం చేరిక సమయంలోనే ఏనుగు రవీందర్ రెడ్డి తీవ్రంగా ఆక్షేపించారు. ఆ తర్వాత కూడా ఆయన పోచారం పై పలు అవినీతి ఆరోపణలు బహిరంగంగానే చేయడం జరిగింది. ఇలా రెండు వర్గాలు ఈ స్థానిస సంస్థల ఎన్నికల్లో తమ అనుచరులకే అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. చెవెళ్ల నియోజకవర్గంలో బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన కాలే యాదయ్య కాంగ్రెస్ లో చేరడంతో అక్కడ పాత నేతలతో వర్గ పోరు మొదలైంది. అక్కడ బలమైన కాంగ్రెస్ నేతగా ఉన్న భీం భరత్ వర్గం కాలే యాదయ్య తీరును వ్యతిరేకిస్తోంది. కాలే యాదయ్య ను పార్టీలోకి తీసుకోవడం వల్ల పాత నేతలకు అన్యాయం జరుగుతోందని వారు ఆరోపిస్తున్నారు. పాత నేతలను పక్కన పెట్టి తమ అనుచరలకే కాలే యాదయ్య ప్రాధాన్యత ఇస్తున్నారని భీం భరత్ వర్గం ఆరోపిస్తుంది. వలస వచ్చిన నేతలకు కాకుండా, పార్టీని నమ్ముకున్న విధేయులకు స్థానిక సంస్థల్లో టికెట్ ఇవ్వాలని భరత్ వర్గం డిమాండ్ చేస్తుంటే, పార్టీని నమ్ముకుని వచ్చిన తమకు అన్యాయం చేయడం సరైంది కాదని ఎమ్మెల్యే వర్గం వాధిస్తోంది.ఇలా తెలంగాణ కాంగ్రెస్ లో బీఆర్ఎస్ నుంచి చేరిన ఎమ్మెల్యే నియోజకవర్గాల్లో అంతర్గత పోరు నడుస్తోంది. ఇలా వర్గాల మధ్య సయోధ్య కుదర్చడం, రెండు వర్గాలకు న్యాయం జరిగేలా స్థానిక సంస్థల్లో వారు సూచించిన వారికి అవకాశాలు ఇవ్వడం కత్తిమీద సామే. ఎవరికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చినా మరో వర్గం నుంచి సహాయ నిరాకరణ తప్పదు. ఇది స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయావకాశాలను దెబ్బతీసే అవకాశం ఉంది. ఎన్నికల నాటికి ఈ పరిస్థితులను ఎలా మార్చుతారన్నది అటు పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కు, సీఎం రేవంత్ రెడ్డికి సవాల్ లాంటిదేనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# జూరాల ప్రాజెక్టుపై నీలినీడలు

మహబూబ్ నగర్, జూన్ 28

జూరాల ప్రాజెక్టులోని ఇనుప తాళ్లు (రోప్‌లు) తెగిపోయాయి. మరోవైపు భారీగా వరద నీరు తరలివస్తోంది. అయితే 12వ నంబరు గేటు నుంచి నీళ్లు లీకవుతున్నాయి. దీంతో ప్రాజెక్ట్ గేట్ల నిర్వహణపై విమర్శలు వినిపిస్తున్నాయి. తాజా పరిణామాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు.కృష్ణా బేసిన్‌లోని జూరాల ప్రాజెక్ట్ భద్రతపై నీలినీడలు అలుముకుంటున్నాయి. తాజాగా నాలుగో గేట్ ఇనుప రోప్(తాళ్లు) తెగిపోవడంతో గేట్ల నిర్వహణపై ఆందోళన వ్యక్తమవుతోంది. మరోవైపు ఎగువ నుంచి భారీ వరద తరలివస్తోంది. దీంతో ప్రాజెక్ట్ భద్రతపై వెంటనే చర్యలు తీసుకోవాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి.

జూరాల ప్రాజెక్ట్ – ముఖ్యమైన అంశాలు:

కృష్ణా బేసిన్ లోని తెలంగాణ పరిధిలో ఇందిరా ప్రియదర్శిని జూరాల ప్రాజెక్ట్(ఆత్మకూరు– గద్వాల మధ్య) ఉంటుంది. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు ఈ ప్రాజెక్ట్ జలప్రదాయినిగా నిలుస్తోంది.

ఈ జూరాల ప్రాజెక్ట్ 1997లో వినియోగంలోకి వచ్చింది. మొత్తం 67 రేడియల్ గేట్లు ఉన్నాయి. ఇందులో కొన్నిగేట్ల రోప్‌లు నీటి తాకిడితో తుప్పుపట్టాయి. అంతేకాకుండా కొన్ని గేట్ల నుంచి నీటి లీకేజీ సమస్య ఉంది.

గేట్ల మరమ్మత్తుల కోసం 2022లో రూ.11 కోట్లతో టెండర్లు పిలించారు. ఈ పనులు ప్రారంభయ్యాయి. అయితే అనుకున్నంత పురోగతి కనిపించటం లేదన్న విమర్శలు ఉన్నాయి.

ప్రస్తుతం రోప్‌ల మార్పిడి పనులు జరుగుతున్నాయి. అయితే తాజాగా నాలుగో గేట్ ఇనుప రోప్ తెగిపోవడంతో ప్రాజెక్ట్ గేట్ల నిర్వహణపై ఆందోళన వ్యక్తమవుతోంది.

ప్రస్తుతం ఈ ప్రాజెక్టుకు ఎగువ నుంచి లక్ష క్యూసెక్కుల ప్రవాహం వస్తోంది. 12 గేట్ల ద్వారా అంతే మొత్తాన్ని దిగువకు విడుదల చేస్తున్నారు.

ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 9.657 టీఎంసీలుగా ఉంటుంది. దీని కింద 1.20 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది.

తాజా పరిస్థితులపై అధికారులు స్పందిస్తూ? మరమ్మతు పనులు కొనసాగుతున్నాయని చెబుతున్నారు. అయితే ముందస్తుగా వరద రావడం ఆటంకంగా మారిందని అంటున్నారు. ప్రస్తుతం ప్రాజెక్టుకు వచ్చిన ముప్పు ఏమీ లేదని అభిప్రాయపడుతున్నారు.

జూరాల ప్రాజెక్టులోని గేట్ రోప్ తెగిపోవడం కాంగ్రెస్ సర్కారు నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనమని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. ప్రాజెక్టు నిర్వహణ కూడా రాకపోవడం వల్లే ఇవాళ జూరాల ప్రాజెక్టు డేంజర్ లో పడిందని విమర్శిస్తోంది. జూరాలకు క్రమంగా వరద ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేస్తోంది.

ప్రభుత్వం వెంటనే దిగువ ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయడంతోపాటు, ఎగువ నుంచి పెరుగుతున్న ఇన్ ఫ్లో ను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ పకడ్బందీగా వ్యవహరించాలని కేటీఆర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జూరాల ప్రాజెక్టుకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరారు.

# మొహర్రం ఉత్సవాలు ప్రారంభం

అదిలాబాద్, జూన్ 28, (న్యూస్ పల్స్)

మొహర్రం ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. కుల, మత భేదాలు, చిన్నా పెద్ద తేడాలేకుండా అంతా భక్తి శ్రద్ధలతో మొహర్రం నిర్వహించుకుంటారు. తెలంగాణ రాష్ట్రంలో మతసామరస్యానికి ప్రతీకగా ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలంలోని రుయ్యాడి గ్రామంలో హస్సేన్ హుస్సేన్ దేవస్థానంలో పీరీల ఉత్సవాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తువస్తున్నారు. అన్ని ప్రాంతాల్లో ఇప్పటికే నిర్వాహకులు పీర్ల బంగ్లాలను శుభ్రం చేయడం, విద్యుత్తు దీపాల అలంకరణ పనుల్లో నిమగ్నమయ్యారు. పదిరోజుల పాటు నియమనిష్ఠలు, హిందూముస్లింలు ఐక్యతతో వీటిని నిర్వహిస్తారు.రయ్యాడి అంటేనే పీర్ల పండుగ స్పెషల్ అని అందరు అంటుంటారు. ఇక్కడ మొహర్రం సందర్భంగా జరిగే ఉత్సవాలకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతో పాటు హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్, పక్కనున్న మహారాష్ట్ర తదితర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారు. హస్సేన్ హుస్సేన్ దేవస్థానంలో పీర్లనూ దర్శించుకొని తమ మొక్కులు చెల్లిస్తారు. రాష్ట్రంలోనే పేరుగాంచిన రుయ్యాడి హస్సేన్ హుస్సేన్ దేవస్థానంలో మోహర్రం సందర్భంగా ఆలయ కమిటీల నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే మొహర్రం ఉత్సవాలను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లోను ఆదివాసులు సైతం ఘనంగా జరుపుకుంటారు. హస్సేన్ హుస్సేన్, డోలా, సవారీ, పులిఖేల్ తదితర పీర్ల పేరిట ఈ ఉత్సవాలను జరుపుకుంటారు. సాంప్రదాయ డప్పు చప్పులతో రకరకాల వాయిద్యాలు వాయిస్తూ పది రోజులపాటు గ్రామాల్లో ఎంతో సందడిగా ఈ మొహర్రం ఉత్సవాలను జరుపుకుంటారు. పది రోజుల మొహర్రం ఉత్సవాలలో ప్రతి రోజు ప్రారంభించే ముందు పీర్లకు ప్రత్యేకంగా దేవ్ కా బాజా అనేది ఉంటుంది. దీన్ని "ధనక ధధ్దన్ ధన్...ధనక ధధ్దన్ ధన్" ఇలా ఈ వాయిద్యాన్ని వహిస్తారు.అనంతరం మిగతా అన్ని రకాల వాయిద్యాలు వాయిస్తారు. ఇందులో ధూలే, గోండీ, పర్ధాని, రుమాలీ, తీన్ పావులీ, ఘోడాఖేల్, తదితర రకాల వాయిద్యాలను వాయిస్తూ ఈ మొహర్రం ఉత్సవాలను సంబరంగా జరుపుకుంటారు. ప్రస్తుతం ఆదివాసి గ్రామాల్లో ఆకాడి పండుగలను ఆదివాసీలు ఘనంగా జరుపుకుంటున్నారు. ఆకాడి పూజల తర్వాతే ఆదివాసీలు డప్పు చప్పులను వాయించడం మొదలుపెడతారు. నేటి నుంచే గ్రామాల్లో మొహరం ఉత్సవాలు ప్రారంభం కావడంతో, మొహర్రం ఉత్సవాలు నిర్వహించే గ్రామాలలో ముందుగా ఆకాడి పండుగలను జరుపుకుంటున్నారు. తర్వాత పీర్ల పండుగలను పది రోజుల పాటు ఘనంగా నిర్వహించుకోనున్నారు

# రేవంత్ బీహార్ కు రండి...

పాట్నా, జూన్ 28,

ఇందులో బాగా సక్సెస్ అయింది మాత్రం ఐ ప్యాక్ అధినేత ప్రశాంత్ కిషోర్. అతని బృందంలో పనిచేసి.. ఆ తర్వాత వేరు కుంపటి పెట్టుకున్న రాబిన్ సింగ్. ప్రశాంత్ కిషోర్ మాటలన్నీ విచిత్రంగా ఉంటాయి. ఆయన వ్యూహాలు మొత్తం అత్యంత దారుణంగా ఉంటాయి. ప్రత్యర్థి పార్టీని ఇష్టానుసారంగా తిట్టడం.. దారుణంగా విమర్శలు చేయడం.. ఒక రకమైన విద్వేషాలకు పాల్పడడం వంటివి అతని రూపకల్పనలో ఒక భాగం. అయితే ఇవన్నీ కూడా విజయవంతం కాలేదు. విజయవంతమైనప్పుడు ప్రశాంత్ కిషోర్ డబ్బా కొట్టుకున్నాడు. భారీగా డబ్బులు సంపాదించాడు. క్రితం సారి బీహార్ రాష్ట్రంలో ఎన్నికలు జరిగినప్పుడు పోటీలో ఉంటానని చెప్పి ఆ తర్వాత యూటర్న్ తీసుకున్నాడు.ఇప్పుడేమో ఒక రాజకీయ పార్టీని పెట్టి.. బీహార్ ఎన్నికల్లో ప్రచారం చేస్తానని చెబుతున్నాడు. అంతేకాదు తను బీహార్ ఎన్నికల్లో గేమ్ చేంజర్ అవుతానని చెప్పుకుంటున్నాడు. ఇందులో భాగంగానే తనకు మాత్రమే సాధ్యమైన విమర్శలు చేస్తున్నాడు. అంతేకాదు విద్వేషాలు రగిలించే విధంగా కామెంట్లు చేస్తున్నాడు. ఇక ఇటీవల కాలంలో పాడ్ కాస్ట్ ఇంటర్వ్యూలలో పాల్గొంటూ నెత్తికి అరికాలికి సంబంధం లేని వ్యాఖ్యలు చేస్తూ సోషల్ మీడియాలో ప్రముఖంగా ప్రచారంలో ఉంటున్నాడు. వాస్తవానికి ప్రశాంత్ కిషోర్ కు తెలిసింది అది మాత్రమే. సోషల్ మీడియాలో ఎంత రచ్చ లేపాలో ప్రశాంత్ కిషోర్ కు తెలుసు. అందువల్లే అతడు విద్వేషాన్ని రగిలించే విధంగా వ్యాఖ్యలు చేస్తూ ఉంటాడు.ఒక పాడ్ కాస్ట్ ఇంటర్వ్యూలో మాట్లాడిన ప్రశాంత్ కిషోర్.. బీహార్ ఎన్నికలపై విచిత్రమైన వ్యాఖ్యలు చేశాడు. అసలు బీహార్ రాష్ట్రానికి సంబంధం లేని రేవంత్ రెడ్డి పేరు ప్రస్తావించాడు. కాంగ్రెస్ పార్టీ బీహార్ రాష్ట్రంలో జరిగే ఎన్నికల్లో విజయం సాధిస్తుందని అనుకుంటున్నదని.. కానీ అది సాధ్యం కాదని ప్రశాంత్ కిషోర్ చెప్పాడు. అంతేకాదు ఒకవేళ ఎన్నికల ప్రచారంలో తెలంగాణ ముఖ్యమంత్రి కనుక తీసుకొస్తే అది ఇబ్బందికరమవుతుందని వ్యాఖ్యానించాడు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని.. ఇక్కడ మొత్తం పరిస్థితి విచిత్రంగా ఉందని ప్రశాంత్ కిషోర్ వ్యాఖ్యానించాడు.ఎప్పుడైతే ప్రశాంత్ కిషోర్ ఆ వ్యాఖ్యలు చేశాడో.. కోతికి దొరికింది కొబ్బరి చిప్ప అన్నట్టుగా గులాబీ పార్టీ సోషల్ మీడియాను పర్యవేక్షించేవారు రెచ్చిపోవడం మొదలుపెట్టారు. చూశారా రేవంత్ రెడ్డి పరిస్థితి ఎలా ఉందో.. చివరికి ప్రశాంత్ కిషోర్ కూడా విమర్శలు చేస్తున్నాడు. బీహార్ రాష్ట్రంలో జరిగే ఎన్నికల్లో ప్రచారానికి రేవంత్ రెడ్డి గనక వెళితే వచ్చేది 0 ఫలితమే అన్నట్టుగా గులాబీ పార్టీ సోషల్ మీడియా విభాగాన్ని పర్యవేక్షించేవారు ఆరోపిస్తున్నారు.. రేవంత్ రెడ్డి కనీసం ఎన్నికల ప్రచారానికైనా వెళ్తున్నాడు. గులాబీ పార్టీ నాయకులకు ఆమాత్రం కూడా లేదు కదా.. దేశంలో చక్రాలు తిప్పుతానని వ్యాఖ్యానించిన కేసీఆర్ ఇప్పుడు వ్యవసాయ క్షేత్రానికి మాత్రమే పరిమితమయ్యాడు కదా.. మరి ఆ విషయం గులాబీ నాయకులకు తెలియదా.. తెలిసిన కూడా తెలియనట్టు నటిస్తున్నారా?

# ప్రజాధనాన్ని దోచుకున్న వారు చరిత్రలో "కొట్టు"కుపోయారు

బద్వేలు ప్రజాధనాన్ని దోచుకుని దుర్వినియోగం చేసిన నాయకులు చరిత్రలో "కొట్టు"కు ఉమ్మడి కడప జిల్లా డిసిసిబి చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి అన్నారు.

బద్వేల్ లో ఆయన మాట్లాడుతూ

పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నూతన అభివృద్ధి పనులకు రూపకల్పన చేస్తున్నామన్నారు. గ్రామాలు, పట్టణాల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ నిధులను కేటాయిస్తున్నామని అన్నారు.

అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిందని అటువంటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కేంద్రం ప్రభుత్వ నిధులు రాష్ట్ర ప్రభుత్వ సహాయ సహకారాలతో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరూ సాయపడాలని అటువంటి వారి పేర్లు చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. చెత్త నుండి సంపద సేకరించే విధంగా సచివాలయ ఉద్యోగస్తులు ఆలోచన విధానాలు ఉండాలని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని , ప్రతిరోజు సేకరించి చెత్త నుండి ప్లాస్టిక్ను వేరుచేసి 40 రోజులు పాటు మట్టిలో విలువ చేస్తే రైతులకు ఉపయోగకరమైన కంపోస్ట్ సంపద ను అందించగలుగుతామని తెలిపారు. ఆ దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ భూములను ఆక్రమించే వారిపై రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# కొడుకు, కూతురు మధ్య బాపు

హైదరాబాద్, జూన్ 28, (

బీఆర్ఎస్ లో ఏదో బయటకు కనపడని రాజకీయం నడుస్తుంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితల మధ్య అంతర్గత వార్ నడుస్తున్నట్లే కనిపిస్తుంది. అన్న నాయకత్వాన్ని కవిత అంగీకరించినట్లు కనిపించడం లేదు. అందుకోసమే తెలంగాణ జాగృతి సంస్థను తిరిగి యాక్టివ్ చేశారు. అన్నివిభాగాలను నియమించారు. తానే జాగృతి చీఫ్ అని ప్రకటించుకున్న కవిత తనంతట తానే కార్యక్రమాలను డిజైన్ చేసుకుంటున్నారు. కేసీఆర్ కు లేఖ బహిర్గతమయినప్పుడు, కేటీఆర్ పై ఆఫ్ ది రికార్డులో కవిత కేటీఆర్ పైవిమర్శలు చేసినప్పుడు ఆయన హైదరాబాద్ లో లేరు. విదేశాల్లో ఉన్నారు. విదేశాల నుంచి వచ్చిన కేటీఆర్ కవిత వ్యాఖ్యలపై ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు కాని దూరం మాత్రం పెరిగినట్లు కనిపిస్తుంది.ఈ నెల 11న కేసీఆర్ కాళేశ్వరం కమిషన్ ఎదుటకు విచారణకు వస్తున్న సందర్భంలో కవిత ఎర్రవెల్లి ఫామ్ హౌస్ కు వెళ్లారు. అక్కడ కవిత ఉందనేమో తెలియదు కానీ కేటీఆర్ మాత్రం నాడు ఫామ్ హౌస్ కు వెళ్లలేదు. కేసీఆర్ వెంట కమిషన్ ఎదుటకు కూడా కేటీఆర్ వెళ్లలేదు. మరొకవైపు కేటీఆర్ ను ఫార్ములా ఈరేసు కేసులో ఈనెల 16వ తేదీన ఏసీబీ అధికారులు విచారణకు పిలిచినప్పుడు అందరు నేతలు కేటీఆర్ వద్దకు వచ్చారు. అయితే ఆరోజు కవిత జగిత్యాల పర్యటనకు వెళ్లడం కూడా ఇద్దరి మధ్య దూరం కొనసాగుతుందన్న విషయం కనపడుతుంది. ఎందుకంటే కేటీఆర్ తనను అరెస్ట్ చేయవచ్చని నాడు చేసిన వ్యాఖ్యలతో బీఆర్ఎస్ నేతలందరూ వచ్చినా కవిత మాత్రం రాకపోవడం పార్టీలోచర్చనీయాంశమైంది. సొంత కార్యక్రమాలతో కవిత... దీనికి తోడు కల్వకుంట్ల కవిత గత కొన్ని రోజుల నుంచి తెలంగాణ భవన్ కు దూరంగానే ఉంటున్నారు. పైగా కేసీఆర్ నుకమిషన్ విచారణకు పిలిచిందని ఇందిరాపార్కు వద్ద ధర్నా చేస్తే బీఆర్ఎస్ నేతలు ఎవరూ అక్కడకు హాజరు కాలేదు. ఇప్పుడు కవిత ఏకంగా తనంతట తాను సొంతంగా కార్యక్రమాలను డిజైన్ చేసుకుంటూ పిలుపునిస్తుండటం చర్చనీయాంశమైంది. బీసీల రిజర్వేషన్లపై పోరాటానికి కవిత సిద్ధమయ్యారు. జులై 17వ తేదీన రైల్ రోకోకు పిలుపు నిచ్చారు. అంతే కాదు అవసరమైతే ఢిల్లీలో ఆందోళన నిర్వహిస్తామని కూడా తెలిపారు. ఇలా మరొక వైపు కేసీఆర్ రైతులకు అనుకూలంగా కొన్ని ఆందోళన కార్యక్రమాలు చేయాలని కార్యక్రమాలకు పిలుపు నిచ్చారు. ఇందుకోసం కేటీఆర్ పార్టీ శ్రేణులను సిద్ధం చేస్తున్నారు కేటీఆర్ కార్యక్రమాలు మరొకవైపు... ఇలా అన్న కేటీఆర్ ఒక వైపు వేరేలా కార్యక్రమాలను రూపొందించుకుంటుంటే...మరొకవైపు సోదరి కవిత మరొక అంశాన్ని తీసుకుని జనంలోకి వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇద్దరివీ వేర్వేరు దారులన్నది స్పష్టంగా తెలుస్తోంది. తాను కేసీఆర్ నాయకత్వాన్ని తప్పించి మరొకరి నాయకత్వాన్ని అంగీకరించబోనని కవిత తేల్చి చెబుతుండగా, కేటీఆర్ మాత్రం కవిత కార్యక్రమాలకు ఎవరూ వెళ్లవద్దంటూ బీఆర్ఎస్ నేతలకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో జోక్యం చేసుకోవాల్సిన కేసీఆర్ మాత్రం ఎర్రవెల్లి ఫామ్ హౌస్ కే పరిమితమయ్యారు. ఇలా అన్నా చెల్లెళ్లు కారు స్టీరింగ్ ను చెరొక చేతుల్లోకి తీసుకోవడంతో అది ఎటువైపు పయనిస్తుందన్నది క్యాడర్ లో మాత్రం అయోమయం నెలకొంది. మొత్తం మీద బీఆర్ఎస్ లో ఏదో జరుగుతుంది. అది కేసీఆర్ కు తెలిసి జరుగుతుందా? తెలియక జరుగుతుందా? అన్నది మాత్రం భవిష్యత్ లో తేలనుంది.

# ఇక మీసేవలో ఇసుక బుకింగ్

అదిలాబాద్, జూన్ 28,

ఇసుక సరఫరా విధానంపై తెలంగాణ సర్కార్ శుభవార్త చెప్పింది. మీసేవా కేంద్రాల్లో బుకింగ్ చేసుకునే విధానాన్ని ప్రారంభించింది. వినియోగదారులు తమకు కావాల్సిన ఇసుకను నచ్చిన స్టాక్‌యార్డ్ నుంచి బుకింగ్ చేసుకోవచ్చు.రాష్ట్ర ప్రజలకు తెలంగాణ సర్కార్ శుభవార్త చెప్పింది. మీసేవలో ఇసుక బుకింగ్ చేసుకునే విధానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. అంటే ఇసుక అవసరం ఉన్న వాళ్లు? నేరుగా మీసేవ కేంద్రాలను సందర్శించవచ్చు. ప్రాథమిక వివరాలతో సులభంగా బుకింగ్ చేసుకోవచ్చు.ఈ కొత్త విధానం ద్వారా సులభంగా నమోదు చేసుకోవచ్చు. ప్రజలు వారి సమీపంలోని మీసేవ కేంద్రాన్ని సందర్శించారు. మొబైల్ నంబర్ తప్పనిసరిగా ఉండాలి. ఆ తర్వాత ఇతర వివరాలను ఎంట్రీ చేస్తారు. ఏ ప్రాంతానికి ఇసుక కావాలనే వివరాలను స్పష్టంగా నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఇందులో జిల్లా, మండలం, గ్రామం, ల్యాండ్ మార్క్ తో పాటు పిన్ కోడ్ వివరాలను నమోదు చేయాలి. వీటితో పాటు ప్రభుత్వం నిర్ణయించిన ఫీజును చెల్లిస్తే బుకింగ్ ప్రాసెస్ పూర్తవుతుంది.ఈ ఆన్ లైన్ విధానంలో తమకు కావాల్సిన ఇసుకను నచ్చిన స్టాక్‌యార్డ్ నుంచి బుకింగ్ చేసుకోవచ్చు. ఏ వెహికల్ లో కావాలంటే అందులో తెప్పించుకోవచ్చు. మీసేవా బుకింగ్ ద్వారా ఇసుక సరఫరా విధానంలో మరింత పారదర్శకత కూడాపెరిగే అవకాశం ఉంది. ఎలాంటి అక్రమాలకు అవకాశం లేకుండా? ఖజానకు ఆదాయం పెరిగే అవకాశం ఉంటుందని సర్కార్ భావిస్తోంది.

# తలరసింగి ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు ఆకస్మిక తనిఖీ

పాడేరు జూన్ 28,

అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రమైన పాడేరు పట్టణంలోని తలరసింగి ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో శనివారం ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు తనిఖీ చేశారు. హాస్టల్ వసతి గృహాల్లో గిరిజన విద్యార్థులు ఉంటున్న గదులను ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు స్వయంగా చూసి చలించిపోయారు. పాఠశాలలో సుమారు 432 మంది గిరిజన విద్యార్థులు ఉన్నారని కానీ వారికి ఎటువంటి మౌలిక వసతి సదుపాయాలు లేవన్నారు. విద్యార్థులు ఉంటున్న గదులు చూస్తే పందులు కూడా అసహ్యించుకొని నిద్రపోవన్నారు. పూర్తిగా తలుపులు కిటికీలు లేక హాస్టల్ మొత్తం అధ్వాన్నంగా ఉందని, భవనం పూర్తిగా శిథిలదశకు చేరిందని అన్నారు. ప్రతి రోజు విద్యార్థులు నిద్రిస్తున్న సమయంలో భవనం పెచ్చులూడి పడుతుందన్నారు. జిల్లా అధికారులు రోజు ఇదే మార్గంలో రాకపోకలు సాగేస్తుంటారని కానీ లోపల విద్యార్థులు పడే బాధలు తెలుసుకోలేకపోవడం తీవ్ర విచారకరమన్నారు. ఇంత దారుణంగా జిల్లా కేంద్రంలోని ఓ గిరిజన సంక్షేమ వసతి గృహం పరిస్థితి ఉంటే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి గిరిజన సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. జిల్లా కేంద్రంలోని వసతి గృహం పరిస్థితి ఇలా ఉంటే మారుమూల ప్రాంతంలో గిరిజన సంక్షేమ వసతి గృహాల పరిస్థితి ఏమిటి అని ప్రశ్నించారు. కాలం చెల్లిన భవనాల్లో విద్యార్థులను ఉంచటం సరైన పద్ధతి కాదన్నారు. విద్యార్థులకు ఏదైనా జరగరానిది జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నుండి విద్యాభివృద్ధికి చేసింది శూన్యమన్నారు. ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు పాఠశాలను తనిఖీ చేసిన సంగతి తెలుసుకున్న సంక్షేమ శాఖ డీడీ రజని పాఠశాలను సందర్శించారు. పాఠశాల మరమ్మతులకు గతంలోనే రూ. 75 లక్షల నిధులు మంజూరూ అయిందని టెండర్లు పూర్తయిన తర్వాత ప్రారంభిస్తామని ఆమె ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే వెంట వైయస్ఆర్ సీపీ ఎస్టీ సెల్ పాడేరు నియోజకవర్గం అధ్యక్షుడు సరభ సూర్యనారాయణ, మాజీ సర్పంచ్ మినుముల కన్నా పాత్రుడు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సైడు కాల్వలోకి దూసుకుపోయిన బస్సు ప్రయాణికులకు గాయాలు

అమరావతి :గుంటూరు జిల్లా పెద్దకాకాని సర్వీస్ రోడ్ లో బస్సు ప్రమాదం జరిగింది. సర్వీస్ రోడ్డు పక్కన ఉన్న సైడ్ కాల్వలోకి ప్రేవేట్ ట్రావెల్స్ బస్సు దూసుకెళ్లింది. ఘటనలో పలువురు యాత్రికులకు సల్ప గాయాలు అయ్యాయి, ఇద్దరి పరిస్థితి విషమంగా వుంది. డ్రైవర్ నిద్రమత్తె ప్రమాదానికి కారణమని ప్రయాణికులు అంటున్నారు. యాత్రికులు రావుల పాలెం నుంచి అరుణాచలం వెళ్తున్నారు. క్షతగాత్రులను గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పెద్దకాకాని పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు.

# నా కూతురు చనిపోవడానికి కారణం అతనే: స్వేచ్ఛ తండ్రి

హైదరాబాద్‌యాంకర్ స్వేచ్ఛ ఆత్మహత్యకు పూర్ణచంద్రరావు అనే వ్యక్తి కారణమని స్వేచ్ఛ తండ్రి ఆరోపించాడు. భర్తతో విడిపోయాక స్వేచ్ఛ పూర్ణచంద్రరావుతో ఉంటోందన్నారు. స్వేచ్ఛ, పూర్ణచంద్రరావు మధ్య విబేధాలు ఉన్నట్లు ఆయన తెలిపారు. పూర్ణతో కలిసి ఉండలేను నాన్న అని తనకి జూన్ 26న ఫోన్ చేసిందన్నారు.

# ఇవాళే పసుపు బోర్డు ప్రారంభం

నిజామాబాద్, జూన్ 28

కేంద్ర హోంమంత్రి అమిత్ షా జూన్ 29న నిజామాబాద్‌లో పసుపు బోర్డు ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభించనున్నారు. ఈ బోర్డు ఏర్పాటు దేశవ్యాప్తంగా ఉన్న పసుపు రైతులకు ఒక చారిత్రక మైలురాయి అని, తెలంగాణకు గర్వకారణమైన క్షణం అని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి అభివర్ణించారు.జూన్ 29న జరగనున్న భారీ కిసాన్ సభ కోసం నిజామాబాద్‌లో జరుగుతున్న ఏర్పాట్లను మంత్రి కిషన్ రెడ్డి పరిశీలించారుకేంద్ర హోంమంత్రి అమిత్ షా పసుపు బోర్డు ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభిస్తారని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కూడా అయిన కిషన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా నిజామాబాద్ లోక్‌సభ సభ్యుడు ధర్మపురి అరవింద్, ఇతర పార్టీ నాయకులు కూడా హాజరయ్యారు.'బోర్డు ప్రారంభం అనంతరం కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్, అమిత్ షాతో పాటు ఇతర మంత్రులు, అధికారులతో కలిసి తదుపరి కార్యాచరణపై చర్చలు జరపనున్నారు. పసుపు ధరలు పెరిగేలా, వ్యాల్యూ యాడెడ్ ఉత్పత్తుల అభివృద్ధి ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగయ్యేలా చర్యలు తీసుకుంటాం. అంతర్జాతీయ స్థాయిలో భారత్‌కు గౌరవం పెరగాలన్నదే ఉద్దేశ్యం.నిజామాబాద్ జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటుచేయడం ప్రధాని మోదీ పాలనలో తెలంగాణ రాష్ట్రానికి లభించిన ఒక అద్భుత బహుమతి..' అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.'మాజీ ఎంపీ ధర్మపురి శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషించారు. వారి జీవితంలో చివరి దశలో బిజెపి కి దగ్గరయ్యారు. డీఎస్ ప్రథమ వర్ధంతి జూన్ 29న జరగనుంది. ఈ సందర్భంగా ఎంపీ అర్వింద్ ధర్మపురి ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించాలంటూ కేంద్ర హోంమంత్రి అమిత్ షాను అభ్యర్థించారు. అమిత్ షా ఈ అభ్యర్థనను పెద్ద మనసుతో అంగీకరించారు. జూన్ 29న రైతు సభకు వెళ్లే క్రమంలో డి.శ్రీనివాస్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతుంది..' అని వివరించారు.c

పసుపు బోర్డుతో ఏం ఉపయోగం?

దేశవ్యాప్తంగా పండే కీలకమైన పంటలపై పరిశోధనలు, దిగుబడి పెంచడం, మార్కెటింగ్ వంటి అంశాలను అధ్యయనం చేసేందుకు, రైతులకు సలహాలు సూచనలు ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం ఆయా పంటలకు సంబంధించిన బోర్డులను ఏర్పాటు చేస్తుంది.అలా పసుపు సహా 52 సుగంధ ద్రవ్యాలకు కలిపి జాతీయ సుగంధ ద్రవ్యాల (స్పైసెస్) బోర్డు ఒకటి 1987లో ఏర్పాటు చేశారు.కేరళలోని కొచ్చిలో దీని ప్రధాన కార్యాలయం ఉంది.దీనికి 2010 నుంచి గుంటూరు, వరంగల్‌లో ప్రాంతీయ కార్యాలయాలు పెట్టారు. నిజామాబాద్, పాడేరు, ఖమ్మం, వరంగల్, హైదరాబాద్‌లలో స్పైస్ బోర్డుకు సంబంధించిన వివిధ కార్యాలయాలు ఉన్నాయి.నిజామాబాద్ దగ్గరలో ఉండే స్పైసెస్ బోర్డు కార్యాలయం పసుపు పంటపై పనిచేస్తుంది.అయితే నిజామాబాద్ ప్రాంతీయ కార్యాలయం కాకుండా పూర్తిస్థాయిలో పసుపు కోసమే బోర్డు కావాలన్నది స్థానిక రైతుల డిమాండ్.'టీ బోర్డు, పొగాకు బోర్డులలాగా పసుపు బోర్డు ఉంటే రైతులకు లాభం. స్పైసెస్ బోర్డులో పసుపు పంటకు ప్రాధాన్యం లేదు. ప్రత్యేకంగా బోర్డు ఉంటే రైతులకు నమ్మకం ఉంటుంది. అందుకే మేం బోర్డు విషయంలో ఒత్తిడి చేస్తున్నాం." పసుపు బోర్డు కోసం పోరాడుతోన్న సమయంలో చెప్పారు నిజామాబాద్‌కు చెందిన రైతు నాయకుడు ఉప్పల ప్రభాకర్."అన్ని సుంగధ ద్రవ్యాలపై కాకుండా కేవలం పసుపుపైనే పనిచేసే ఈ కొత్త బోర్డు పసుపు పంటపై పరిశోధన, మార్కెట్ పెంచడం, కొత్త మార్కెట్ సృష్టించడంపై పనిచేస్తుంది." అని భారత ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది.కొత్త వంగడాలు కనిపెట్టడం, తెగుళ్ల నివారణకు పనిచేయడం, యాంత్రీకరణ, రైతులకు సూచనలు, మార్కెటింగ్ పెంచడం, నాణ్యత పెంచడం వంటి పనులపై ఈ బోర్డు శ్రద్ధ పెడుతుంది.ఇప్పటికే నిజామాబాద్ (కమ్మరపల్లి)లో పసుపు పరిశోధన కేంద్రం విషయంలో రైతులకు అవగాహన పెరిగింది.వారి పరిశోధనల ఫలితాలు, కొత్త వంగడాలు రైతులకు చేరుతున్నాయి.కానీ అది బోర్డులో భాగమైతే మరింత లాభదాయకంగా ఉంటుందంటున్నారు స్థానికులు.2017 ఆగస్టులో అప్పటి ఎంపీ కల్వకుంట్ల కవిత పసుపు బోర్డు ఏర్పాటు కోసం ప్రధాని మోదీని కలిశారు. 2018లో సురేశ్ ప్రభు స్పైసెస్ డెవలప్‌మెంట్ పార్క్ ప్రకటించారు. 2018లో పసుపు బోర్డు ఎన్నికల అంశంగా మారింది.టీఆర్ఎస్ తరపున లోక్‌సభకు పోటీ చేసిన కవితకు వ్యతిరేకంగా 178మంది రైతులు ఎంపీ స్థానానికి నామినేషన్లు వేశారు. కాశీలోనూ మోదీపైనా పలువురు నామినేషన్లు వేశారు."బీజేపీ ఎంపీగా గెలిచిన తరువాత పసుపు బోర్డును తీసుకురాకపోతే రాజీనామా చేస్తా" అని బాండు పేపర్ పై రాసి హామీ ఇచ్చిన ధర్మపురి అరవింద్ ఆ ఎన్నికల్లో గెలిచారు.కానీ ఆ తరువాత ఆయన (2019 ? 2024) హయాంలో పూర్తి స్థాయి పసుపు బోర్డు ఏర్పాటు చేయలేకపోయారు.కానీ, దానికి సంబంధించిన ఇతర కార్యాలయాలు వచ్చాయి.

మద్దతు ధర కావాలి

2020 జనవరిలో నిజామాబాద్‌లో స్పైసెస్ బోర్డు రీజినల్ ఆఫీసు ఏర్పాటు చేశారు.ఇందులో పసుపు, మిర్చి రెండు పంటలకు సంబంధించిన వ్యవహారాల పర్యవేక్షణ ఉంటుంది.అంతే కాకుండా రైతులకు అందే పాలిషర్లు, బాయిలర్ల సంఖ్య గతంకంటే గణనీయంగా పెరిగింది. రాయితీ ధరపై వీటిని ఇస్తున్నారు.తరువాత కూడా ఈ అంశం రగులుతూనే ఉంది.2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలప్రచారంలో భాగంగా ప్రధాని మోదీ పాలమూరు ప్రజాగర్జనలో పసుపు బోర్డు గురించి ప్రకటించారు.ఆ తరువాత 2023 అక్టోబరులో ప్రభుత్వం గెజిట్ ఇచ్చేసింది.ఇన్నాళ్లకు మళ్లీ నిజామాబాద్ కేంద్రంగా తాత్కాలిక కార్యాలయంలో ఆన్‌లైన్ ద్వారా హడావుడిగా ప్రారంభోత్సవం చేస్తున్నారు."నిజామాబాద్ పసుపు బోర్డు ప్రయత్నిస్తామని చాలాసార్లు అన్నాక మొత్తానికి ప్రకటించారు. అది రైతులు ఎప్పటినుంచో కోరుతున్నది. అయితే బోర్డు ప్రకటించడమే కాదు దానికి తగినన్ని నిధులు ఇవ్వాలి. అలాగే పసుపుకి మద్దతు ధర లేదు. పసుపుకి మద్దతు ధర వచ్చేలాగా ఈ బోర్డు ప్రయత్నం చేయాలి. దీంతోపాటు జీడి, కొబ్బరి, కాఫీ బోర్డులు, ఆయా పంటల ధరలు తగ్గినప్పుడు అవే స్వయంగా పంటను కొని అంతర్జాతీయ మార్కెట్లోకి ఎగుమతి చేసే పరిస్థితి ఉంది. పసుపు విషయంలో ఈ బోర్డు కూడా అలా చేస్తే మంచిది. దీంతోపాటుగా పరిశోధన మరింత పెంచి రైతుకు ఉపయోగపడాలంటున్నారు రైతు స్వరాజ్య వేదికకు చెందిన కన్నెగంటి రవి.

భారత్‌లో పసుపు ఎందుకు ప్రత్యేకం?

భారతదేశంలో పసుపు హిందూ సంప్రదాయంతో ముడిపడి ఉంది. అంతే కాకుండా ఆహార పదార్థాలు, సౌందర్య సాధనాలు, ఔషధాల్లోనూ పసుపును ఉపయోగిస్తారు.భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద పసుపు ఉత్పత్తిదారు, వినియోగదారు, ఎగుమతిదారు కూడా.2022-23 సంవత్సరంలో 11.61 లక్షల టన్నులతో ప్రపంచంలో మూడింట రెండో వంతు పసుపు భారత్ ఉత్పత్తి చేయగా, పసుపులో ప్రపంచ వాణిజ్యంలో భారత్ కు 62% వాటా ఉంది.2022-23లో భారత్ నుంచి వివిధ దేశాలకు 1.534 లక్షల టన్నుల పసుపు, పసుపు ఆధారిత ఉత్పత్తులు ఎగుమతయ్యాయి.దేశంలోని 20 రాష్ట్రాల్లో పసుపు పండించినా, ఎక్కువగా మహారాష్ట్ర, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడులో ఉత్పత్తి అవుతోంది.అధ్యక్ష పదవితోపాటు ఆయుష్ మంత్రిత్వ శాఖ నుంచి సభ్యులు, కేంద్ర ప్రభుత్వ ఔషధాలు, వ్యవసాయం ఒ రైతు సంక్షేమం, వాణిజ్యం ఒ పరిశ్రమల శాఖలు, అలాగే మూడు రాష్ట్రాల నుంచి సీనియర్ రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు (రొటేషన్ ప్రాతిపదికన), అలాగే పరిశోధనలో నిమగ్నమైన ప్రభుత్వ సంస్థల ప్రతినిధులు, పసుపు రైతులు, ఎగుమతిదారులు సభ్యులుగా ఉంటారు.ఇక దీని కార్యదర్శిని వాణిజ్య శాఖ నియమిస్తుంది.ఈ సంస్థ కింద ప్రాంతీయ, డివిజినల్, ఫీల్డు కార్యాలయాలు ఉంటాయి.పసుపు బోర్డుకు కూడా ఇలాంటి బ్రాంచి కార్యాలయాలు దేశంలో పసుపు పండించే ఇతర ప్రాంతాల్లో కూడా ఏర్పాటు చేసే అవకాశం ఉంది.

# రియల్ ఆపడం ఎవరి తరం...

హైదరాబాద్, జూన్ 28,

హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ రంగానికి ఎప్పటికీ కొదవలేదు. ఎప్పటికప్పుడు కొత్త ప్రాజెక్టులు ఊరిస్తుంటాయి. హైదరాబాద్ నగరం పెరగటమే కాని, నగరంలో రియల్ ఎస్టేట్ తగ్గిన కాలం అస్సలు లేదనే చెప్పాలి. 1990వ దశకం నుంచి ప్రారంభమయిన ఈ ఉధృతి అలాగే కొనసాగుతుంది. పాలకులు, వారి పాలసీలతో సంబంధం లేకుండా పెరిగే ఏకైక నగరం హైదరాబాద్ మాత్రమే. బెంగళూరుకు మించి హైదరాబాద్ నగరం విస్తరించింది. అందుకే మౌలిక సదుపాయాల కల్పనలో ఏ ప్రభుత్వమయినా కోట్ల రూపాయల నిధులను కేటాయిస్తుంది. ఇక మంచి వెదర్ తో పాటు కాస్మోపాలిటన్ సిటీగా మారడం, అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే నగరం హైదరాబాద్ మాత్రమే.అందుకే ఏ ప్రభుత్వం వచ్చినా హైదరాబాద్ నగరం విస్తరణకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది. పాలసీలను రూపొందించుకోవాల్సి ఉంటుంది. అందరికీ తాగు నీటిని అందించేలా ఏర్పాట్లు చేసుకోవాల్సి ఉంటుంది. ఇక మెట్రో రైలు, ఫ్లై ఓవర్లతో ట్రాఫిక్ చిక్కులకు చెక్ పెట్టే అవకాశాలు కూడా కనిపిస్తున్నాయి. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఫోర్త్ సిటీని కూడా అభివృద్ధి చేయడం ప్రారంభించింది. తాజాగా ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లో నియో పొలిస్ మరో భారీ ప్రాజెక్టును నిర్మిస్తుంది. దీని విలువ 3,169 కోట్ల రూపాయలుగా అంచానా. దీనికి కాస్ కేడ్స్ నియోపోలిస్ పేరుతో నిర్మిస్తున్నట్లు నిర్మాణ సంస్థ ప్రకటించింది. మొత్తం ఐదు బ్లాక్ లలో ఆరు అంతస్తులను నిర్మిస్తున్నట్లు ప్రకటించింది. మొత్తం 1,189 ఫ్లాట్లు అందుబాటులోకి రానున్నట్లు తెలిపింది. చదరపు గజం పది వేల రూపాయలుగా చెబుతోంది. ఇక అదనంగా పార్కింగ్, ఇతర సదుపాయాల కోసం అదనపు మొత్తాన్ని వసూలు చేస్తారు. దీంతో పాటు ట్రంప్ సంస్థ నిర్మించే మరో భవనాలు కూడా అందుబాటులోకి రానున్నాయి. హైదరాబాద్ లో ట్రంప్ టవర్ అందుబాటులోకి వస్తే నగరం రూపురేఖలే మారనున్నాయి. అత్యంత ఎత్తైన ఈ టవర్ల నిర్మాణపనులు ప్రారంభ కానున్నాయి కోకాపేట్ లో నిర్మాణమయ్యే ట్రంప్ టవర్ కూడా ఏర్పాటయితే ఇక హైదరాబాద్ అభివృద్ధిని ఎవరూ అపలేరన్నది వాస్తవం. . కోకాపేట్ లోని నాలుగు ఎకరాల విస్తీర్ణంలో ట్రంప్ టవర్స్ ను నిర్మించనున్నారు. వీటిని ట్రిబెకా డెవలపర్స్ నిర్మిస్తున్నట్లు ఇప్పటికే రియల్ ఎస్టేట్ రంగంలో జోరుగా ప్రచారం జరుగుతుంది. ట్రంప్ టవర్స్ అంచనా వ్యయం మూడు వేల ఐదు వందల కోట్ల రూపాయలు అని చెబుతున్నారు. మొత్తం నాలుగు వందల వరకూ లగ్జరీ ఫ్లాట్లను నిర్మించనున్నారు. ఒక్కొక్క ఫ్లాట్ ధర ఐదు కోట్ల రూపాయలకు పైగానే ఉంటుందని ప్రాథమిక అంచనా. ... ఇక మధ్యతరగతి ప్రజల కోసం కూడా అనేక అపార్ట్ మెంట్లు నగరానికి నాలుగువైపులా నిర్మాణమవుతున్నాయి. ఇటు మేడ్చల్, హయత్ నగర్, సాగర్ రోడ్డులో చాలా వరకూ నిర్మాణాలు ఊపందుకున్నాయి. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మాణం చేయతలపెట్టిన ఫోర్త్ సిటీలో కూడా భూముల ధరలు పెరిగాయి. ఎంతగా అంటే ఇప్పుడు అక్కడ సామాన్యులు, మధ్యతరగతి ప్రజలు కొనుగోలు చేయలేనంతగా పెరిగిపోయాయి. అక్కడకు మెట్రో రైలు ప్రతిపాదనను కూడా ప్రభుత్వం సిద్ధం చేస్తుంది. అది పూర్తయిందంటే అక్కడ కూడా అభివృద్ధిని ఆపడం ఎవరి తరమూ కాదు. ఇటు ధనిక, అటు మధ్యతరగతి ప్రజలకు అనుగుణంగా నివాస భవనాలు రెడీ టూ ఆక్యూపైకి సిద్ధంగా ఉండటంతో హైదరాబాద్ మరో ఏడాదిలో మరో పది లక్షల జనాభా పెరుగుతుందన్న అంచనాలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టాల్సి ఉంటుంది.

# తాటికల గ్రామంలో అమానుషం మహిళను వివస్త్రను చేసి.. జననాంగంలో జీడిరసం పోసిన గ్రామస్తులు

హన్మకొండవివస్త్రను చేసి.. జననాంగంలో జీడిపోసినా ఘటన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని ధర్మసాగర్ మండలం తాటికల గ్రామంలో చోటుచేసుకుంది.హనుమకొండ జిల్లా ధర్మసా గర్ మండలం తాటికాయల గ్రామంలో ఐదు రోజుల కిందట జరిగిన ఓ అమానవీయ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివాహేతర సంబంధం కొనసాగిస్తోందం టూ కొందరు వ్యక్తులు ఓ వివాహితను వివస్త్రను చేసి జననాంగంలో జీడిరసం పోసి విచక్షణారహితంగా దాడి చేశారు. విశ్వసనీయంగా తెలిసిన సమాచారం ప్రకా రం.. తాటికాయల గ్రామానికి చెందిన ఓ యువతిని పదేళ్ల క్రితం ములుగు మండలం బోలోనిపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తికి ఇచ్చి వివాహం చేశారు. వారికి ముగ్గురు పిల్లలు. అయితే సమీప బంధువైన ఓ వివా హీతతో అతను వివాహేతర సంబంధం ఏర్పరుచుకున్నాడు. సుమారు పది రోజులు ఆమెతో కలిసి గ్రామం విడిచి వెళ్లిపోయాడు. దీంతో అతని భార్య స్వగ్రామమైన తాటి కాయలకు వచ్చి తల్లిదండ్రులకు విషయం చెప్పింది. దీంతో వారు ఆ ఇద్దరినీ వెతికి పట్టుకొని ఐదు రోజుల క్రితం తాటికాయల గ్రామానికి తీసుకువచ్చి విచక్షణారహితంగా దాడి చేశారు. ఇద్దరికీ గుండు గీయించారు. ఆ మహిళను ఓ మంచానికి కట్టేసి వివస్త్రను చేసారు. జననాంగంపై జీడి రసం పోశారు. 'తప్పు చేశా ను.. క్షమించండి' అంటూ బాధిత మహిళ వేడుకున్నా వినకుండా దాడి చేశారు. జన నాంగంలోనుంచి తీవ్ర రక్తస్రావమవుతున్నా వదల్లేదు. ఆ తరువాత ఆ ఇద్దరినీ ఏం చేశారో ఇప్పటివరకు ఆచూకీ తెలియడం లేదు. ఈ ఘటన జరిగి ఐదు రోజులు గడుస్తున్నా పోలీసులకు సమాచారం లేదని తెలిసింది. అసలు ఆ ఇద్దరూ ప్రాణాలతో ఉన్నారో, లేదో తెలియని పరిస్థితి నెలకొంది.

# మరో వివాదాన్ని లేపిన రేవంత్

హైదరాబాద్, జూన్ 28,

పేదల ఆకలి తీర్చేందుకు ప్రభుత్వాలు రేషన్ కార్డులపై ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తున్నాయి. గతంలో రూ.2 కిలో బియ్యం ఇవ్వగా, తర్వాత రూ.5 తీసున్నారు. వైఎస్సార్ హయాంలో రూపాయికి కిలో ఇచ్చారు. ప్రస్తుతం మోదీ ప్రభుత్వం ఉచితంగా ఇస్తోంది. ఇక రేషర్ కార్డు లేని పేదల ఆకలి తీర్చేందుకు తమిళనాడులో మాజీ సీఎం జయలలిత అమ్మ క్యాంటీన్లు ప్రారంభించింది. దాని స్ఫూర్తితో ఏపీలో అన్న క్యాంటీన్లు, తెలంగాణలో అన్నపూర్ణ క్యాంటీన్లు ప్రారంభించారు. అయితే ఇప్పుడు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఇందిర క్యాంటీన్లు తెరవడం వివాదానికి తెరతీసింది.తెలంగాణలో అన్నపూర్ణ కేంద్రాలను ఇందిరా క్యాంటీన్లుగా పేరు మార్చడం రాజకీయ చర్చనీయాంశంగా మారింది. ఈ నిర్ణయం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న చర్యగా, తమిళనాడులోని అమ్మ క్యాంటీన్లు, ఆంధ్రప్రదేశ్‌లోని అన్నా క్యాంటీన్ల నమూనాల స్ఫూర్తితో రూపొందింది. అయితే, ఈ పేరు మార్పు తెలంగాణ ఉద్యమ చరిత్రతో ముడిపడిన సున్నితమైన అంశాలను లేవనెత్తి, విమర్శలను రేకెత్తించింది.2014లో కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణలో అన్నపూర్ణ కేంద్రాలను ప్రారంభించింది. ఈ కేంద్రాలు పేదలకు రూ.5కే భోజనం అందించే లక్ష్యంతో రూపొందాయి, హైదరాబాద్‌లో 150కి పైగా కేంద్రాల ద్వారా రోజుకు 40 వేల మందికి ఆహారం అందుతోంది. ఇటీవల, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఈ కేంద్రాలను ఇందిరా క్యాంటీన్లుగా పేరు మార్చడానికి నిర్ణయించింది. అదనంగా, రూ. 5కే బ్రేక్‌ఫాస్ట్‌ను ప్రవేశపెట్టడం, 11 శాశ్వత నిర్మాణాలను పునరుద్ధరించడం, 139 కొత్త స్థానాల్లో క్యాంటీన్ల నిర్మాణం చేపట్టడం వంటి ప్రతిపాదనలు ఆమోదం పొందాయి. పాత అన్నపూర్ణ కేంద్రాలకే ఇందిర క్యాంటీన్లుగా పేరు మార్చాలని నిర్ణయించింది.ఇందిరా క్యాంటీన్ పేరు మార్పు నిర్ణయం తెలంగాణలో తీవ్ర విమర్శలను ఎదుర్కొంటోంది. ఇందిరా గాంధీ, 1969లో తొలిదశ తెలంగాణ ఉద్యమాన్ని, జై ఆంధ్ర ఉద్యమాన్ని అణచివేసిన నాయకురాలిగా చరిత్రలో నమోదైన వ్యక్తి. ఆమె హైదరాబాద్‌ను ఫ్రీ జోన్‌గా ప్రకటించడం ద్వారా తెలంగాణ ఆకాంక్షలకు వ్యతిరేకంగా వ్యవహరించినట్లు విమర్శకులు ఆరోపిస్తున్నారు. ఈ చారిత్రక నేపథ్యం కారణంగా, ఇందిరా పేరును క్యాంటీన్లకు ఉపయోగించడం తెలంగాణ సెంటిమెంట్‌కు వ్యతిరేకమని బీఆర్ఎస్ వంటి విపక్షాలు వాదిస్తున్నాయి.బీఆర్ఎస్ నాయకురాలు కవిత, కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం పేర్లు మార్చడంపై దృష్టి సారిస్తూ, తెలంగాణ సిద్ధాంతాలను నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. అన్నపూర్ణ అనే పేరు దేవతామూర్తిని సూచిస్తూ, పేదలకు ఆహారం అందించే ఉద్దేశానికి ప్రతీకగా ఉందని, ఇందిరా పేరు రాజకీయ కుటుంబాన్ని గుర్తు చేస్తుందని వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు ఇందిరా గాంధీ "గరీబీ హటావ్" నినాదంతో పేదరిక నిర్మూలనకు కృషి చేసిన నాయకురాలిగా ఈ పేరు సముచితమని వాదిస్తున్నారు. క్యాంటీన్ల లక్ష్యం పేదలకు సరసమైన ధరల్లో ఆహారం అందించడమే కాబట్టి, ఇందిరా పేరు ఈ ఉద్దేశానికి తగినదని వారి భావన. అదనంగా, ఈ నిర్ణయం కాంగ్రెస్ పార్టీకి రాజకీయ లబ్ధిని చేకూర్చే ప్రయత్నంగా కనిపిస్తుంది.పేరు మార్పు కంటే, క్యాంటీన్ల నాణ్యత, సౌలభ్యం, విస్తరణపై దృష్టి సారించడం ద్వారా పేదలకు మరింత ప్రయోజనం చేకూరవచ్చు. ఇందిర పేరు చారిత్రక వివాదాలతో ముడిపడి ఉండటం వల్ల, స్థానిక సెంటిమెంట్‌ను గౌరవించే పేరును ఎంచుకోవడం లేదా అన్నపూర్ణ వంటి తటస్థమైన పేరును కొనసాగించడం రాజకీయ వివాదాన్ని తగ్గించవచ్చు. ప్రభుత్వం ఈ క్యాంటీన్ల ద్వారా సేవలను మెరుగుపరచడంపై దృష్టి పెడితే, ప్రజల ఆదరణను పొందే అవకాశం ఉంది.

====================చీచీ

# వనమహోత్సవ కార్యక్రమంలో లక్ష్యాన్ని తప్పనిసరిగా పూర్తి చేయాలి

సిద్దిపేట: జిల్లాలో వనమహోత్సవం కార్యక్రమ ముందస్తు కార్యచరణజిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారుశనివారం సమీకృత జిల్లా కార్యాలయం సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి, గ్రామపంచాయతీ, పంచాయతీ రాజ్ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ నిర్వహించారు.

ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.

వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా వివిధ మండలాలకు ఇచ్చిన లక్ష్యాన్ని తప్పనిసరిగా పూర్తి చేయాలని, ఎన్ ఆర్ ఈ జీ ఎస్ ద్వారా గుర్తించిన వివిధ ప్రాంతాల్లో ఫిట్టింగ్, ప్లాంటింగ్ చేయాలన్నారు. ప్లాంటింగ్ చేయగానే టీజీఎఫ్ఎంఎస్ సైట్ లో అప్లోడ్ చెయ్యాలి. సంరక్షణ బాధ్యతలు తీసుకున్న ఏజెన్సీలు సకాలంలో పర్టిలైజర్, నీటిని అందిస్తే మొక్కలు ఏపుగా పెరిగే ఆస్కారం ఉందని, పెట్టిన ప్రతి మొక్క బ్రతకాలని, అధికారులు తరచూ పర్యవేక్షణ చెయ్యాలని ఆదేశించారు. వేప, రావి, మర్రి, చింత, నేరేడు లాంటి మొక్కలు ఎక్కువ శాతం పెట్టాలని ప్రతి మండలం లో విఐపి ప్లాంటేషన్ కోసం ఏర్పాటు చేసిన ప్రాంతాలలో ఆయా మండల ప్రజాప్రతినిధుల సమక్షంలో కార్యక్రమం చెయ్యాలని తెలిపారు. ఉద్యానవన శాఖలో 1335 ఎకరాల టార్గెట్ కి గాను ఇప్పటి వరకు 428 రైతులు 748 ఎకరాల్లో పలు రకాల తోటల పెంపకం కి ఐడెంటిఫై చేసినట్లు మిగతా టార్గెట్ సైతం ఆగస్టు లోపు పూర్తి చేయాలని తెలిపారు. ఈత, మునగ తోటకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని మామిడి, జామ, సీతాఫలం, నారింజ, కొబ్బరి తోటలు పెట్టాలని ఇదివరకు తోటల పెంపక రైతులతో గ్రామాల్లో సమావేశాలు నిర్వహించి తోటల పెంపకంపై రైతులను ప్రోత్సహించాలని తెలిపారు.

ఎన్ఆర్ఈజీఎస్ కూలీల శాతం పెంచాలని, నిర్మాణం చేపట్టిన సిసి రోడ్లు, డ్రైనేజీలు, అంగన్వాడీ భవనాలు, గ్రామపంచాయతీ భవనాలు ఇంజనీరింగ్ అధికారులు తరచు పర్యవేక్షణ నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో పూర్తయ్యేలా చూడాలని అయినా పనులకు ఎస్టిమేట్ జనరేట్ చేసి ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు.

జిల్లా గ్రామపంచాయతీ శాఖ లో ముఖ్యంగా పన్ను వసూలు, మిషన్ భగీరథ తాగునీటి పైన దృష్టి కేంద్రీకరించాలని తెలిపారు. పన్ను వసూలు వేగవంతం చేయాలని ఆదేశించారూ. మిషన్ భగీరథ ఓవర్ హెడ్ ట్యాంకులు సకాలంలో తప్పనిసరిగా శుభ్రం చేయాలని ఎల్లప్పుడూ నీటి షాంపిల్స్ ని ల్యాబ్ కు పంపించాలని, నీరు శుభ్రంగా ఉంటే ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఎక్కువ శాతం అరికట్టవచ్చని, అప్రమత్తంగా ఉండాలని, బహిరంగ ప్రదేశాలలో చెత్త, డ్రైనేజీలు పొంగడం లాంటిది ఉన్నట్లయితే వెంటనే చర్యలు తీసుకోవాలని, క్రమం తప్పకుండా శానిటేషన్ చేయాలని గ్రామపంచాయతీ అధికారులకు తెలిపారు. గ్రామపంచాయతీ ఎలక్షన్ లకు ముందస్తు ప్రిపరేషన్ లో ఉండాలన్నారు.

అనంతరం స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ- 2025 గోడ పత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

ఈ సమావేశంలో జెడ్పి సీఈవో రమేష్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, డిపిఓ దేవకీదేవి, పంచాయతీ రాజ్ ఈఈ లు శ్రీనివాస్ రెడ్డి, చిరంజీవులు తదితరులు పాల్గొన్నారు

## బీసీ రిజర్వేషన్ల పై సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వాలి

హైదరాబాద్

ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను సుప్రీంకోర్టు ఎంత త్వరగా అమలు చేసిందో బీసీల రిజర్వేషన్లను కూడా అలాగే అమలు చేయాలని బిసి ఇంటలెక్చువల్ ఫారం చైర్మన్ టీ. చిరంజీవులు అన్నారు.

హైదరాబాద్ ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను ఎవరు అడక్కు పోయినా ఒంటెద్దు పోకడగా సుప్రీంకోర్టు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు.

బీసీలు ఎన్నో ఏళ్ల నుంచి ఉద్యమాలను చేస్తూ 52% రిజర్వేషన్లు అమలుపై ఎందుకు ఇంత అలసట వహిస్తున్నారని మండిపడ్డారు.

పాలకవర్గంలో ఆరు శాతం ఉన్నవారికి మొగ్గుచూపితే 52 శాతం ఉన్న బీసీలు ఏమి చేయలేరని అనుకుంటున్నారా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా సుప్రీంకోర్టు తన వైఖరిని మార్చుకొని బీసీ రిజర్వేషన్ల పై తీర్పునివ్వాలని కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున బీసీలు ధర్నాలు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

## జూలై 8 న వైఎస్సార్ అభిమానుల ఆత్మీయ సమ్మేళనం

హైదరాబాద్

దివంగత ముఖ్యమంత్రి, డాక్టర్ వైఎస్. రాజశేఖర్రెడ్డి జయంతి సందర్భంగా వచ్చే నెల 8వ తేదీన వైఎస్సార్ అభిమానులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు వైఎస్సార్సీపీ ఇంటలెక్చువల్ విభాగం అధ్యక్షులు వై. ఈశ్వరప్రసాద్ రెడ్డి తెలిపారు. బంజారాహిల్స్లోని ఎమ్మెల్యే కాలనీ రిక్రియేషన్ సెంటర్లో ఆయన వైఎస్సార్ అభిమానులతో కలిసి జూలై 8న నగరంలో నిర్వహించనున్న వైఎస్సార్ అభిమానుల ఆత్మీయ సమ్మేళనం కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదాపూర్లోని బుట్టా కన్వెన్షన్ సెంటర్లో ఈ ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నామని నగరంలో ఉన్న వైఎస్సార్ అభిమానులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొంటారని ఆయన తెలిపారు. వైఎస్సార్ ఒక యుగ పురుషుడు అని, ప్రతీ పేద గుండె తడిని చూశాడు కాబట్టే మహానేత అయ్యాడని అన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు ఏపీ.రెడ్డి, వైఎస్సార్సీపీ ఇంటలెక్చువల్స్ విభాగం ప్రధాన కార్యదర్శి చొక్కం సంజీవయ్య, పి.ఎస్.కష్ణ మోహన్రెడ్డి, డాక్టర్ బీఎంకే.రెడ్డి, వి సురేష్రెడ్డి, బి. మధుసూదన్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇయ్యాల్టి నుంచి తరాశ్ జ్యూయలరీ ఎగ్జిబిషన్

హైదరాబాద్

జ్యూయలరీ బ్రాండ్ ది హౌస్ ఆఫ్ ఎంబీజే సంస్థ, రాజస్థాన్ పోల్కీ, వజ్రాభరణాలను ప్రదర్శించేందుకు "తరాశ్" పేరుతో ఈ రెండు రోజులు హైదరాబాద్ బంజారాహిల్స్ లోని పార్క్ హయత్ హోటల్లో ఎగ్జిబిషన్ ను నిర్వహించినట్లు తెలిపింది. రాబోయే వివాహ సీజన్ దృష్టిలో ఉంచుకుని, ప్రతి నగనూ ప్రత్యేకమైన డిజైన్తో, అత్యుత్తమ నైపుణ్యంతో, మాణిక్యాలతో తయారు చేయించామని ఎగ్జిబిషన్ నిర్వాహకులు గౌతమ్ సోని, అభిషేక్ సోని మీడియాకు తెలిపారు. తాము హైదరాబాద్లో గత 13 సంవత్సరాలుగా ప్రదర్శన నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

## సకాలంలో సహకార రుణాలు చెల్లించాలి

రాయచోటి,

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో తీసుకున్న రుణాలను రైతులు సకాలంలో చెల్లించాలని కడప డిసిసి బ్యాంక్ డిప్యూటీ రిజిస్టర్, ప్రత్యేక విధుల అధికారి బి. గుర్రప్ప కోరారు. శనివారం సంబేపల్లిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణంలో గుర్రపు ఆధ్వర్యంలో సహకార సంఘం అధికారులు ,సిబ్బంది మొక్కలు నాటారు. స్వచ్ఛ ఆంధ్ర మరియు అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 పురస్కరించుకొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా గుర్రప్ప మాట్లాడుతూ సహకార సంఘాలు రైతుల అభ్యున్నతికి మార్గదర్శకాలుగా నిలవాలని సూచించారు .సహకార సంఘాల పరిసరాలు పరిశుభ్రంగా, పచ్చదనంతో ఉండేలా చూడాల్సిన బాధ్యత సంఘాల అధికారులు, సభ్యులదేనని తెలిపారు. సహకార సంఘాల బలోపేతానికి సంఘ సభ్యులు, రైతులు, అధికారులు కృషి చేయాలని కోరారు. సహకార సంఘాలు రైతుల పరపతిని పెంచే బ్యాంకులని వివరించారు. రైతులు కూడా తీసుకున్న రుణాలను వెంటనే చెల్లించాలని సూచించారు. వాయిదాలు మీరిన బకాయిల పై సెక్షన్ 71 సదస్సు నిర్వహించి 22 కేసులు పరిష్కరించడం జరిగిందని తెలిపారు .ఈ కార్యక్రమంలో కడప డిసిసి బ్యాంక్ చీఫ్ మేనేజర్ పి. చంద్రశేఖర్, మేనేజర్ ఆంజనేయులు సంబేపల్లి సహకార సంఘం సీఈవో సాబ్ జాన్, సూపర్ వైజర్ ప్రదీప్ రెడ్డి, వ్యవసాయ సహకార సిబ్బంది సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కాలేజీలో జాబ్ మేళ పాల్గొన్న ఎమ్మెల్యే ముప్పిడి

కొవ్వూరు కొవ్వూరు లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమంలో కొవ్వూరు నియోజకవర్గం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అయన మాట్లాడుతూ... కొవ్వూరులో సంవత్సరకాలంలో మూడోసారి జాబ్ మేళా నిర్వహిస్తున్నామని, దాదాపు ఇప్పటి వరకు 1200 మంది ఉద్యోగాలు కల్పించామని తెలిపారు.

# అన్నదాత సుఖీభవ కాదు. అన్నదాత దుఃఖీభవ

## సూపర్ సిక్స్ హామీలకు అన్నింటిలో కోతలే

### 43 లక్షల మంది రైతులకు అన్యాయం చేయాలని చూస్తున్నారు

### రాష్ట్రంలో బాబు,జగన్,పవన్ బీజేపీకి తొత్తులే: ఏపీసీసీ ఛీఫ్ షర్మిలా రెడ్డి

కాకినాడ

సూపర్ సిక్స్ సూపర్ ప్లాప్. అన్నదాత సుఖీభవ పథకాన్ని దుఃఖీభవ చేస్తున్నారు. రాష్ట్రంలో 93 లక్షల మందికి పైగా రైతులు ఉన్నారు. అర్హత పేరుతో సగానికి సగం మంది రైతులకు కోత పెట్టారని ఏపీసీసీ ఛీఫ్ షర్మిలా రెడ్డి విమర్శించారు. 47 లక్షల మందికే పథకం వర్తింప జేస్తారట. ఇది 43 లక్షల మంది మిగతా రైతులకు చేస్తున్న అన్యాయం. వడపోత పేరుతో తీవ్ర అన్యాయం జరుగుతుంది. సూపర్ సిక్స్ పథకాలకు కోత పెట్టడం ఏంటి ? హామీలు ఇచ్చే ముందు ఎందుకు కోత పెడతాం అని చెప్పలేదు ? - తల్లికి వందనం పథకం కింద కోతలే. 87 లక్షల మంది విద్యార్థులు ఉంటే..67 లక్షల మందికే ఇచ్చారని అన్నారు.

20 లక్షల మందికి మోసం చేశారు. మహాశక్తి పథకాన్ని మోసం చేశారు. ఎన్నికల ముందు 15 వందలు ఖ4 కింద లింక్ పెడతాం అని ఎందుకు చెప్పలేదు ? ఇంత వరకు మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు కాలేదు. ప్రజల పక్షాన వైకాపా చేసేది నిజమైన ఉద్యమం కాదు. జగన్ కి పనికి వచ్చే ఉద్యమాలు మాత్రమే తీసుకుంటారు . బీజేపీ మీద విమర్శ చేసే ఉద్యమాల జోలికి వెళ్ళరు . బీజేపీ మీద జగన్ ఈగ వాలనీయడు. కాంగ్రెస్ ఒక మహా సముద్రం . పిల్ల కాలువలు అన్ని సముద్రంలో కలవాల్సిందే. కాంగ్రెస్ లో సీనియర్లు ఎవరు కూడా నిరుత్సాహంగా లేరు. ఎటువంటి వర్గ పోరు లేదు. అందరికి కలుపుకొని పని చేస్తున్నాం. ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరిస్తాం. రాష్ట్రానికి బీజేపీ తీవ్ర అన్యాయం చేస్తుంది. విభజన హామీలను విస్మరిస్తుంది. పోలవరం ప్రాజెక్ట్ కు అన్యాయం చేశారు. ఎత్తు తగ్గించి ప్రాజెక్ట్ ను వినాశనం చేస్తున్నారు. ప్రాజెక్ట్ 45 మీటర్ల ఎత్తులో కడితేనే ప్రయోజనం వుంటుందని అన్నారు.

41 మీటర్ల ఎత్తులో కడితే అది ప్రాజెక్ట్ కాదు..బ్యారేజ్ మాత్రమే. ఇంత అన్యాయం జరుగుతున్నా రాష్ట్ర ఎంపీలు పట్టించుకోవడం లేదు. బీజేపీకి బాబు,పవన్,జగన్ గులాం గిరి చేస్తున్నారు. రాజధాని కి నిధులు కేంద్రం ఇవ్వాలి. కానీ అప్పులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. ఇదెక్కడి అన్యాయం ? ఇంత మోసం జరుగుతుంటే కూటమి కట్టి బీజేపీ కి మద్దతు ఇవ్వడం దారుణం. రాష్ట్రానికి ప్రత్యామ్నాయం కాంగ్రెస్ పార్టీ. కాంగ్రెస్ తోనే విభజన హామీలు సాధ్యం. పోలవరం పూర్తి చేయాలి అంటే కాంగ్రెస్ రావాలి . రాజధాని కట్టాలి అంటే కాంగ్రెస్ రావాలి. పార్టీ బలోపేతం కోసమే జిల్లాల పర్యటనలు చేస్తున్నాం. ప్రజల పక్షాన పోరాటాలు ముమ్మరం చేస్తాం. ఈ రాష్ట్రంలో బీజేపీ నీ ఎదిరించే దమ్మున్నది ఒక్క కాంగ్రెస్ కి మాత్రమే. అధికార,ప్రతిపక్షాలు అన్ని బీజేపీ తొత్తులే. ప్రజల గురించి పోరాటం చేసేది రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మాత్రమే నని అన్నారు.

# కడప నగర ఎన్నికలపై కాంగ్రెస్ శ్రేణులు సిద్ధమవ్వాలి

బద్వేలు కడప నగరంలోని 50 వార్డులపై కాంగ్రెస్ పార్టీ విజయాన్ని సాధించి మేయర్ పదవిని కైవసం చేసుకోవాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయజ్యోతి పిలుపునిచ్చారు. శనివారం ఆమె కడపలోని ఇందిరాభవన్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మీడియాను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రస్తుతం ఉన్న కడప నగర వార్డు సభ్యుల పదవీ కాలం 13-03-2026తో ముగియనున్నట్లు తెలిపారు. ఇంకా సుమారు తొమ్మిది నెలల సమయం మాత్రమే మిగిలి ఉంది కనుక కాంగ్రెస్ పార్టీ నేతలంతా ఇప్పటి నుండే నగర ఎన్నికలపై దృష్టి పెట్టాలని సూచించారు. వార్డుల వారీగా సమీక్షలు నిర్వహిస్తూ, పార్టీ బలాన్ని పెంచే చర్యలు తీసుకోవాలని ఆమె అన్నారు. ప్రతి వార్డులో కాంగ్రెస్ విజయాన్ని సాధించి కడప మేయర్ స్థానం కాంగ్రెస్ పార్టీకి దక్కేలా అన్ని శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని ఆమె స్పష్టం చేశారు.

ఆర్ఎస్ఎస్ ముసుగు మళ్ళీ తొలగిపోయింది..

ఆర్.ఎస్.ఎస్. ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హోసబోలె గురువారం ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ సామ్యవాదం(సోషలిస్ట్), లౌకిక వాదం (సెక్యులరిజం) అనే పదాలను తొలగించాలని కోరారు. బిజెపికి రాజ్యాంగం అవసరం లేదని మనుస్మృతి కావాలని విజయజ్యోతి మండిపడ్డారు. సంవిధానం వీరికి అసహనంగా ఉంటుంది, ఎందుకంటే అది సమానత్వం, లౌకికత్వం, న్యాయం గురించి మాట్లాడుతుంది. ఆర్ఎస్ఎస్-బీజేపీకి అవసరం ఉన్నది భారతీయ రాజ్యాంగం కాదు, మనుస్మృతి. వీరు బహుజనులు మరియు పేదల హక్కులను హరించి, వారిని మళ్లీ గులాములుగా మార్చాలనుకుంటున్నారు. సంవిధానం వంటి శక్తివంతమైన ఆయుధాన్ని వారి నుండి తిసుకోవడం వీరి అసలైన అజెండా. ఆర్ఎస్ఎస్ కలలు నిజం కావు ? మేము వారిని ఎప్పటికీ విజయవంతం కాకుండా అడ్డుకుంటాం. ప్రతి దేశభక్తుడు చివరి శ్వాస వరకు రాజ్యాంగాన్ని రక్షించేందుకు పోరాడతాడు.

భారత మాజీ ప్రధాని, గొప్ప రాజకీయ విద్యావేత్త

పి.వి. నరసింహారావు

భారత మాజీ ప్రధాని, గొప్ప రాజకీయ విద్యావేత్త స్వర్గీయ పి.వి. నరసింహారావు జయంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించే కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి హాజరై, పి.వి.గారి చిత్రపటానికి పుష్పాంజలులు అర్పించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ?1991 నుండి1997 వరకు 6 సంవత్సరాల పాటు కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడిగా పార్టీకి సేవ చేశారు. కాంగ్రెస్ పార్టీ తరపున 20 సంవత్సరాలు శాసన సభ్యునిగా ,రాష్ట్ర మంత్రిగా,ముఖ్య మంత్రిగా సేవలందించారు. దక్షిణ భారతదేశం నుండి తొలి భారత ప్రధాని పీవీ. ఆయన ప్రధానిగా ఉన్న సమయంలో తీసుకున్న ఆర్థిక సంస్కరణలు దేశాభివృద్ధికి మలుపు తిప్పినవని, దేశ భద్రత, విదేశాంగ విధానాల్లో తనదైన ముద్ర వేశారని తెలిపారు. పార్టీలో పలు స్థాయిలలో పనిచేసిన నాయకులకు పి.వి.గారి జీవితం ప్రేరణగా నిలవాలని ఆమె పిలుపునిచ్చారు.

డిసిసి ఉపాధ్యక్షులు సిరాజుద్దీన్, కదిరి ప్రసాద్ గౌడ్, మైనార్టీ జిల్లా అధ్యక్షులు రహమతుల్లా ఖాన్, మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ నీలం, రఫీ ఖాన్ స్టేట్ మైనార్టీ ప్రధాన కార్యదర్శి, సుశీల్ కుమార్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మామిళ్ళ బాబు ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు, ముబారక్, కడప నగర మైనార్టీ అధ్యక్షులు, శీలం గంగయ్య, సద్దాం, సిద్దిక్, సయ్యద్ షామీర్ హుస్సేన్, యూసుఫ్, హమీద్, కరిముల్లా ఫజులుల్లా, పాలెం హరిప్రసాద్, పాలగిరి శివ, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

==============================

## వరాహ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న మంత్రి పార్థసారథి

విశాఖపట్నం

గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్నారు. ఆయనకు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సింగం రాధా, సహాయ కార్య నిర్వహణ అధికారులు ఆనందకుమార్, రమణమూర్తి, ఆలయ ప్రధాన అర్చకులు, వేద పండితులు నాదస్వర వేదమంత్రా ల నడుమ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ముందుగా మంత్రి స్వామివారి కప్ప స్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు. తదుపరి నాదస్వరలతో వేదమంత్రాల నడుమ బేడా మండపం ప్రదక్షిణ చేసి స్వామివారి అంతరాలయ దర్శనం చేసుకున్నారు. అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం తీసుకున్నారు. ఆలయ సహాయ కార్య నిర్వహణ అధికారి ఆనంద్ కుమార్ మంత్రికి స్వామివారి చిత్రపటాన్ని బహూకరించి, ప్రసాదం అందజేశారు.

## ఆ పేరు మారిస్తే అందోళన కు దిగుతాం మాజీ మంత్రి తలసాని

హైదరాబాద్

హైదరాబాద్ జంట నగరాలకు ఎంతో మంది వస్తుంటారు. అలాంటి వారికి కడుపునిండా అన్నం పెట్టాలని అన్నపూర్ణ క్యాంటీన్ ల పథకం కేసీఆర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశామని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.అన్నపూర్ణ పేరు మార్చాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. పేరు మార్చాలని ఉదేశ్యం ఉంటే జీహెచ్ఎంసి కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసి మెజార్టీ సభ్యుల ఆమోదం మేరకు నిర్ణయం తీసుకోవాలి. కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ప్రజలకు ఇచ్చింది. 6 గ్యారెంటీలకు నచ్చిన పేరు పెట్టుకోండి..మాకు అభ్యంతరం లేదు. అన్నపూర్ణ పేరు మార్పు మంచి పద్దతి కాదు. ఆరోగ్య శ్రీ తెచ్చిన రాజశేఖర్ రెడ్డి పేరే మేము కొనసాగించడం జరిగింది. అన్నపూర్ణ అనగానే అమ్మవారు గుర్తు వస్తారని అన్నారు.అన్నపూర్ణ పేరు మార్చాలని ప్రభుత్వానికి ఉద్దేశ్యం ఉంటే కౌన్సిల్ సమావేశంలో చర్చ పెట్టి, ఓటింగ్ పెట్టాలని మేము డిమాండ్ చేస్తున్నాం. ఈరోజు పిజేఆర్ ఫ్లై ఓవర్ ఓపెన్ చేస్తున్నారు.. మరి అది కట్టింది ఎవరు. తిమ్మిని బొమ్మిని చేయడం కాంగ్రెస్ పార్టీకి అలవాటే. పేరు మార్పు వెనక్కి తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని అన్నారు.

## వైకాపావి అసత్య ప్రచారాలు

తిరుపతి

వైసిపి నాయకులు మాపై అసత్య ప్రచారాలు చేస్తూ తమ ఉనికిని కాపాడుకోవాలని ప్రయత్నంలో అభాస పాలవుతున్నారని తిరుపతి నగర డిప్యూటీ మేయర్ మునికృష్ణ విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు.తిరుపతిలో శుక్రవారం జరిగిన వైసిపి సభలో పెద్దిరామచంద్రారెడ్డి మరియు కరుణాకర్ రెడ్డి టిడిపి పార్టీ పై దుష్ప్రచారంశ్రీ చేస్తూ సీఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను నెరవేర్చ లేదంటూ టిడిపి పార్టీ పై ఆరోపణల చేశారని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలు అమలులో ఉన్న వైసిపి నాయకులు గ్రహించలేదా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కార్యకర్తలకు ఎల్లవేళలా వైకాపా అండ

రాయచోటి ,కార్యకర్తలు ,నాయకులకు వైఎస్ఆర్ సిపి ఎల్లవేళలా తోడుంటుందని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి అన్నారు.బెయిల్ పై విడుదల అయిన లక్కిరెడ్డిపల్లె ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డిని లక్కిరెడ్డిపల్లె లోని ఆయన నివాసంలో మాజీ ఎంఎల్ఏ మోహన్ రెడ్డి తో కలసి శ్రీకాంత్ రెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ సిపి కార్యకర్తలు, నాయకులు ఎదుర్కొంటున్న ఏ కష్ట నష్టాలలోనూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వారికి ఎల్లవేళలా తోడుంటుందన్నారు.సమస్యలు ఎదురైనప్పుడు పరిష్కారమే లక్ష్యంగా ,ఒక కుటుంభంలాగా ఒకరికొకరం తోడుగా నిలుద్దామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి గడికోట ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపిపి జల్లా సుదర్శన్ రెడ్డి, వైఎస్ఆర్ సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుల నాగభూషన్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.టపాసులు సంఘటన కేసులో లక్కిరెడ్డిపల్లి లో అక్రమంగా నమోదయిన 19 మంది వైఎస్ఆర్ సిపి నేతలకు శుక్రవారం విజయవాడ హైకోర్టు తో పాటు లక్కిరెడ్డిపల్లి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు బెయిల్ మంజూరు చేసింది.కేసులో రిమాండ్ లో వున్న అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు, లక్కిరెడ్డిపల్లి వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి గారితో పాటు మరో వ్యక్తి మండ్ల సుబ్బరాయుడు కి లక్కిరెడ్డిపల్లె జూనియర్ సివిల్ జడ్జి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. వీరితోపాటు కేసులో ఉన్న వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి గారికి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి హిందూపురం పార్లమెంట్ పరిశీలకులు మాజీ ఎమ్మెల్యే రెడ్డప్ప గారి రమేష్ కుమార్ రెడ్డి గారి తో పాటు 15 మందికి శుక్రవారం విజయవాడ హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది.అక్రమ కేసుల్లో భాగంగా ప్రభుత్వం అడ్డగోలుగా పోలీసులను వాడుకుని ఎటువంటి నోటీసులు ఇవ్వకుండానే ఎంపీపీ సుదర్శన్ రెడ్డి నీ అరెస్ట్ చేయడం తో కోర్ట్ బెయిల్ మంజూరు చేయడంతో ప్రజాక్షేత్రంలో న్యాయమే గెలిచిందని పలువురు వైఎస్సార్ సీపీ శ్రేణులు ఆనందం వ్యక్తం చేశారు.ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో ప్రజలు బుద్ధి చెబుతారని,తప్పుడు కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేయాలనుకోవడం వారి చేతగానితనంగా అభివర్ణించారు.

# మందమర్రి యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పివి నరసింహారావు జయంతి వేడుకలు



మందమర్రి, జూన్ 28 (భారత శక్తి): మందమర్రిలో కార్మిక,గనుల శాఖ మంత్రివర్యులు చెన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి వేడుకలు మందమర్రి మార్కెట్ సంజయ్ గాంధీ విగ్రహం వద్ద శనివారం ఘనంగా నిర్వహించడం జరిగింది.మొదట యూత్ కాంగ్రెస్ నాయకులు మాజీ ప్రధాని పీవీ నరసింహారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించడం జరిగింది.

యూత్ కాంగ్రెస్ నాయకులు చెన్నూరు నియోజక యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ నేరటి వెంకటేష్,రాయబారపు కిరణ్,చిప్పకుర్తి శశిధర్ మాట్లాడుతూ పీవీ నరసింహారావు భారతరత్న అవార్డు గ్రహీత, తొలి తెలుగు ప్రధాని తెలంగాణ నుండి కూడా మొట్టమొదటి ప్రధాని మంత్రి అని బహుభాషా కోవిదుడు అని కొనియాడారు.

ఆ మహనీయుని కి ఇదే ఘన నివాళి అని తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు రమేష్,చోటు,సూరజ్ కిరణ్,సతీష్,బాచి,చింటూ,శంకర్, రాజ్ కుమార్,రాజేష్,రాజు పాల్గొన్నారు.

# రైతులకు నష్టం వాటిల్లకుండా పరిహారం అందేలా చూడాలి: జిల్లా జేసీ అధితి సింగ్



కడప, జూన్ 28(భారత శక్తి): జాతీయ రహదారుల విస్తరణ కోసం చేపట్టిన భూసేకరణలో భాగంగా.. ఉద్యాన పంటలు, వృక్షాలు కోల్పోతున్న రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా పరిహారం అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా జేసీ అధితి సింగ్ సంబందిత అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారుల విస్తరణ కోసం చేపట్టిన భూ సేకరణలో ఉద్యాన పంటలు / చెట్లు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం అంచనా ప్రక్రియపై.. శనివారం కడప కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి సంబందిత అధికారులు, ఆయా డివిజన్ల ఆర్డీవోలు, తహశీలర్లతో జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని జేసీ అదితి సింగ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సమీక్షకు ఎస్డీసి, ఎన్ హెచ్ పీడి వెంకటపతి, జమ్మలమడుగు, పులివెందుల ఆర్డీవోలు సాయిశ్రీ, చిన్నయ్య సంబందిత రీజియన్ల ఎన్ హెచ్ఏఐ, ఎన్ హెచ్ పీడిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ.. బెంగుళూరు-కడప-విజయవాడ జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి భూసేకరణ చేపట్టడం జరుగుతోందన్నారు. అందుకు సంబంధించి జిల్లా పరిధిలో ప్రభుత్వ, ప్రయివేటు, అటవీ శాఖకు చెందిన పలు భూములను కొనుగోలు చేసి.. భూములు కోల్పోయినవారికి పరిహారం కూడా ఇవ్వడం జరుగుతోందన్నారు. అందులో భాగంగా.. చేపడుతున్న భూసేకరణ ప్రక్రియలో జమ్మలమడుగు, వి.ఎన్. పల్లె మండలాల్లో ఉద్యాన పంటలు కోల్పోతున్న రైతులకు ఎలాంటి నష్టం రాకుండా.. భూసేకరణ చట్టంలోని సంబందింత ప్రామాణికాలను పక్కాగా పాటిస్తూ.. పరిహారం అంచనాలను నివేదించాలన్నారు. వృక్షాల వయస్సు, చెట్ల పెంపకానికి ఎరువులు, ఫర్టిలైజర్స్ ఇతర నిర్వహణకు సంబంధించి ఇప్పటివరకు రైతులు వెచ్చించిన వ్యయం తదితర అంశాలను ఉద్యాన వన శాఖ అధికారులు ఖచ్చితంగా, పారదర్శకంగా వ్యాల్యూయేషన్ చేయాలన్నారు. వేగవంతం చేయడం జరుగుతోందన్నారు. కాగా.. ఇంకా ఇంకనూ పెండింగ్ లోవున్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో.. ఎన్ హెచ్ఏఐ పీడి అశోక్ కుమార్, ఆర్%డ%బి నేషనల్ హైవే ఈఈ విజయ్ భాస్కర్ రెడ్డి, ఎన్ హెచ్ ప్రాజెక్టుల ప్రనిధులు, ఫారెస్ట్, భూసేకరణ, రెవెన్యూ, ఉద్యాన, వ్యవసాయ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా పేదలకు ఆర్థిక తోడ్పాటు

## - సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ దయాకర్ రెడ్డి



ఖమ్మం ప్రతినిది (భారత శక్తి న్యూస్ ), జూన్ 28:గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన నిర్వాహకం కారణంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదని అయినప్పటికీ వాటిని సరిచేసుకుంటూ ఇందిరమ్మ ప్రభుత్వం పేదలకు ఆర్థిక తోడ్పాటు అందిస్తుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి అన్నారు. ఖమ్మం, కూసుమంచిలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయాల్లో ఖమ్మం రూరల్, ఏదులాపురం మున్సిపాలిటీ, తిరుమలాయపాలెం, కూసుమంచి మండలాలకు చెందిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ శనివారం జరిగింది. ఖమ్మం క్యాంపు కార్యాలయంలో జరిగిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన దయాకర్ రెడ్డి మాట్లాడుతూ .... రాష్ట్ర ఖజానాలో సరిపడా నిధులు లేకపోయినా అనేక ఇబ్బందులు పడుతూనే ప్రజా సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని, భవిష్యత్తులోనూ అమలు చేస్తుందని తెలిపారు. మంత్రి పొంగులేటి హయంలో పాలేరు నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకువెళ్తుందని పేర్కొన్నారు. అందులో భాగంగానే తాజాగా తిరుమలాయపాలెం మండలానికి మంత్రి చొరవతో నూతన ఐటీఐ కళాశాల (ఏటీసీ సెంటర్) మంజూరైందని వెల్లడించారు. ఏదులాపురం మున్సిపాలిటీ, ఖమ్మం రూరల్ మండలానికి చెందిన 72మంది లబ్ధిదారులకు రూ. 21.53లక్షలు, తిరుమలాయపాలెం మండలానికి చెందిన 70మంది లబ్ధిదారులకు రూ. 24.46లక్షలు, కూసుమంచి మండలానికి చెందిన 79మంది లబ్ధిదారులకు రూ.25.02లక్షలు విలువైన చెక్కుల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమాల్లో ఆయా మండలాలకు చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# క్లినికల్ శిక్షణ కొరకు జూలై 11లోగా దరఖాస్తు చేసుకోవాలి: జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవిబాబు

ఖమ్మం ప్రతినిది (భారత శక్తి న్యూస్ ), జూన్ 28:ఇంటర్మీడియట్ ఎం.పీ.హెచ్.డబ్ల్యూ. (ఫిమేల్ ) ఒకేషనల్ కోర్సులో మార్చి 2020 నుండి ఉత్తీర్ణులైన వారికి ఖమ్మం జిల్లాలోని ఏరియా ఆసుపత్రులు తిరుమలాయపాలెం, సత్తుపల్లి, మధిర నందు ఒక సంవత్సరం క్లినికల్ శిక్షణ అందించనున్నట్లు, శిక్షణకు ఎంపికైన వారు వెయ్యి రూపాయలు ఆసుపత్రి పేరునా డి.డి. రూపంలో చెల్లించాలని, గతంలో దరఖాస్తు చేసుకోని, ఎంపిక కాని వారు కూడా తాజాగా దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కె. రవి బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల వారు తమ బయోడేటా ఫారంతో పది రూపాయల పోస్టల్ స్టాంప్ అతికించిన స్వంత చిరునామా కవర్, సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలను జతపరిచి కలెక్టరేట్ లోని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయంలో జూలై 11 లోగా అందజేయాలని రవిబాబు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కాలానుగుణ వ్యాధుల నిర్మూలనకు ముందస్తు చర్యలు తీసుకోవాలి: అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్.



భారత శక్తి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో, జూన్ 28: నిర్మల్ జిల్లాలో వర్షాకాలంలో వ్యాపించే కాలానుగుణ వ్యాధుల నియంత్రణకు వైద్యశాఖ పటిష్ట చర్యలు చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లోని తన ఛాంబర్లో జిల్లా వైద్యాధికారులతో సమావేశం నిర్వహించిన ఆయన, కాలానుగుణ వ్యాధుల నివారణ, టిబి వ్యాధి నిర్మూలన తదితర అంశాలపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, వర్షాకాలంలో వ్యాధులు విస్తరించే ప్రమాదం ఉన్నందున ముందుగానే ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో సరిపడినన్ని వ్యాధి నిర్ధారణ కిట్లు, ఔషధాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. టిబి వ్యాధిని నిర్మూలించేందుకు టిబి ముక్త భారత్ కార్యక్రమం పరిధిలో అధికారులు పూర్తిస్థాయిలో కృషి చేయాలని ఆదేశించారు. టిబి బాధితులకు సమయానికి వైద్య సేవలు అందించి, వారిని ఆరోగ్యవంతులుగా మార్చాల్సిన బాధ్యత వైద్యాధికారులదేనని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి డా. రాజేందర్, డి.సి.ఎచ్ డా. సురేష్, వైద్య శాఖ అధికారులు రవీందర్, రాజా రమేష్, ఆశిష్ రెడ్డి, బోజా రెడ్డి. డాక్టర్ జాదవ్ విజయానంద్. తదితరులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

# జిల్లాలో శృతి మించుతున్న పంచాయతీ సెక్రటరీల వ్యవహారం

## -ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న ఇరువురు సస్పెండ్..?

## -అవినీతి, అక్రమాలకు వంత పాడుతున్న కార్యదర్శులు

## -చట్టాలను, నిబంధనలను తుంగలో తొక్కుతున్న వైనం

## -సిబ్బందిని వెనకేసుకొస్తున్న ఆ శాఖ ఉన్నతాధికారి



భారత శక్తి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో, జూన్ 28: నిర్మల్ జిల్లా ఉద్యోగులుగా చట్టాలు, నిబంధనలకు లోబడి పని చేయాల్సిన కొందరు అధికారులు, సిబ్బంది తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ కాసులకు కక్కుర్తి పడి అవినీతి, అక్రమాలకు పాల్పడుతూ ప్రభుత్వ ఆశయాలకు చెడ్డ పేరు తీసుకొస్తున్నారు. మొన్ననే దస్తురాబాద్ మండలంలోని ఓ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఏసీబీ వలన చిక్కి సస్పెండ్ అయ్యాడు. ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు ఒత్తిడి తెస్తున్నారంటూ బుకాయిస్తూ తమ చర్యలను సమర్థించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ప్రతి నెలా ప్రజలు చెల్లించే పన్నులతో లక్షలాది రూపాయలు వేతనాల రూపంలో తీసుకుంటూనే అడ్డగోలు సంపాదనకు తెరలేపుతున్నారు. అక్కడక్కడ పట్టుబడిన సంఘాలు, యూనియన్ల పేరుతో హడావుడి చేస్తూ పై స్థాయిలో పలుకుబడి ఉపయోగించి చేసిన తప్పును కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇటీవల జిల్లా కేంద్రం కాలనీలో పని చేసిన ఇరువురు సెక్రటరీలను ఇంటి నంబర్లు కేటాయింపు, ఇతర అక్రమాలకు పాల్పడినట్లు గుర్తించిన జిల్లా ఉన్నతాధికారి సస్పెండ్ చేసినట్లు సమాచారం. అయితే ఈ వ్యవహారాన్ని బయటికి పొక్కకుండా ఆ శాఖ ఉన్నతాధికారి ఒకరు గుట్టుగా ఉంచే ప్రయత్నం చేస్తున్నారు. మరొక అధికారి కేవలం నోటీసులు మాత్రమే ఇచ్చినట్లు బుకాయిస్తున్నారు. ఇలా సిబ్బంది తప్పులను కప్పి పుచ్చుతూ పై నుంచి కింది స్థాయి వరకు వాటాలు చేతులు మారుతున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల దస్తురాబాద్ మండలం గోడిసెర్యాల గ్రామ పంచాయతీ సెక్రెటరీ శివకృష్ణ ఏసీబీకి చిక్కారు. ఏకంగా రూ.12 వేలు లంచం తీసుకుంటుండగా పట్టివేత ఖానాపూర్. రాష్ట్రంలో అవినీతి నిరోధక శాఖ జరుపుతున్న దాడుల్లో అధికారులు వరుసగా పట్టుబడుతున్నారు. తాజాగా నిర్మల్ జిల్లా దాస్తురాబాద్ మండలం గోడిసెర్యాల గ్రామ పంచాయతీ సెక్రెటరీ శివకృష్ణ ఏసీబీకి చిక్కారు. వాటర్ ప్లాంట్ నిర్మాణానికి అనుమతి కోసం రాజేశం అనే వ్యక్తి దరఖాస్తు చేసుకున్నాడు. దీనికి గాను పంచాయతీ కార్యదర్శి రూ. 12వేలు అంచం అడిగాడు. దీంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. అధికారులు పక్కా ప్లాన్తో బాధితుడి నుంచి శివకృష్ణ రూ.12 వేలు తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు. అనంతరం పంచాయతీ సెక్రెటరీని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. కోర్టుకు తరలిస్తామని ఏసీబీ డీఎస్పీ మధు తెలిపారు. ప్రభుత్వం పేరు బదలాయింపులు నిలుపుదల చేసినప్పటికీ కార్యదర్శిగా విధులు నిర్వహించిన ఇందిర ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి మ్యుటేషన్ నిర్వహించారు. పైగా ఏజెన్సీ ప్రాంతంలో ఇటువంటి చర్యలకు పాల్పడటం సెక్రటరీల దూక సడుకు అద్దం పడుతోంది. ప్రస్తుత కొందరు సెక్రటరీలు కేవలం ఆఫ్లైన్లోనే రికార్డు చేశామని బుకాయిస్తుండటం గమనార్హం. అయితే ఆన్లైన్లో కాని, ఆఫ్లైన్లో కాని నమోదు చేయడం చట్ట రీత్యా నేరమైనప్పటికీ ఈ విషయం ఉన్నతాధికారులకు తెలిసినా పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ వ్యవహారంలో పెద్ద ఎత్తున ముడుపులు ముట్టినట్లు స్థానికంగా చర్చ జరుగుతోంది.



# సిపిఐ 25 వ కడప జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని వాల్ పోస్టర్లు విడుదల




పోరుమామిళ్ల, భారత శక్తి ప్రతినిధి, జూన్ 28:భారతదేశంలో ఆనాటి స్వాతంత్ర ఉద్యమం నుండి ఈనాటి వరకు 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని పేద బడుగు బలహీన వర్గాల కోసం , విద్యార్థి యువజన విద్యార్థి యువజన శ్రామిక ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తున్న పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అని సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, సిపిఐ మండల కార్యదర్శి రవికుమార్, లు ఆటోలకు ఫ్లెక్సీ పోస్టర్లు అంటించి జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం ప్రాజెక్టుల సాధన కోసం పోరాటానికి జిల్లా మహాసభలో బద్వేల్ పట్టణంలో వేదిక కానున్నాయి ఈ మహాసభలకు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య, ఓబులేసు, జగదీష్, శివారెడ్డి, జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు ,కౌన్సిల్ సభ్యులు పార్టీ సభ్యులు, కార్మిక,కర్షక, పేద బడుగు బలహీన వర్గాల కు చెందిన ప్రజలు జిల్లా వ్యాప్తంగా నలుమూల నుంచి అధిక సంఖ్యలో బద్వేల్ పట్టణంలో జరుగు భారీ ర్యాలీ,బహిరంగ సభకు రావాలని కోరుమామిళ్ల మండల సమితిగా వాల్ పోస్టర్లు విడుదల చేశారు..ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి కేశవ, చెన్నయ్య, కలసపాడు మండల కార్యదర్శి సునీల్, ఆటో నాయకులు చంద్ర, జయన్న, మౌలాలి తదితరులు పాల్గొన్నారు

# పసిడి ఈటీఎఫ్‌లలో పెట్టుబడులు పెడతాం

హైదరాబాద్: బంగారంపై పెట్టుబడులు పెట్టిన వారికి గత 12 నెలల వ్యవధిలో 30% ప్రతిఫలం లభించింది. ఇలాంటి పెట్టుబడి పథకాన్ని తామూ అవకాశంగా మలచుకునేందుకు బీమా సంస్థలూ ప్రయత్నిస్తున్నాయి. యూనిట్ ఆధారిత బీమా పాలసీల(యులిప్)కు సంబంధించిన పెట్టుబడులను, పసిడి ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ (గోల్డ్ ఈటీఎఫ్)కు కేటాయించేందుకు అనుమతివ్వాలని భారతీయ బీమా నియంత్రణ, అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఐఆర్డీఏఐ)ను అనేక బీమా సంస్థలు కోరుతున్నాయి. స్టాక్ మార్కెట్ హెచ్చుతగ్గుల మధ్య పోర్ట్‌ఫోలియోను వైవిధ్యంగా నిర్మించేందుకు, ఆర్థిక అనిశ్చితుల నుంచి కాపాడేందుకు పసిడిపెట్టుబడులు తోడ్పడతాయని భావిస్తున్నారు. 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ.లక్ష సమీపాన ఉన్న క్రమంలో ఈ పరిణామం ప్రాముఖ్యత సంతరించుకుంటోంది.

ప్రతిఫలాలు ఇలా

గోల్డ్ ఈటీఎఫ్‌లు గత అయిదేళ్లలో సగటు వార్షిక ప్రతిఫలం 14% అందించాయి. లిక్విడ్ ఫండ్లు, బ్యాంకు ఫిక్స్‌డ్ డిపాజిట్లు 5-8% రాబడినిచ్చాయి. ఈ నేపథ్యంలో గోల్డ్ ఈటీఎఫ్‌లు పెట్టుబడిదారులకు ఆకర్షణీయ ఎంపికగా మారాయి. ఈ ఫండ్లలో మదుపు చేస్తే బంగారాన్ని భౌతికంగా నిల్వ చేసేందుకు ఖర్చు పెట్టాల్సిన అవసరం ఉండదు. స్టాక్ ఎక్స్ఛేంజీల్లో ట్రేడ్ అవుతుంటాయి కాబట్టి విక్రయానికి సౌలభ్యం, పారదర్శకత ఉంటుంది. ఒక గోల్డ్ ఈటీఎఫ్ యూనిట్ 1 గ్రాము మేలిమి బంగారానికి సమానం. మదుపరులు తమ పోర్ట్‌ఫోలియో వైవిధ్యం కోసం గోల్డ్ ఈటీఎఫ్‌లను ఎంచుకోవడం ఇటీవల సాధారణమైంది.

హెచ్చుతగ్గులున్నప్పటికీ..

కేంద్ర బ్యాంకుల కొనుగోళ్లు, భౌగోళిక-రాజకీయ అనిశ్చితుల వల్ల బంగారం ధరలు గతేడాది కాలంలో 30% వరకు పెరిగాయి. అయితే ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు తగ్గడంతో, అంతర్జాతీయంగా ఈక్విటీ మార్కెట్లు పుంజుకుంటున్నాయి

# మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలి : జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, జూన్ 28: పాఠశాలల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలను సందర్శించి పాఠశాలలో తరగతి గదులను పరిశీలించి పదవ తరగతి విద్యార్థులకు కాసేపు గణితం బోధించారు. విద్యార్థులచే బోర్డు మీద లెక్కలు చేయించారు. పదవ తరగతి పరీక్షలలో 100% ఉత్తీర్ణత సాధించేలా ప్రతి విద్యార్థి ప్రత్యేక దృష్టి సాధించి కష్టపడి చదవాలని సూచించారు. పాఠశాల మైదానం పరిశీలించి శారీరకంగా మానసికంగా, ఆరోగ్యంగా ఎదిగేందుకు చదువుతోపాటు ప్రతి విద్యార్థి క్రీడలలో తప్పక పాల్గొనాలని సూచించారు. ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది హాజరు రిజిస్టర్ ను పరిశీలించి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధులకు హాజరుకావాలని సూచించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలని, అలాగే సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా పాఠశాల పరిసర ప్రాంతాలను, టాయిలెట్స్ కూడా శుభ్రంగా ఉంచాలని తెలిపారు. అలాగే పాఠశాలలోని అందరి విద్యా ర్థులు స్కూల్ యూనిఫామ్ ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో



జిల్లా కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి రాజు తదితరులు పాల్గొన్నారు.

# మరణించిన బిఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి 2,లక్షల ప్రమాద బీమా చెక్కును అందజేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, జూన్ 28: బిఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు కార్యకర్తల కొరకు ( ఎల్ ఐ సి ) ప్రమాదబీమా పాలసీ కట్టడం ద్వారా ప్రమాదంలో మరణించిన వర్ని మండలం జాకోరా గ్రామంలో ప్రమాదవశత్తు మరణించిన బిఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి 2,లక్షల ప్రమాద బీమా చెక్కును ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ బాద్యులు మాజీ మంత్రి బాల్కొండ శాసనసభ్యులు వేముల ప్రశాంత్ రెడ్డి అదేశాల మేరకు చెక్కు ఇవ్వడం జరిగింది.

పార్టీ ఎల్లప్పుడూ మీ కుటుంబానికి అండగా ఉంటుందని ధైర్యాన్ని కల్పించిన అనంతరం కీ.శే ఏందుగుల దత్తు బార్య ఏందుగుల లక్ష్మి కి, బిఆర్ఎస్ పార్టీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎం కె. ముజిబోద్దిన్, చెక్కు అందజేసారు. ఈ కార్యక్తమంలో బాన్సువాడ మునిసిపల్ వైస్ చైర్మన్ జుబేర్,వర్ని మాజీ కో ఆప్షన్ సభ్యులు ఏజాజ్, కామారెడ్డి మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు హాఫీజ్ బెగ్. గెరిగంటి లక్ష్మినారాయణ, జాకోరా గ్రామ అధ్యక్షులు గైని లక్మన్, నాయకులు,ఆసీఫ్,జీషన్, ఫహీమ్, ఆనంద్ గౌడ్, ప్రవీణ్ యాదవ్, ఉస్మాన్, మధు, మహేందర్ రెడ్డి, సాయితేజ, సతీష్,సంతోష్, జాకోరా గ్రామ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# సగిలేరు గురుకుల పాఠశాలను తరలించడం, బహుజన విద్యార్థులను చదువుకు దూరం చేయడం సరి కాదు

### - బహుజన్ సమాజ్ పార్టీ కడప జిల్లా అధ్యక్షులు సగిలి గుర్రప్ప డిమాండ్




కడప, భారత శక్తి ప్రతినిధి, జూన్ 28: బద్వేల్ నియోజకవర్గం లోని సగిలెరు గురుకుల పాఠశాలను బ్రహ్మంగారిమఠం మండలంలోని తోట్లపల్లి గ్రామం సమీపంలో మహా గురుకుల పాఠశాలకు తరలించడం చాలా దారుణమని, సగిలేరు చుట్టూ ప్రక్కల 4,5 మండలాల విద్యార్థులు ఆ గురుకుల పాఠశాల మీద ఆధారపడి ఉన్నాయి, విద్యార్థులు అక్కడికి వెళ్లడం ద్వారా ఇబ్బంది పడుతారు అని,కావున వెంటనే యధావిధిగా సగిలేరు గురుకుల పాఠశాలను నిర్వహించాలని బహుజన్ సమాజ్ పార్టీ గా డిమాండ్ చేస్తున్నాం, కడప నగరం బిఎస్పీ జిల్లా కార్యాలయం నందు విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ కడప జిల్లా అధ్యక్షులు సగిలి గుర్రప్ప మాట్లాడుతూ బద్వేల్ నియోజకవర్గం లోని పోరుమామిళ్ల మండలం సగిలేరు గురుకుల పాఠశాల దాదాపు కొన్ని ఏళ్ల నుంచి ఎంతోమంది విద్యార్థులు అక్కడ చదువుకొని ఉన్న స్థాయికి చేరుకున్నారు, పోరుమామిళ్ల,కలసపాడు శ్రీ అవధూత కాశినాయన %దీ%,కోడూరు మండలాలు చుట్టుపక్కల అనేక గ్రామ ప్రజలు విద్యార్థులకు నగిలేరు గురుకులం పాఠశాల ఉపయోగపడుతుంది,కానీ ఇప్పుడు బ్రహ్మంగారిమఠంలోని తోట్లపల్లి గ్రామం సమీపంలో ఉన్న మహా గురుకుల పాఠశాలకు తరలించడం చాలా దారుణం, మఠం అంబేద్కర్ గురుకుల పాఠశాల (రెసిడెన్షియల్) లో కొత్త అడ్మిషన్ విద్యార్థులు 200 మంది పాత అడ్మిషన్ విద్యార్థులు 300 మంది ఉన్నారు,వారిని సగిలేరు గురుకుల పాఠశాల విద్యార్థులు కలుపుకొని 660 మందినీ ఇప్పుడు దాదాపు 900 పైబడి విద్యార్థులకు ఉండే మహా గురుకుల పాఠశాలకు తరలించడం జరుగుతుంది, కానీ అక్కడ ఉన్న విద్యార్థులకు హాస్టల్ వసతులు ఉన్నప్పటికీ విద్యకు అవసరమయ్యే మౌలిక వసతులు 900 మంది విద్యార్థులకు అక్కడ లేని పరిస్థితి కనపడుతుంది, 14 క్లాసు రూల్స్ 20 బాత్రూంలు ఉన్నాయి, పూర్తిస్థాయిలో విద్యార్థులు అక్కడ చేరినప్పటికీ క్లాస్ రూమ్స్ బాత్రూం వంటి వసతులు లేక ఇబ్బంది పడుతారు, కావున సగిలేరు విద్యార్థులను అక్కడ వెళ్ళటం వల్ల విద్యార్థులు విద్యకు దూరం అయ్యే అవకాశాలు చాలా ఉన్నాయి, కావున సగిలేరు గురుకులం పాఠశాలను వెంటనే యధావిధిగా పాఠశాలను కొనసాగించాలని, జిల్లా కలెక్టర్ గారు జిల్లా ఉన్నత విద్యా శాఖ అధికారులను వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం, లేని పక్షంలో పెద్ద ఎత్తున బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేయడానికి సంసిద్ధంగా ఉంటామని %దీూ% గా డిమాండ్ చేస్తున్నాం, ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జిలు డి ఎస్ జయరాం బాలచంద్ర జిల్లా ప్రధాన కార్యదర్శి బేబీ పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులాన్ని సగిలేరులోనే కొనసాగించాలి : ప్రజా సంఘాల ఐక్య వేదిక డిమాండ్.

కడప,భారత శక్తి ప్రతినిధి, జూన్ 28:కడప జిల్లా బి కోడూరు మండలం లో వై యస్ ఆర్ కడప జిల్లా , బద్వేలు నియోజక వర్గం, బి కోడూరు మండలంలోని సగిలేరు డ్యామ్ వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం గత ముప్పై సంవత్సరాలకు పైగా యెంతో మంది విద్యార్థులను ఉద్యోగులుగా, అధికారులుగా తీర్చిదిద్దిన గొప్ప గురుకుల విద్యా సంస్థ. ప్రస్తుతం ఆ విధ్యా సంస్థను ఎటువంటి సమస్యలు లేకపోయినా అక్కడి నుండి తరలించి మైదుకూరు నియోజకవర్గం బ్రహ్మంగారిమఠం లోని మహా గురుకులంలో కలిపివేయాలని ప్రభుత్వం వారు నిర్ణయించినట్లు తెలుస్తుంది అయితే ఎప్పుడు గత 30 సంవత్సరాలుగా ఎటువంటి సమస్యలు లేని సగిలేరు పాఠశాలను అనేక సమస్యలతో ఉన్న బ్రహ్మంగారిమఠం మహా గురుకులంలో కలపడం సరైన నిర్ణయం కాదని ప్రభుత్వం మరియు వైఎస్ఆర్ కడప జిల్లా కలెక్టర్ గారు అలాగే గురుకులాల ప్రిన్సిపల్ సెక్రటరీ గారు సగిలేరు వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను బ్రహ్మంగారిమఠం పాఠశాలలో కలిపే నిర్ణయంపై మరో మరోమారు పునరాలోచించి బద్వేల్ నియోజకవర్గంలోని పేద బడుగు బలహీన వర్గాలకు విద్యను దూరం చేయకుండా యధావిధిగా సగిలేరులోనే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను మరియు కళాశాలను కొనసాగించాలని పోరుమామిళ్లలోని ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ యంబడి ఈశ్వర్ మరియు వివిధ ప్రజాసంఘాల నాయకులు నేడు అంబేద్కర్ భవనంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి సమస్య యొక్క మూలాలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని నిర్ణయించారు.

గత 30 సంవత్సరాలుగా కూలిపోని సగిలేరు గురుకుల పాఠశాల భవనాలు నేడు భూమి బాగాలేదని పాఠశాల భవనాలు కూలిపోతాయని కారణాలు చూపిస్తూ ఇక్కడి నుంచి కళాశాలను తరలించే ప్రక్రియపై ఆలోచించి విద్యార్థులు తల్లిదండ్రులు ప్రజాసంఘాల అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకొని యధావిధిగా సగిలేరు గురుకులాన్ని సగిలేరులోనే కొనసాగించాలని ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బద్వేల్ నియోజకవర్గంలో ఉన్న ఏకైక బాలుర గురుకులాన్ని పరిరక్షించుకోవడానికి పార్టీలకతీతంగా సంఘాల కతీతంగా అందరూ తమ వంతుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు త్వరలోనే సమస్య పరిష్కార నిమిత్తం నియోజకవర్గ అధికార ప్రతిపక్ష పార్టీల నేతలకు జిల్లా కలెక్టర్ గారికి అలాగే విద్యాశాఖ మంత్రి గారికి ముఖ్యమంత్రి గారికి ఈ విషయమ్పై వినతి పత్రాలు సమర్పించే కార్యక్రమం చేస్తామన్నారు. సగిలేరు గురుకులాన్ని



పరిరక్షించుకోవడమే బద్వేలు నియోజకవర్గ ప్రజల ఆత్మ గౌరవమని వారు తెలిపారు. విద్యార్థుల భద్రత విద్య రవాణా అనుకూలంగా ఉన్న సగిలేరు గురుకులాన్ని యధావిధిగా సెగిలేరులోనే కొనసాగించడం ద్వారా పేద విద్యార్థులకు విద్యను మరింత చేరువ చేసినట్లు ఉంటుందని ఈ సందర్భంగా వారు ప్రభుత్వం ఆ నిర్ణయాన్ని పునరాలోచిస్తు%శీ%దని భావిస్తున్నామని తెలుపుతూ ఒకవేళ అలాగే ముందుకు వెళితే ప్రజా ఉద్యమాన్ని నిర్మిస్తామని వారు ముక్తకంఠంతో తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ గా యంబడి ఈశ్వర్ ను, కో కన్వీనర్లుగా ముత్యాల ప్రసాదరావు, భైరవ ప్రసాద్, సిపిఎం.రవికుమార్, మండల కార్యదర్శి.పిడుగు మస్తాన్, సిపిఐ.గుడిమే సునీల్ కుమార్ , కలసపాడు మండల కార్యదర్శి ఓ. యోహాన్ ఎర్రబల్లి ప్రసాద్, బి కోడూరు మండల కార్యదర్శి.వీరయ్య , నారి పోగు మనోజ్ లను, గౌరవ సలహాదారులుగా బండి ఓబులేసును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల సంఘం నాయకులు ముత్యాల ప్రసాదరావు వైఎస్ఆర్ కడప జిల్లా పార్లమెంటరీ నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు బండి ఓబులేసు సిపిఐ నాయకులు రవికుమార్, పిడుగు మస్తాన్ సిపిఎం నాయకులు భైరవ ప్రసాద్, దళిత వేదిక రాష్ట్ర నాయకులు వద్దెపోగు యోహాన్, ఎంఆర్పిఎస్ నాయకులు మనోజ్, సింగరయ్య, మాల మహానాడు నాయకులు కిరణ్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వీరయ్య కలసపాడు మండలం సిపిఐ నాయకులు గుడిమే సునీల్ కుమార్ బి కోడూరు మండల సిపిఐ నాయకులు ప్రసాద్ ఎన్జీవో సంఘం నాయకులు దాసరి పల్లె పౌలు కాశినాయన మండలం ఎమ్మార్పిఎస్ కార్యకర్తలు కందుల.కుమార్, వరి కుంట్ల భాస్కర్, వరికుంట్ల రాజశేఖర్ సీనియర్ జర్నలిస్ట్, విజయ్ మాల మహానాడు కార్యకర్తలు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఎమ్మార్వో పవన్ చంద్రకు వినతిపత్రం.

భారత శక్తి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో, జూన్ 28: నిర్మల్ జిల్లా బాసర మండలంలో ఆధార్ కేంద్రం లేకపోవడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారని మండల తాసిల్దార్.పవన్ చంద్ర కు వినతి పత్రాన్ని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోర్వ శ్యామ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూచిన్నారులకు కొత్తగా ఆధార్కార్డు దరఖాస్తు చేయాలన్నా,కొత్త పెళ్లి చేసుకుని వచ్చినవారి చిరునామా మార్పుతో పాటు,ఆధార్కార్డులో తప్పొప్పుల సవరణకు నిజామాబాద్ జిల్లాలోని నవీపేట,రేంజర్ ఇతర మండలాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని. తీరా అక్కడకి వెళ్లాక ఇంటర్నెట్,ఇతర సాంకేతిక సమస్యలతో పనులు జరగడం లేదని పేర్కొన్నారు, అక్కడి పట్టణ ప్రజలతో పాటు,ఇతర మండలాల ప్రజలు కూడా రావడంతో రద్దీ ఉండడంతో పాటు దూర ప్రయాణం వల్ల డబ్బులు వృధా అవుతున్నాయని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు




చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, నాగరాజు ,వాజిద్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి: పి. ప్రావీణ్య జిల్లా కలెక్టర్

సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, జూన్ 28:జిల్లాలో తాగునీటి సమస్యలు లేకుండా , అన్ని ఆవాస ప్రాంతాలకు తాగునీరు సరఫరా అయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం లో జిల్లాలోని మంజీరా బ్యారేజీ, సింగూర్ ప్రాజెక్టు నుండి హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ కు సరఫరా అవుతున్న తాగునీటి వివరాలను, మంజీరా బ్యారేజ్ పరిస్థితి , నారింజ వాగు , సింగూర్ పరివాహక ప్రాంతం, వివరాలు, నూతనంగా చేపట్టిన చెరువుల కుంటల నిర్మాణం పనుల పురోగతి , తాగునీటి సరఫరాల పై నీటిపారుదల శాఖ, మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్, మున్సిపల్. అధికారులతో జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య , సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం బ్యారేజీల నీటిమట్టాలు ఎంత ఉన్నాయి, నీటి సరఫరా కొనసాగే పరిస్థితి , మిషన్ భగీరథ ,నీరు సరఫరా అంశాలపై క్షుణ్ణంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య, అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. జిల్లాలోని అన్ని ఆవాస ప్రాంతాలకు మిషన్ భగీరథ ,నీరు సరఫరా అయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలోని జరాసంఘం, న్యాల్కల్ మండలాలలో అసంపూర్తిగా ఉన్న మిషన్ భగీరథ పనులు వెంటనే పూర్తి అయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాలోని అన్ని గురుకుల సంక్షేమ పాఠశాలలో వసతి గృహాలు అంగన్వాడీ కేంద్రాలకు తాగునీరు సరఫరాయి



మంచినీటి కనెక్షన్లు ఏర్పాటు చేయాలని మిషన్ భగీరథ, ఆర్డబ్ల్యూఎస్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వర్షాకాలాన్ని దృష్టి లో పెట్టుకొని లీకేజీలకు అవసరమైన మరమత్తు పనులు వెంటనే చేపట్టాలని అధికారులకు సూచించారు. అన్ని రకాల చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలోని ప్రజలకు అన్ని ఆవాస ప్రాంతాలకు మిషన్ భగీరథ కుళాయిల ద్వారా నాణ్యమైన తాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ,మిషన్ భగీరథ డి ఈ రఘువీర్, ,ఏ ఏ పాషా , ఈ ఈ పబ్లిక్ హెల్త్ కృష్ణ మోహన్, నీటిపారుదల శాఖ అధికారులు, మున్సిపల్ ఇంజనీర్ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రైతులకు కావాల్సినన్ని విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉన్నాయి: జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### -ఈ-పాస్ మిషన్ ద్వారానే ఎరువుల అమ్మకాలు

### -తెలంగాణ ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిది (భారత శక్తి న్యూస్ ), జూన్ 28:రైతులకు వ్యవసాయానికి కావాల్సినన్ని విత్తనాలు, ఎరువులు జిల్లాలో అందుబాటులో ఉన్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టర్ సత్తుపల్లి లోని తెలంగాణ ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని శనివారం తనిఖీ చేశారు. ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలో విత్తనాలు, ఎరువులు, మందుల లభ్యతను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఏ ఏ విత్తనాలు ఎక్కువగా అమ్ముడవుతున్నది, రైతులు అడిగే రకాలు అందుబాటులో ఉంచుతుంది అడిగి తెలుసుకున్నారు. ఎరువులు ఈ-పాస్ మిషన్ ద్వారానే అమ్మకాలు జరగాలని, మాన్యువల్ గా అంగీకరించేది లేదని కలెక్టర్ అన్నారు. ఈ-పాస్ మిషన్ పనితీరును పరిశీలించారు. విక్రయాల రిజిస్టర్లు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం సన్నాలకు బోనస్ ఇస్తుండడంతో, రైతులు వరిపై మొగ్గు చూపుతున్నారని, అధిక లాభాలున్న హార్టికల్చర్ పట్ల రైతులను ప్రోత్సహించాలన్నారు. పామాయిల్ పంట చాలా లాభదాయకమని, అంతర పంటలుగా



ఇతర పంటలను సాగు చేయవచ్చని అన్నారు. డ్రోన్ తో ఎరువుల, క్రిమీ సంహారకాల పిచికారీ తో ఖర్చు, సమయం ఆదా అవుతుందని అన్నారు. వ్యవసాయ అధికారులు, వారి వారి లక్ష్యం మేరకు విత్తన, ఎరువుల విక్రయ కేంద్రాల తనిఖీలు చేపట్టాలన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు వి. శ్రీనివాస రెడ్డి, సత్తుపల్లి మండల వ్యవసాయ అధికారి వై. శ్రీనివాసరావు, అధికారులు, తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజలకు విశ్వాసం కల్పించాలి: జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

## -వైద్య శాఖ ప్రజలకు సేవా దృక్పథంతో పని చేయాలి

## -సత్తుపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





ఖమ్మం ప్రతినిది (భారత శక్తి న్యూస్ ), జూన్ 28:ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజలలో విశ్వాసం కల్పించాలని, ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల వైద్య శాఖ సేవా దృక్పథంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ప్రభుత్వం పేదల వైద్యానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్, సత్తుపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని శనివారం తనిఖీ చేశారు. ఆస్పత్రి అంతా కలియతిరిగి, స్కానింగ్ గది, జనరల్ ఓపి, డ్రెస్సింగ్ రూం, ఇంజక్షన్ రూం, ఎక్స్ రే రూం, డెంటల్ విభాగం, ఫార్మసీ, డయాలసిస్ వార్డులను లను పరిశీలించారు. ఏఎన్సి రిజిస్ట్రేషన్, ఎన్సిడి సర్వే గురించి వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అందిస్తున్న సేవలు గురించి అడిగి, సాధారణ ప్రసవాలు ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. పిల్లల వైద్యులు ఉన్నారా, ఏ ఏ విభాగాల వైద్యుల అవసరం ఉన్నది అడిగి తెలుసుకున్నారు. స్కానింగ్, ఎక్స్ రే విభాగంలో టెక్నీషియన్ లు ఉన్నది, ఇంకా ఏమేం అవసరాలు ఉన్నది ఆడిగారు. నాల్గవ తరగతి సిబ్బంది సరిపోను ఉన్నట్లు, క్రొత్త భవనానికి తగ్గట్లు పారిశుధ్యానికి మరింత సిబ్బంది నియమించుకోవచ్చన్నారు. పారా మెడికల్ సిబ్బంది వివరాలు అడిగారు. అందుబాటులో ఉన్న మందులు, ప్రజలకు అందిస్తున్న సేవల గురించి ఆరా తీశారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ అందుబాటులో ఉంటూ, మెరుగైన వైద్య సేవలు అందించాలని, మందుల నిల్వలు సరిపడా ఉండే విధంగా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రిలో రోగులకు అందుబాటులో ఉండాలని తెలుపుతూ, ఆసుపత్రిలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. జనరల్ ఓపి ఆన్ లైన్ లో జరుగుతుందా, మాన్యువల్ గా జరుగుతుందా అని అడిగగా, రెండు విధాలుగా జరుగుతున్నట్లు వైద్యాధికారులు సమాధానం ఇచ్చారు. ఆన్ లైన్ ఓపి నమోదు ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. డయాలసిస్ విభాగం ద్వారా ప్రతి రోజు 20 మందికి డయాలసిస్ చేపడుతున్నట్లు, ఏరియా ఆసుపత్రి పరిధిలో 41 మంది రోగులు డయాలసిస్ కొరకు నమోదైనట్లు, వీరే రిపీటెడ్ గా వస్తున్నట్లు తెలిపారు. వ్యాధి వచ్చాక కాక, రాకుండా నియంత్రణ చర్యలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని, ఆహారం, జీవన శైలి పై చైతన్యం తేవాలని కలెక్టర్ అన్నారు. పెయిన్ కిల్లర్ల వాడకం తగ్గించాలని, మెడికల్ షాపులు పెయిన్ కిల్లర్ల అమ్మకంపై నియంత్రణ చేయాలని అన్నారు. ఏరియా ఆసుపత్రికి కావాల్సిన పరికరాలు అందజేస్తామని, కాంట్రాక్టు రెన్యూవల్ కు చర్యలు చేపడతామని, ఆసుపత్రిలో జనరల్ సర్జన్ నియామకానికి, అన్ని విధాలా సహాయ సహకారాలు అందించడానికి కృషి చేస్తామని కలెక్టర్ అన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలని, వ్యక్తిగత, పరిసరాల శుభ్రతపై చైతన్యం కలిగించాలని కలెక్టర్ అన్నారు. మందుల కొరత లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వైద్యాధికారులు, సిబ్బంది విధులు సక్రమంగా నిర్వర్తించాలని అన్నారు.అంతకుముందు కలెక్టర్, రూ. 34 కోట్లతో నిర్మిస్తున్న ఆసుపత్రి నూతన భవనాన్ని క్షుణంగా పరిశీలించారు. కొత్త భవనంతో ప్రజలకు మరిన్ని వైద్య సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని, చిన్న చిన్న పనులు ఉంటే వెంటనే పూర్తి చేయాలన్నారు. రూ. 25 కోట్లతో నిర్మాణంలో ఉన్న నర్సింగ్ కళాశాల నూతన భవన పనులను కలెక్టర్ పరిశీలించారు. పనుల్లో వేగం పెంచి, త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.కలెక్టర్ తనిఖీల సందర్భంగా డిసిహెచ్ఓ డా. రాజశేఖర్, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వర రావు, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు, వైద్యాధికారులు, అధికారులు, తదితరులు ఉన్నారు.

# పాఠశాల అభివృద్ధిలో రవీంద్రబాబు సేవలుప్రశంసనీయం: రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదాపీర్



పోరుమామిళ్ల, భారత శక్తి ప్రతినిధి, జూన్ 28:రెడ్డికొట్టాలప్రాథమికోన్నత పాఠశాల అభివృద్ధికి రవీంద్రబాబు చేసినసేవలు ప్రశంసనీయమని రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదా పీర్, ప్రధానోపాధ్యాయులు వాకా చంద్రశేఖర్ అన్నారు. 2017 నుండి 8 సంవత్సరాల పాటు రెడ్డికొట్టాల ప్రాథమికోన్నత పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయుని గాను, ప్రధానోపాధ్యాయునిగాను రవీంద్రబాబు పనిచేసి పాఠశాలను అభివృద్ధి బాటలో పయనింప చేశారన్నారు. ఇటీవల వంకమర్రి పాఠశాలకు బదిలీపై వెళ్లిన సందర్భంగా శనివారం సాయంత్రం రెడ్డి కొట్టాల ఉన్నత పాఠశాలలో రవీంద్రబాబును ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన సభలో చంద్రశేఖర్, దాదా పీర్ మాట్లాడుతూ రెడ్డి కొట్టాల ప్రాథమికోన్నత పాఠశాలను మోడల్ ప్రైమరీ, ఉన్నత పాఠశాలగా అప్గ్రేట్ చేయడంలో రవీంద్ర బాబు కీలక పాత్ర పోషించారని కొనియాడారు. అటు ఉపాధ్యాయుల ఇటు గ్రామస్తుల సహకారం తీసుకుని పాఠశాలను అభివృద్ధి బాటలో నడిపారన్నారు. ఉన్నత పాఠశాల గా మారిన తర్వాత మరో ఏడాది ఆయన ఇదే పాఠశాలలలో కొనసాగి ఉంటే బాగుండేదని వారు అభిప్రాయప డ్డారు. ప్రస్తుతం పాఠశాలలో అన్ని వసతులతో పాటు తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండటం వలన తల్లిదండ్రులు తమ బిడ్డలను రెడ్డి కొట్టాల ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం రవీంద్రబాబును శాలువా, పూలమాల, బహుమతులతో ఘనంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు సన్మానం చేశారు. తనకు సన్మానం చేసినందుకు రవీంద్రబాబు కృతజ్ఞతలు తెలియజేస్తూ పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం అందజేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఖదీర్ బాష, సురేష్ కుమార్, మహేష్ కుమార్, వెంకటసుబ్బయ్య, దేవరాజు, శ్రీలత, విజయలక్ష్మి, సావిత్రి, పరిమళ జ్యోతి రాధిక, స్థానికులు కొండయ్య, బాలకృష్ణ, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# షీ టీమ్స్ సైబర్ నేరాలపై అవగాహనా : షీ టీమ్స్ ఎస్. ఐ.విద్యాసాగర్



ఉమ్మడి వరంగల్ బ్యూరో(భారత శక్తి)జూన్28: షీ టీమ్స్, సైబర్ నేరాల పై అవగాహన సదస్సువరంగల్ కమీషనరేట్ సి పి ఆదేశాల మేరకు షీ టీమ్స్ ఎస్. ఐ.విద్యాసాగర్ పట్టణం లోని కాకతియ ఫీజియో థెరఫీ కాలేజీ లో షీ టీమ్స్ డ్రగ్స్, సైబర్ నేరాలపైన షీ టీమ్స్ విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం శనివారం ఏర్పాటు చేయడం జరిగినది.షీ టీమ్స్ ఎస్. ఐ.విద్యాసాగర్ మాట్లాడుతూ షీ టీమ్స్ సైబర్ నేరాలపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి స్కూల్, కాలేజీలలో చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్ ను సద్వినియో గం చేసుకోవాలి. సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా, ఎటిఎం కార్డ్ వివరాలు,ఓటీపీ వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై 1930టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాల ని అన్నారు. అలాగేవే ధింపులపై100కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. ఎవరైనా ఆకతాయిలు ఆడపిల్లలను, మహిళ లను వేధింపులకు గురి చేస్తే వరంగల్ షీ టీం ఫోన్ నెంబర్ 8712685142 కి సమాచారం ఇవ్వండి మీయొక్క వివరా లు గోప్యంగా ఉంచబడతాయి అని తెలిపారు. వ్యక్తిగత సమాచారం బ్యాంకు వివరాలు ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డీపీ లుగా పెట్టుకో వద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దు ట్రాఫిక్ రూల్స్ నుఅతిక్రమించొద్దు అని అన్నారు.యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారుపుట్టిన తేదీలను,ఫోన్ నెంబర్లను పాస్వర్డ్ గా పెట్టుకోవద్దు అని సూచించారు. సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైనపాస్వర్డ్లు పెట్టుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం నందు కాకతియ ఫీజియో థెరఫీ కళాశాల సిబ్బంది షీ టీమ్స్ ఎస్. ఐ.విద్యాసాగర్, హెడ్ కానిస్టేబుల్ సూర్యనారాయణ, మహిళా కానిస్టేబుల్ పూర్ణ, కళాశాల డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రీతీ శ్రీ, లెక్చరర్స్, 300 సభ్యులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మహాన్యూస్ ఛానల్ పై దాడి అమానుష చర్య

## దాడి వెనుక ఎంతపెద్దవారున్నా చర్యలు తప్పవని హెచ్చరిక: మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఖమ్మం ప్రతినిది (భారత శక్తి న్యూస్ ), జూన్ 28: మహాన్యూస్ ఛానల్ కార్యాలయంపై బిఆర్ ఎస్ మూకల దాడిని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్రంగా ఖండించారు. ఇది అమానుష చర్య అని పేర్కొన్నారు. మీడియా సంస్థల కార్యాలయాలపై ఈ రకంగా భౌతిక దాడులకు పాల్పడడం, విధ్వంసం సృష్టించడం దారుణమని ఇది పత్రికా స్వేచ్ఛపై దాడి అని శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి పక్షాన ప్రభుత్వం తరపున ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రకటించారు. సంస్థలు, వ్యవస్థలపై పెయిడ్ ఆర్టిస్ట్ లతో ఈ విధంగా దాడులు చేయించడం ప్రజాస్వామ్యంలో సరైనదికాదని స్పష్టం చేశారు.. పార్టీ పరంగా ఛానల్స్ నిర్వహిస్తూ పెయిడ్ ఆర్టిస్ట్ లతో ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా పత్రికా స్వేచ్ఛను దుర్వినియోగపరుస్తూ ప్రభుత్వంపై ఇష్టమొచ్చిన రీతిలో బురద జల్లుతున్నారని అన్నారు. ఏదైతే నిజాన్ని నిర్భయంగా అధికార పక్షమనో, ప్రతిపక్షమనో తేడా లేకుండా ధైర్యంగా న్యూస్ ప్రచారం చేస్తున్న ఎలక్ట్రానిక్ మీడియా గాని ధైర్యంగా న్యూస్ ప్రచురిస్తున్న ప్రింట్ మీడియాకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిగారి నేతృత్వంలో ప్రజాప్రభుత్వం అండగా ఉంటూ పూర్తి రక్షణ కల్పిస్తామని హామీ ఇచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇలాంటి దాడులకు చోటులేదని అన్నారు. న్యూస్ ఛానల్ కార్యాలయంపై దాడికి పాల్పడి హత్యాయత్నానికి ప్రయత్నించిన వారి వెనుక ఎంతటి ఎంత పెద్దవారున్నా వదిలిపెట్టేదిలేదని దోషులపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇలాంటి దాడులను అరాచకాలను సహించేదిలేదన్నారు.

# ప్రవేట్ పాఠశాలలా, కళాశాలల ఫీజుల దోపిడిని అరికట్టండి:జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్

ఖమ్మం ప్రతినిది (భారత శక్తి న్యూస్ ), జూన్ 28:ఖమ్మం పట్టణం లోని ప్రెవేట్ పాఠశాలలు, కళాశాలల ఫీజుల దోపిడిని అరికట్టాలి అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ ఆ సంఘం ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణామాచారి తో కలిసి ఖమ్మం సబ్ కలెక్టర్ కి వినతి పత్రన్ని అందించారు. అనంతరం శ్రీనివాస్ మీడియా మాట్లాడుతూ ఖమ్మం పట్టణం లో విద్య వ్యాపారం విచ్చలవిడిగా జరుగుతుంది అనీ పీజు నియంత్రణ లేకుండా పోయింది అన్ని ప్రభుత్వ నిబంధనలను తుంగలోకి తొక్కి ఇష్ట రాజ్యంగా చేస్తున్నారని అయన అన్నారు. ప్రభుత్వ నిబంధనలను పాటించక పొగ ఒక్క క్యాంపస్ కి పర్మిషన్ తీసుకొని 4నుంచి 5 క్యాంపస్ లు నడుపుతున్న అధికారులు పటించుపోవటం బాధాకరం అన్ని శ్రీనివాస్ తెలిపారు. అంతేకాకుండా ప్రెవేట్ పాఠశాల లు నర్సరీ విద్యార్థికి 70నుంచి 80 వేలు పీజులు వసూలు చేస్తున్నారు. బుక్స్ అని డ్రెస్స్ అనీ అధిక మొత్తంలో పీజులు వసూలు చేస్తున్నారు. అనీ ఇంతకీ నిబంధనలు అనీ పాటిస్తున్నారా అంటే అది లేదు ఫైరుఇంజన్ కూడా తిరగనటువంటి ఇరుకు అయిన బిల్డింగ్ లను అద్దె కి తీసుకొని పిల్లలను హింసకు గురి చేస్తున్నారు. ఫిటినెస్ లేని బస్సులు, అర్హత లేని ఉపాధ్యాయులు అస్తవేస్తమైన హాస్టల్ సౌకర్యలతో పిల్లలు ఇబ్బంది పడుతుంటే వారి తల్లి తండ్రులు అనేక మంది మాకు పిర్యాదు చేశారు. ఇదే విషయాన్ని సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకు పోయామని అధికారులకు కొంత సమయాన్ని ఇచ్చిన తర్వాత సమస్య పరిష్కారం కాకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమంలో దిగుతాం అనీ శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యాక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగనబోయిన పుల్లారావు, ఖమ్మం నగర అధ్యక్షులు గద్దె వెంకటరామయ్య ప్రధాన కార్యదర్శి కేతనబోయిన నాగయ్య మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు నలమాస సుగుణ కల్లూరు మండల ప్రధాన కార్యదర్శి మోడేపల్లి వెంకటాచారి, మండల నాయకులు ఎనుముల రాము యాదవ్, బయ్యారపు నరేంద్ర, లాయర్ చారి తదితరులు పాల్గొన్నారు.



# తత్కాల్ రూల్స్, ఆధార్- పాన్ లింక్.. జులై నుంచి రాబోయే మార్పులివే

కొత్త క్యాలెండర్ సంవత్సరం ప్రారంభంలోనో.. ఆర్థిక సంవత్సరం మొదలైనప్పుడో సామాన్యులను ప్రభావితం చేసే ఆర్థిక మార్పులు ఎక్కువగా ఉండడం సహజం. కానీ, ఈసారి జులైలో అనేక మార్పులు రాబోతున్నాయి. అందులో చాలా వరకు మనపై నేరుగా ప్రభావం చూపేవే. తత్కాల్ రూల్స్, ఆధార్-పాన్, క్రెడిట్ కార్డులకు సంబంధించినవి ఈ జాబితాలో ఉన్నాయి. అవేంటో చూసేయండి..



**పాన్‌కు ఆధార్ తప్పనిసరి**

పాన్ తీసుకోవాలంటే ఇకపై ఆధార్ తప్పనిసరి. జులై 1 నుంచి పాన్ కోసం ఆధార్ నంబర్, ఆధార్ వెరిఫికేషన్‌ను సీబీడీటీ తప్పనిసరి చేసింది. ప్రస్తుతం ఏదైనా గుర్తింపు కార్డు, జనన ధ్రువీకరణ పత్రం ఉంటే పాన్ జారీ చేస్తున్నారు. ఇకపై పాన్ తీసుకోవాలంటే ఆధార్ వివరాలు ఇవ్వాల్సిందే. ఇప్పటికే తీసుకున్న వారికి పాన్-ఆధార్ అనుసంధానం తప్పనిసరి చేసిన సంగతి తెలిసిందే.

**తత్కాల్ రూల్స్**

ఆధార్ అథంటికేషన్ పూర్తి చేసుకున్న వారికే జులై 1 నుంచి రైల్వే తత్కాల్ టికెట్లు బుక్ చేసుకొనే వెసులుబాటును కేంద్రం కల్పిస్తోంది. టికెట్ల బుకింగ్‌లో అక్రమాలు అరికట్టడమే లక్ష్యంగా ఈ నిబంధనను తీసుకొచ్చింది. జులై 15 నుంచి బుకింగ్ సమయంలో ఆధార్ ఓటీపీని కూడా ఎంటర్ చేయాల్సి ఉంటుంది.

**ఏజెంట్లకు అరగంట తర్వాతే**

తత్కాల్ టికెట్ల విషయంలో ఇంకో మార్పు కూడా రైల్వే శాఖ తీసుకొచ్చింది. రైల్వే అధీకృత ఏజెంట్లు తత్కాల్ బుకింగ్ ప్రారంభమైన 30 నిమిషాల తర్వాతే టికెట్లు బుక్ చేసే అవకాశం ఇచ్చింది. అంటే ఏసీకి ఉదయం 10.30, నాన్-ఏసీకైతే 11.30 గంటల తర్వాత మాత్రమే టికెట్లు బుక్ చేసుకోగలరు. జులై 15 నుంచి ఈ నిబంధన అమల్లోకి రానుంది.

**టికెట్ల ధర పెంపు**

టికెట్ ధరలను కూడా రైల్వే శాఖ సవరించింది. పెరిగిన ధరలు జులై 1 నుంచే అమల్లోకి రానున్నాయి. మెయిల్/ ఎక్స్‌ప్రెస్ రైళ్లలో నాన్ ఏసీ ప్రయాణానికి కిలోమీటరుకు ఒక పైసా, ఏసీ తరగతులకు 2 పైసలు చొప్పున ధరలు పెంచింది. 500 కిలోమీటర్లు దాటాక సెకండ్ క్లాస్ ప్రయాణానికి కిలోమీటరుకు ఒక పైసా వర్తిస్తుంది.

**క్రెడిట్ కార్డు రూల్స్**

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ క్రెడిట్ కార్డు నిబంధనల్లో మార్పులు చేసింది. జులై 1 నుంచి ఇవి అమల్లోకి వస్తున్నాయి. రూ.10వేలు పైబడి వాలెట్ లోడింగ్, రూ.50వేలు పైబడిన యుటిలిటీ పేమెంట్లు, రూ.10 వేలు దాటిన గేమింగ్ ట్రాన్సాక్షన్లపై ఇకపై 1 శాతం ఫీజు వర్తిస్తుంది. అన్ని రెంటల్ పేమెంట్లు, థర్డ్ పార్టీ అప్లికేషన్ల ద్వారా చేసే ఎడ్యుకేషన్ పేమెంట్లపైనా 1 శాతం ఫీజు వర్తింపజేస్తున్నట్లు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ వెల్లడించింది. ఆన్‌లైన్ గేమింగ్ లావాదేవీలపై రివార్డులను పూర్తిగా తొలగించింది.

**జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్ కార్ల ధరలు పెంపు**

జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్ కార్ల ధరలు జులై 1 నుంచి పెరగనున్నాయి. ముడిపదార్థాల వ్యయాలు పెరగడంతో 1.5% వరకు ధరలు పెంచనున్నట్లు జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా తెలిపింది. కామెట్ నుంచి గ్లోస్టర్ వరకూ వివిధ మోడళ్లను ఎంజీ మోటార్స్ విక్రయిస్తోంది.

**ఐటీఆర్ డెడ్‌లైన్**

వాస్తవానికి జూన్, జులై నెలలు వస్తే ఐటీఆర్ ఫైల్ చేయడానికి పన్ను చెల్లింపుదారులు పోటీపడుతుంటారు. ఈ సారి ఆ సందడి కరవైంది.

# 'గౌతమ్ గంభీర్ కోచ్ పదవికి ఎసరు': మాజీ క్రికెటర్



టీమ్ఇండియా ( తన ఇంగ్లాండ్ పర్యటనను పరాజయంతో ప్రారంభించింది. రెండు ఇన్నింగ్స్‌ల్లో 800కు పైగా పరుగులు చేసి మంచి స్థితిలోనే టీమ్ఇండియా కనిపించింది. పైగా భారత బ్యాటర్ల నుంచి అయిదు సెంచరీలూ నమోదయ్యాయి. అయినప్పటికీ భారత జట్టు.. ఇంగ్లాండ్ చేతిలో ఓటమిపాలైంది. దీంతో టీమ్ఇండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌పై ( తీవ్రమైన ఒత్తిడి పెరిగింది. భారత జట్టు ఆడిన చివరి తొమ్మిది టెస్ట్ మ్యాచ్‌ల్లో ఏకంగా ఏడింట్లో ఓటమి పాలైంది.

'టీమ్ఇండియా హెడ్‌కోచ్ గౌతమ్ గంభీర్ మీద ప్రస్తుతం చాలా ఒత్తిడి ఉంది. అది అంతకంతకూ పెరుగుతోంది కూడా. అతడి ఆధ్వర్యంలో టీమ్ఇండియా బంగ్లాదేశ్ మీద రెండు, ఆస్ట్రేలియాపై ఒక టెస్ట్ మ్యాచ్ గెలిచింది. అదే సమయంలో న్యూజిలాండ్ మీద మూడు, ఆసీస్ మీద మూడు, ప్రస్తుత సిరీస్‌లో ఇంగ్లాండ్‌పై ఒక మ్యాచ్ ఓడిపోయింది' అని టీమ్ఇండియా మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా తన యూట్యూబ్ ఛానల్‌లో విశ్లేషించాడు. అలాగే గౌతమ్ గంభీర్ ప్రధాన కోచ్ పదవి కూడా ప్రమాదంలో ఉందని అతడు అన్నాడు.

'ప్రస్తుత ఇంగ్లాండ్ టూర్‌లో ఒకవేళ టీమ్ఇండియాకు అనుకూల ఫలితాలు రాకుంటే గౌతమ్ గంభీర్ ప్రధాన కోచ్ పదవిని సైతం కోల్పోయే ప్రమాదం ఉంది. జట్టు యాజమాన్యం కోరినట్లు సెలక్టర్లు ఆటగాళ్లను ఎంపిక చేశారు. అడిగిన ప్లేయర్లనే జట్టులోకి చేర్చారు. ఇక ఇప్పుడు సిరీస్‌లో ఫలితాలు అనుకూలంగా రాకుంటే మాత్రం.. ఇబ్బంది తప్పకపోవచ్చు' అని ఆకాశ్ చోప్రా పేర్కొన్నాడు.

# ప్రాక్టీస్ సెషన్‌లో చెమటోడ్చిన అర్షదీప్ సింగ్

: ఇంగ్లాండ్‌తో బర్మింగ్ హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ వేదికగా రెండో టెస్ట్ మ్యాచ్ జులై 2 నుంచి ప్రారంభం కానుంది. లీడ్స్‌లో జరిగిన మొదటి టెస్ట్ మ్యాచ్‌లో టీమ్ఇండియా ఓటమి పాలైంది. దీంతో సిరీస్‌లో 1-0 తేడాతో వెనకబడింది. ఈ నేపథ్యంలో రెండో టెస్ట్ మ్యాచ్‌పై అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. వర్క్‌లోడ్ దృష్ట్యా జస్ప్రీత్ బుమ్రా ఈ సిరీస్‌లో కేవలం మూడు మ్యాచ్‌లు మాత్రమే ఆడనున్నాడు. అతడు ఇప్పటికే మొదటి టెస్ట్ మ్యాచ్‌లో ఆడిన నేపథ్యంలో మరో రెండు మ్యాచ్‌లకే అందుబాటులో ఉండనున్నాడు. అయితే అవి ఏ మ్యాచ్‌లనేది అధికారికంగా వెల్లడి కాలేదు. అలాగే రెండో టెస్ట్ మ్యాచ్‌లో బుమ్రా ఆడతాడో, లేదో అనే విషయమై ఇప్పటికీ స్పష్టత లేదు.



ఒకవేళ బుమ్రా రెండో టెస్ట్ మ్యాచ్‌లో ఆడకుంటే.. అర్షదీప్ సింగ్ టీమ్ఇండియా తరఫున టెస్ట్ అరంగేట్రం చేసే అవకాశం ఉంది. అతడు ఇప్పటికే వైట్ బాల్ క్రికెట్‌లో తన సత్తా చాటాడు. అలాగే అతడికి కౌంటీ క్రికెట్ ఆడిన అనుభవంతో పాటు, ఇంగ్లాండ్‌లోని కండీషన్స్‌పై కాస్తోకూస్తో అవగాహన ఉంది. ఇది టీమ్ఇండియాకు సానుకూలంగా మారనుంది. బుమ్రా విషయంలో అనిశ్చితి నెలకొన్న నేపథ్యంలో ఎడ్జ్‌బాస్టన్ నెట్స్‌లో అర్షదీప్ సింగ్ బౌలింగ్‌లో చెమటోడ్చాడు. అలాగే పేసర్ మహ్మద్ సిరాజ్ బ్యాటింగ్ ప్రాక్టీస్ చేశాడు. మొదటి టెస్ట్ మ్యాచ్‌లో టీమ్ఇండియా టెయిలెండర్స్ బ్యాటింగ్‌లో కుప్పకూలిన నేపథ్యంలో.. ఈ లోపం మీద దృష్టిసారించినట్లు తెలుస్తోంది. ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్‌స్టోక్స్ కూడా.. టీమ్ఇండియా టెయిలెండర్స్‌ను తొందరగా పెవిలియన్‌కు పంపించడం వల్లే తాము మొదటి మ్యాచ్‌లో గెలిచామన్నాడు.

బుమ్రా, ప్రసిద్ధ్‌కృష్ణ మాత్రం ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొనలేదు. రెండో టెస్ట్ మ్యాచ్ జరగనున్న ఎడ్జ్‌బాస్టన్‌లో డ్రై, ఫ్లాట్ పిచ్ ఉంటే టీమ్ఇండియా ఇద్దరు స్పిన్నర్లతో బరిలోకి దిగే అవకాశముంది.

# డబ్ల్యూటీసీ చరిత్రలో ట్రావిస్ హెడ్ సరికొత్త రికార్డు



ఆస్ట్రేలియా బ్యాటర్ ట్రావిస్ హెడ్ ( ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో నయా రికార్డు సృష్టించాడు. డబ్ల్యూటీసీలో 10 ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులు అందుకున్న తొలి ఆటగాడిగా ఘనత సాధించాడు. 50 మ్యాచ్‌ల్లోనే హెడ్ ఈ రికార్డు సొంతం చేసుకున్నాడు. విండీస్‌తో జరిగిన తొలి టెస్టులో ఆసీస్ బ్యాటర్ ఈ ఫీట్ అందుకున్నాడు. బార్బడోస్ వేదికగా వెస్టిండీస్‌తో జరిగిన తొలి టెస్టులో ఆసీస్ 159 పరుగుల తేడాతో గెలుపొందింది. ట్రావిస్ హెడ్ రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ అర్ధ శతకాలు (59, 61) చేసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు.

ఇక, ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ మొదలైనప్పటి (2009) నుంచి సుదీర్ఘ ఫార్మాట్‌లో హెడ్ అదరగొడుతున్నాడు. నిలకడగా రాణిస్తూ ఆసీస్‌కు కీలక బ్యాటర్‌గా మారాడు. ఇప్పటివరకు డబ్ల్యూటీసీలో 50 మ్యాచ్‌లు ఆడి 3,233 పరుగులు చేశాడు. అత్యధిక రన్స్ చేసిన ఆటగాళ్ల జాబితాలో ఆరో స్థానంలో ఉన్నాడు. డబ్ల్యూటీసీ హిస్టరీలో అత్యధిక ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌లు అందుకున్న వారిలో ట్రావిస్ హెడ్ తర్వాత ఇంగ్లాండ్ బ్యాటర్లు బెన్ స్టోక్స్, జో రూట్ ఉన్నారు. వీరిద్దరూ చెరో ఐదుసార్లు అవార్డు అందుకున్నారు. మరో ఇంగ్లాండ్ ఆటగాడు హ్యారీ బ్రూక్ (4) తర్వాతి స్థానంలో ఉన్నాడు.




# బుమ్రా లేకుండా ఎలా?

ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్ ఆరంభమవుతుండగా బౌలింగ్‌లో భారత్ ఆశలన్నీ జస్‌ప్రీత్ బుమ్రా మీదే నిలిచాయి. అయినా సరే తొలి టెస్టులో టీమ్ఇండియాకు ఓటమి తప్పలేదు. తొలి ఇన్నింగ్స్‌లో అదరగొట్టిన అతను.. రెండో ఇన్నింగ్స్‌లో అంచనాలను అందుకోలేకపోయాడు. రెండో టెస్టులో భారత్ ఎలా పుంజుకుంటుందా అని అభిమానులు చూస్తుంటే.. ఈ మ్యాచ్‌కు బుమ్రా అందుబాటులో ఉండడనే సమాచారం బయటికి రావడంతో ఆందోళన తప్పట్లేదు. తన స్థానంలో టీమ్ఇండియా ఎవరిని ఆడిస్తుంది? అతడి లేని లోటును ఎలా భర్తీ చేస్తుంది అన్నది ఆసక్తికరం.

ఫార్మాట్ ఏదైనా బుమ్రా టీమ్ఇండియాకు ఎంతో కీలకం. టెస్టుల్లో అతడిపై మరింత ఆధారపడుతోంది జట్టు. ముఖ్యంగా పేస్ పిచ్‌లకు నెలవైన దేశాల్లో టెస్టులు ఆడుతుంటే బుమ్రా అత్యంత కీలకంగా మారుతున్నాడు. కానీ ఫిట్‌నెస్ సమస్యల కారణంగా అతడిని అన్ని మ్యాచ్‌ల్లో ఆడించే పరిస్థితి లేదు. ఆస్ట్రేలియాలో వరుసగా మ్యాచ్‌లు ఆడి గాయపడడంతో అతడి విషయంలో జట్టు యాజమాన్యం జాగ్రత్త పడుతోంది. ఇంగ్లాండ్‌తో అయిదు టెస్టుల సిరీస్‌లో బుమ్రాను మూడు మ్యాచ్‌ల్లో మాత్రమే ఆడించాలని ముందే నిర్ణయించింది. దీని ప్రకారమే తొలి టెస్టు తర్వాత అతడికి విశ్రాంతినిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. శుక్రవారం ప్రాక్టీస్ సెషన్లో కూడా బుమ్రా పాల్గొనకపోవడాన్ని బట్టి అతను రెండో టెస్టుకు దూరం కావడం ఖాయం కావచ్చు. మూడో మ్యాచ్‌కు బుమ్రా అందుబాటులోకి వచ్చే అవకాశముంది. మరి బుధవారం ఎడ్జ్‌బాస్టన్‌లో మొదలయ్యే రెండో టెస్టులో బుమ్రా స్థానంలో ఎవరు ఆడతారన్నది ప్రశ్న. అర్ష్‌దీప్ సింగ్, ఆకాశ్ దీప్‌ల రూపంలో ప్రత్యామ్నాయాలున్నాయి. ఆకాశ్ ఇప్పటికే 7 టెస్టులాడాడు. కానీ 35కు పైగా సగటుతో 15 వికెట్లే తీయగలిగాడు. అర్ష్‌దీప్ ఇంకా అరంగేట్రం చేయలేదు. కొంచెం అనుభవం అవసరమనుకుంటే ఆకాశ్‌కు ఓటు వేయొచ్చు. అయితే పరిమిత ఓవర్ల క్రికెట్లో నిలకడగా రాణిస్తుండడం.. లెఫ్టార్మ్ పేసర్ కావడం అర్ష్‌దీప్‌కు కలిసొచ్చే అంశాలు. అర్ష్‌దీప్ బౌలింగ్ ఇంగ్లాండ్‌లో స్వింగ్ పరిస్థితులకు నప్పుతుందని.. తనను ఎంచుకుంటే బౌలింగ్‌లో వైవిధ్యం కూడా వస్తుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కాబట్టి అర్ష్‌దీప్ ఎడ్జ్‌బాస్టన్‌లో అరంగేట్రం చేసే అవకాశాలే ఎక్కువ. అయితే ఆకాశ్‌దీప్‌ను కూడా తుది జట్టులోకి తీసుకునే అవకాశాలను కొట్టిపారేయలేం. తొలి టెస్టులో ప్రసిద్ధ్ కృష్ణ, శార్దూల్ ఠాకూర్‌ల బౌలింగ్ ఆశాజనకంగా సాగలేదు. ప్రసిద్ధ్ 5 వికెట్లు తీసినా ధారాళంగా పరుగులిచ్చేశాడు. శార్దూల్ రెండో ఇన్నింగ్స్‌లో ఒకే ఓవర్లో రెండు వికెట్లు తీశాడు కానీ.. మొత్తంగా తన బౌలింగ్ ప్రభావవంతంగా కనిపించలేదు. వీరిలో ఒకరిని తప్పించే అవకాశాలు లేకపోలేదు. వేటు పడితే శార్దూల్ మీదే కావచ్చన్న అంచనాలూ ఉన్నాయి. అతడి స్థానంలో స్పిన్నర్ కుల్‌దీప్‌ను ఎంచుకోవాలని గట్టిగా డిమాండ్లు వినిపిస్తున్నాయి. స్పెషలిస్టు పేసర్‌తో తన స్థానాన్ని భర్తీ చేయాలనుకుంటే ఆకాశ్ దీప్ లేదా పేస్ ఆల్‌రౌండర్ కావాలనుకుంటే నితీశ్‌కుమార్ రెడ్డిని ఎంచుకోవచ్చు. తుది జట్టులో ఎవరెవరుంటారన్నది పక్కన పెడితే.. బుమ్రా ఉండగానే అనుకున్నంత ప్రభావం చూపని పేస్ విభాగం, అతను లేకుండా ఏమేర రాణిస్తుందో అన్న ఆందోళన అభిమానులను వెంటాడుతోంది. ఇంగ్లిష్ బ్యాటర్లు ముందు నుంచే ఊపుమీదుండగా.. తొలి టెస్టు విజయానంతరం వారి ఆత్మవిశ్వాసం రెట్టింపు అయి ఉంటుంది. ఈ స్థితిలో వారికి కళ్లెం వేయడం తేలిక కాదు. కాకపోతే లీడ్స్‌తో పోలిస్తే ఎడ్జ్‌బాస్టన్‌లో పరిస్థితులు బౌలింగ్‌కు, ముఖ్యంగా పేస్‌కు ఎక్కువ అనుకూలంగా ఉంటాయి. ఈ సానుకూలతను భారత బౌలింగ్ దళం ఏమేర ఉపయోగించుకుంటుందో చూడాలి. పేస్ దళానికి నాయకత్వం వహించనున్న సిరాజ్ మ్యాచ్‌లో కీలక పాత్రే పోషించాల్సి ఉంటుంది.

# ధావన్.. ప్రేయసి.. మధ్యలో రోహిత్




దిల్లీ: 'ద వన్: క్రికెట్, మై లైఫ్ అండ్ మోర్' పేరుతో పుస్తకం రాసిన టీమ్ఇండియా మాజీ ఓపెనర్ శిఖర్ ధావన్.. అందులో సంచలన విషయాలెన్నో ప్రస్తావించాడు. భారత్-ఎ జట్టు సభ్యుడిగా 2006లో ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లినపుడు తాను ప్రేమించిన అమ్మాయిని హోటల్ గదికి తీసుకొచ్చిన విషయాన్ని అతడీ పుస్తకంలో రాయడం విశేషం. అప్పుడు రోహిత్ శర్మతో కలిసి అతను గదిని పంచుకున్నాడట. "ఆ అమ్మాయి చాలా అందంగా ఉండేది. ఉన్నట్లుండి తనతో ప్రేమలో పడ్డాను. 'ఆమె నా కోసమే పుట్టింది. తనను పెళ్లి చేసుకోబోతున్నా' అని నాకు నేను చెప్పుకొన్నా. ఆ పర్యటనలో ప్రాక్టీస్ మ్యాచ్‌లో నేను అర్ధశతకం సాధించాను. అంతా సాఫీగా సాగుతుండేది. ప్రతి మ్యాచ్ తర్వాత నేను తనను కలిసేవాడిని. తర్వాత ఆమెను నా హోటల్ గదికి తీసుకురావడం మొదలుపెట్టా. అప్పుడు రోహిత్ నా భాగస్వామి. ఆమె వచ్చినపుడల్లా 'నన్ను నిద్ర పోనిస్తావా లేదా' అనేవాడు. ఒక రోజు సాయంత్రం హోటల్లో తన చేయి పట్టుకుని నడుస్తుంటే మొత్తం జట్టంతా చూసేసింది. మేం ఓ సెలక్టర్ కళ్లలోనూ పడ్డాం. అయినా సరే.. వేం తప్పు చేయట్లేదన్న భావనతో చేతులు కూడా విడవలేదు'' అని ధావన్ తెలిపాడు.ముంబయి: గత ఏడాది ఐసీసీ టీ20 ప్రపంచకప్‌లో పాకిస్థాన్‌తో మ్యాచ్‌కు ముందు భారత జట్టుకు ముప్పు ఉన్నట్లు సమాచారం అందిందని అప్పటి కెప్టెన్ రోహిత్‌శర్మ తెలిపాడు. దాయాదుల మధ్య మ్యాచ్ చాలా ప్రత్యేకంగా ఉంటుందని రోహిత్ చెప్పాడు. "భారత్, పాక్ మ్యాచ్‌కు ముందు భారత జట్టుకు ముప్పు ఉన్నట్లు మాకు తెలియజేశారు. ఏదో జరుగుతోందని అర్థమైంది. మ్యాచ్‌కు రెండు రోజుల ముందు హోటల్ నుంచి మమ్మల్ని అడుగు బయట పెట్టనివ్వలేదు. అక్కడి నుంచి మ్యాచ్ వాతావరణం వేడెక్కింది. హోటల్ గదుల్లోనే ఉంటూ ఆహారం తిన్నాం. హోటల్ మొత్తం అభిమానులు, మీడియా ప్రతినిధులతో కిక్కిరిసిపోయింది. కనీసం నడిచే అవకాశం కూడా లేదు. ఇది మిగతా మ్యాచ్‌ల్లా కాదని అప్పుడే గ్రహించాం. ఏదో ప్రత్యేకంగా జరగబోతోందని ఊహించాం. మ్యాచ్ రోజు స్టేడియం దగ్గరికి చేరుకోగానే భారత్, పాక్ అభిమానుల కేరింతలు, నృత్యాలతో పండగ వాతావరణం నెలకొంది.

# మెరిసిన వైభవ్

## భారత్ అండర్-19 జట్టు గెలుపు

హోవ్: ఐపీఎల్-18లో అదరగొట్టిన 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ (48బీ 19 బంతుల్లో 3ఐ4, 5ఐ6).. భారత్ అండర్-19 జట్టు తరఫునా సత్తా చాటాడు. వైభవ్ మెరుపులతో అయిదు వన్డేల యూత్ సిరీస్ తొలి మ్యాచ్‌లో భారత్ 6 వికెట్ల తేడాతో ఇంగ్లాండ్ అండర్-19 జట్టును ఓడించింది. మొదట ఇంగ్లాండ్ 42.2 ఓవర్లలో 174 పరుగులకే ఆలౌటైంది. ఫ్లింటాఫ్ తనయుడు రాకీ ఫ్లింటాఫ్ (56బీ 90 బంతుల్లో 3ఐ4, 3ఐ6) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఐజాక్ మహ్మద్ (42) కూడా రాణించాడు. కనిష్క్ చౌహాన్ (3/20) మహ్మద్ ఇనాన్ (2/37), అంబరీష్ (2/24), హెనిల్ పటేల్ (2/41) ప్రత్యర్థిని కట్టడి చేశారు. ఛేదనలో వైభవ్ జోరుతో లక్ష్యాన్ని భారత్ 24 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి అందుకుంది. అభిజ్ఞన్ కుందు (45 నాటౌట్‌బీ 34 బంతుల్లో 4ఐ4, 1ఐ6), కెప్టెన్ ఆయూష్ మాత్రే (21బీ 30 బంతుల్లో 4ఐ4) కూడా సత్తా చాటారు.

# 'చనిపోయే వరకూ 'కాంటా లగా' గర్ల్‌గానే గుర్తుండాలి..': షఫాలీ గురించి కొన్ని విశేషాలు



: 'కాంటా లగా' మ్యూజికల్ ఆల్బమ్‌తో సినీ పరిశ్రమలో ఫేమ్ సొంతం చేసుకున్నారు నటి షఫాలీ జరివాలా (42) ( 2002లో విడుదలైన ఈ పాట దేశవ్యాప్తంగా యువతకు ఆమెను చేరువ చేసింది. ఈ పాట ఆమెకు ఎంతలా గుర్తింపు తెచ్చిందంటే.. చనిపోయే వరకూ తాను 'కాంటా లగా' గర్ల్‌గానే ప్రేక్షకులకు గుర్తుండాలని కోరుకున్నారు. శుక్రవారం ఆమె ఆకస్మిక మరణంతో చిత్రపరిశ్రమలో విషాదం నెలకొంది. ఆమెకు సంబంధించిన పలు విషయాలను సినీ అభిమానులు నెమరు వేసుకుంటున్నారు.

వేధింపులు తట్టుకోలేక.. విడిపోయి:

1982లో జన్మించిన షఫాలీ జరివాలా పలు మ్యూజికల్ ఆల్బమ్స్, రియాల్టీ షోలతో గుర్తింపు తెచ్చుకున్నారు. 'కాంటా లగా' ఆమెకు పేరు తెచ్చిపెట్టింది. మ్యూజికల్ ఆల్బమ్స్ కోసం వర్క్ చేస్తున్నప్పుడే ఆమెకు గాయకుడు, సంగీత దర్శకుడు హర్మీత్ సింగ్‌తో పరిచయం ఏర్పడింది. 2004లో వీరి వివాహం జరిగింది. అనుకోని కారణాల వల్ల 2009లో విడిపోయారు. ఆ సమయంలో ఆమె పలు ఆరోపణలు చేశారు. మానసిక వేధింపులతో సతమతమయ్యానని చెప్పారు. "ఇష్టమైన వారి నుంచి సరైన గుర్తింపు దక్కకపోతే ఎంతో బాధగా అనిపిస్తుంది. వేధింపులనేవి కేవలం శారీరకంగానే కాదు మానసికంగానూ ఉంటాయి. మానసిక వేధింపులతో జీవితాన్ని సంతోషంగా గడపలేం. ఆర్థికంగా స్వతంత్రురాలిని కావడం, కుటుంబసభ్యులు అండగా నిలవడంతోనే క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొని నిలబడ్డా" అని గతంలో షఫాలీ చెప్పారు.ల

డిన్నర్ పార్టీలో కలిసి..:

విడాకుల తర్వాత ఆమె తిరిగి కెరీర్‌పై పూర్తి దృష్టి పెట్టారు. అలాంటి సమయంలోనే ఓ డిన్నర్ పార్టీలో నటుడు పరాగ్ త్యాగితో పరిచయం ఏర్పడింది. వీరిద్దరూ కొంతకాలం పాటు స్నేహితులుగా ఉన్నారు. 2014లో వివాహం చేసుకున్నారు. పరాగ్ తన ఇష్టాయిష్టాలకు గౌరవం ఇస్తుంటాడని ఆమె గతంలో చెప్పారు. ఒకర్నొకరు అర్థం చేసుకున్నామని అందుకే వైవాహిక బంధంలోకి అడుగుపెట్టామని అప్పట్లో తెలిపారు.

ఆ కారణంతోనే సినిమాలకు దూరం..:

'కాంటా లగా'తో గుర్తింపు వచ్చినప్పటికీ ఆమె కేవలం రెండు సినిమాల్లో మాత్రమే భాగమయ్యారు. 2004లో విడుదలైన 'ముజ్సే షాది కరోగి', 2011లో వచ్చిన 'హుడుగారు'లో నటించారు. ఆ రెండు చిత్రాల్లో స్పెషల్ సాంగ్స్ చేశారు. కెరీర్‌పై ఎక్కువగా ఫోకస్ పెట్టకపోవడంపై కొంతకాలం క్రితం ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. చదువుకునే సమయం నుంచి తాను మూర్ఛ వ్యాధితో ఇబ్బందిపడినట్లు చెప్పారు. "ఈ సమస్య నాకు ఎప్పుడు మొదలైందో పూర్తిగా తెలియదు. 15 ఏళ్ల వయసు ఉన్నప్పుడు దీనిని గుర్తించా. ఏమాత్రం ఒత్తిడికి లోనైనా స్పృహ కోల్పోయేదాన్ని. తరగతి గదుల్లో.. రోడ్లపై కళ్లు తిరిగి పడిపోయిన రోజులు ఉన్నాయి" అని అన్నారు. 'హుడుగారు'లో కన్నడ నటుడు పునీత్ రాజ్‌కుమార్‌తో కలిసి ఆమె డ్యాన్స్ చేశారు.

ఆ గుర్తింపుతోనే కన్నుమూయాలి..:


'కాంటా లగా' తర్వాత ఆమెను సినీ ప్రియులు 'కాంటా లగా' గర్ల్‌గా గుర్తుపెట్టుకున్నారు. సినీ ప్రియులు అలా పిలుస్తుంటే తనకెంతో సంతోషంగా అనిపిస్తుంటుందని గతంలో ఆమె చెప్పారు. "అభిమానులు నన్ను 'కాంటా లగా' గర్ల్ అని పిలుస్తుంటారు. వాళ్లు అలా పిలుస్తున్నందుకు ఏమాత్రం ఇబ్బందిపడటం లేదు. వాస్తవానికి ఈ ప్రపంచం మొత్తంలో ఆ పేరుతో ఉన్నది నేను ఒక్కదానినే. అందుకు ఆనందంగా ఉంది. నిజం చెప్పాలంటే నా చివరి రోజు వరకూ ప్రేక్షకులు నన్ను ఆ పేరుతోనే గుర్తుపెట్టుకోవాలనుకుంటున్నా'' అని అభిలషించారు.

జీవించడం ప్రారంభించాల్సిన సమయం..:

సోషల్‌మీడియాలో ఎంతో యాక్టివ్‌గా ఉండేవారు షఫాలీ. ఫొటోషూట్స్‌తోపాటు వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఎన్నో విషయాలను ఇన్‌స్టా వేదికగా నెటిజన్లతో పంచుకునేవారు. శుక్రవారం ఆమె మరణవార్తతో సినీ ప్రియులు, అభిమానులు దిగ్భ్రాంతికి గురయ్యారు. ఈ నేపథ్యంలోనే ఇటీవల ఆమె షేర్ చేసిన ఓ వీడియో సందేశం ఇప్పుడు వైరల్ అయింది. ఓ డ్యాన్స్ షో కోసం ఆమె రెడీ అవుతూ కనిపించారు. 'జీవించడం ప్రారంభించాల్సిన సమయం ఇది' అని అందులో రాసుకొచ్చారు. ఇష్టమైన పనులు చేస్తే సంతోషంగా జీవించవచ్చనే అర్థం వచ్చేలా అందులో రాసి ఉంది.

# దర్శకుడిగా మారితే.. నటన మానేస్తాను.. ఎందుకంటే: ఆమిర్ ఖాన్

'సితారే జమీన్ పర్' అంటూ ప్రేక్షకుల ముందుకువచ్చి మనసులను కదిలించారు బాలీవుడ్ అగ్ర కథానాయకుడు ఆమిర్ ఖాన్ విమర్శకుల ప్రశంసలు అందుకుంటోన్న ఈ సినిమా విజయం తర్వాత ఆయన ఓ ఇంటర్వ్యూలో పాల్గొని తనకు నటన అంటే ఎంతో ఇష్టమని తెలిపారు. అలాగే దర్శకత్వం వైపు వెళ్లకపోవడానికి గల కారణాన్ని వివరించారు.



ఆమిర్‌ఖాన్ దర్శకత్వం వహించిన ఏకైక సినిమా 'తారే జమీన్ పర్'. హిట్ టాక్‌ను సొంతం చేసుకొని ఆయనకు పేరు తెచ్చిన ఆ సినిమా తర్వాత ఆయన దర్శకత్వం వహించలేదు. తాజాగా ఈ విషయంపై మాట్లాడుతూ.. "పూర్తిగా దర్శకుడిగా మారకపోవడానికి ఏకైక కారణం నటనపై నాకున్న ఇష్టమే. ఈ పరిశ్రమలో దర్శకత్వం, నిర్మాణం రెండూ చాలా ఆసక్తికరంగా ఉంటాయి. ఒకవేళ నేను దర్శకత్వం వైపు వెళ్తే నటన బోరింగ్‌గా అనిపిస్తుంది. బోర్ కొట్టిన పనిని నేను చేయలేను. కాబట్టి నటన మానేస్తాను. 'తారే జమీన్ పర్'కు కూడా అనుకోని పరిస్థితుల్లో దర్శకత్వం వహించాను. అప్పుడు నేనున్న పరిస్థితులు అలా ప్రేరేపించాయి" అని చెప్పారు.

అది సూపర్ హీరో సినిమానే..

ఇక లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో తాను నటించేది సూపర్ హీరో సినిమా అని ఆమిర్ తెలిపారు. "లోకేశ్ ఎంతో ప్రతిభావంతుడు ఆయనతో కలిసి వర్క్ చేసేందుకు ఎదురుచూస్తున్నాను. ఈ చిత్రం సెట్స్ పైకి వెళ్లడానికి సమయం పడుతుంది. నేను రాజ్‌కుమార్ హిరాణీ సినిమా పూర్తిచేశాక ఇందులో నటిస్తాను. వచ్చే ఏడాది సెప్టెంబర్‌లో దీన్ని ప్రారంభించే అవకాశాలున్నాయి" అని చెప్పారు.

ఇక ఆమిర్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన 'సితారే జమీన్ పర్' ) తాజాగా ప్రేక్షకుల ముందుకువచ్చింది. రాష్ట్రపతి ద్రౌపదీముర్ము కూడా దీన్ని వీక్షించి ప్రశంసించారు. రాష్ట్రపతి భవన్‌లో ఆమె కోసం ఈ చిత్రాన్ని ప్రత్యేకంగా ప్రదర్శించారు. మానసిక దివ్యాంగులు తమకున్న సమస్యను అధిగమించి ఎలాంటి విజయాన్ని అందుకున్నారన్నది ఇందులో హృద్యంగా చూపించారు.



# 'విజ్జూ.. నువ్వు గర్వపడేలా చేస్తా..' విజయ్ దేవరకొండకు ప్రామిస్ చేసిన రష్మిక

భిన్నమైన కథలకు ప్రాధాన్యమిస్తానంటూ రష్మిక 'మైసా' అనే కొత్త ప్రపంచాన్ని పరిచయం చేసిన విషయం తెలిసిందే. ఆమె ప్రధాన పాత్రలో రానున్న ఈ సినిమా పోస్టర్ లుక్ అందరినీ ఆశ్చర్యపరిచింది. దీంతో రష్మికకు ఆల్ ది బెస్ట్ చెబుతూ సినీ ప్రముఖులు పోస్ట్‌లు పెట్టారు. నటుడు విజయ్ దేవరకొండ కూడా ఇన్‌స్టాలో ఆమెకు అభినందనలు చెప్పారు. దీనికి ఆమె ఇచ్చిన రిప్లై ఇప్పుడు అందరినీ ఆకర్షిస్తోంది.

'ఇది అద్భుతంగా ఉండనుంది' అని విజయ్ దేవరకొండ 'మైసా' పోస్టర్‌ను షేర్ చేశారు. దీన్ని రీషేర్ చేసిన రష్మిక.. 'విజ్జూ.. ఈ సినిమాతో నేను నిన్ను గర్వపడేలా చేస్తానని మాటిస్తున్నా" అని క్యాప్షన్ పెడుతూ ఒక హార్ట్ ఎమోజీని జోడించారు. విజయ్‌ను ఆమె విజ్జూ అని పిలవడంతో మరోసారి ఈ జంట హాట్ టాపిక్‌గా మారింది. కొన్ని రోజులుగా వీరిద్దరూ రిలేషన్‌లో ఉన్నారంటూ వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. ఇటీవల కూడా ఇద్దరూ ఒకే కారులో ప్రయాణిస్తున్న దృశ్యాలు వైరల్‌గా మారాయి.

ఇక వరుస విజయాలతో ఉన్న రష్మిక తాజాగా మరో భారీ ప్రాజెక్ట్‌ను ప్రకటించారు. 'ఇంతకుముందు ఎప్పుడూ పోషించని పాత్ర.. నేనెప్పుడూ అడుగుపెట్టని ఓ ప్రపంచం.. ఇప్పటివరకూ నేను కలవని నా మరో రూపం..' అంటూ తన కొత్త సినిమా 'మైసా' పోస్టర్‌ను షేర్ చేశారు. ఈ సినిమాతో రవీంద్ర పుల్లె దర్శకుడిగా పరిచయం కానున్నారు. విజయ్ దేవరకొండ 'కింగ్‌డమ్'తో బిజీగా ఉన్నారు.

'విజ్జూ.. నువ్వు గర్వపడేలా చేస్తా..' విజయ్ దేవరకొండకు ప్రామిస్ చేసిన రష్మిక

: భిన్నమైన కథలకు ప్రాధాన్యమిస్తానంటూ రష్మిక 'మైసా' ) అనే కొత్త ప్రపంచాన్ని పరిచయం చేసిన విషయం తెలిసిందే. ఆమె ప్రధాన పాత్రలో రానున్న ఈ సినిమా పోస్టర్ లుక్ అందరినీ ఆశ్చర్యపరిచింది. దీంతో రష్మికకు ( ఆల్ ది బెస్ట్ చెబుతూ సినీ ప్రముఖులు పోస్ట్‌లు పెట్టారు. నటుడు విజయ్ దేవరకొండ కూడా ఇన్‌స్టాలో ఆమెకు అభినందనలు చెప్పారు. దీనికి ఆమె ఇచ్చిన రిప్లై ఇప్పుడు అందరినీ ఆకర్షిస్తోంది.



'ఇది అద్భుతంగా ఉండనుంది' అని విజయ్ దేవరకొండ 'మైసా' పోస్టర్‌ను షేర్ చేశారు. దీన్ని రీషేర్ చేసిన రష్మిక.. 'విజ్జూ.. ఈ సినిమాతో నేను నిన్ను గర్వపడేలా చేస్తానని మాటిస్తున్నా" అని క్యాప్షన్ పెడుతూ ఒక హార్ట్ ఎమోజీని జోడించారు. విజయ్‌ను ఆమె విజ్జూ అని పిలవడంతో మరోసారి ఈ జంట హాట్ టాపిక్‌గా మారింది. కొన్ని రోజులుగా వీరిద్దరూ రిలేషన్‌లో ఉన్నారంటూ వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. ఇటీవల కూడా ఇద్దరూ ఒకే కారులో ప్రయాణిస్తున్న దృశ్యాలు వైరల్‌గా మారాయి.

ఇక వరుస విజయాలతో ఉన్న రష్మిక తాజాగా మరో భారీ ప్రాజెక్ట్‌ను ప్రకటించారు. 'ఇంతకుముందు ఎప్పుడూ పోషించని పాత్ర.. నేనెప్పుడూ అడుగుపెట్టని ఓ ప్రపంచం.. ఇప్పటివరకూ నేను కలవని నా మరో రూపం..' అంటూ తన కొత్త సినిమా 'మైసా' పోస్టర్‌ను షేర్ చేశారు. ఈ సినిమాతో రవీంద్ర పుల్లె దర్శకుడిగా పరిచయం కానున్నారు. విజయ్ దేవరకొండ 'కింగ్‌డమ్'తో బిజీగా ఉన్నారు.

# రాజాసాబ్ సన్నాహాలు..

%ఈ ఏడాది చివర్లో 'ది రాజాసాబ్'గా ) సినీప్రియుల్ని అలరించనున్నారు కథానాయకుడు ప్రభాస్ మారుతి దర్శకత్వం వహిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రం ఇప్పటికే ముగింపు దశకు చేరుకున్న సంగతి తెలిసిందే. కాగా, ఈ చిత్ర తదుపరి షెడ్యూల్ కోసం ప్రభాస్ జులై తొలి వారం నుంచి రంగంలోకి దిగనున్నారని సమాచారం. హైదరాబాద్‌లో నిర్మించిన ప్యాలెస్ సెట్‌లో ఆయనతో పాటు ప్రధాన తారాగణంపై కీలక సన్నివేశాలు తెరకెక్కించనున్నట్లు తెలిసింది. ఈ షెడ్యూల్ తర్వాత సినిమాకి సంబంధించిన పాటల చిత్రీకరణ మొదలయ్యే అవకాశముంది). వినోద ప్రధానంగా సాగే ఈ రొమాంటిక్ హారర్ థ్రిల్లర్‌లో ప్రభాస్ రెండు కోణాలున్న పాత్రలో అలరించనున్నట్లు తెలుస్తోంది. ఇందులో ఆయనకు జోడీగా నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ నటిస్తున్నారు. సంజయ్ దత్ కీలక పాత్ర పోషిస్తున్నారు. తమన్ సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ సినిమా డిసెంబరు 5న థియేటర్లలోకి రానుంది.



# వెజిటబుల్ వయాగ్రాలా 'బీట్‌రూట్'?



బీట్‌రూట్.. వెజిటబుల్ వయాగ్రాలా పని చేస్తుందని నెట్టింట ప్రచారం జరుగుతున్నది. స్త్రీ, పురుషుల లైంగిక సామర్థ్యాన్ని ఇది పెంపొందిస్తుందన్న వార్త వైరల్ కావడంతో ఆస్ట్రేలియా సూపర్ మార్కెట్లలో బీట్‌రూట్ కొరత ఏర్పడిందట. యూకేలో టీవీ డాక్టర్ మేఖెల్ మోస్లా బీట్‌రూట్ వయాగ్రాలా పనిచేస్తుందని చెప్పాడంటూ ఓ వార్త వైరల్‌గా మారింది.

వాస్తవం: బీట్‌రూట్ వయాగ్రాలా పనిచేస్తుందని డాక్టర్ మోస్లా చెప్పినట్లు కానీ, శాస్త్రీయంగా ఆ విషయం రుజువైనట్లు కానీ ఎలాంటి ఆధారాలు లభ్యం కాలేదు. బీట్‌రూట్‌లో విటమిన్ బీ, సీ, మినరల్స్, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. రక్త ప్రసరణకు ఇవి బాగా దోహదపడతాయి. బీట్‌రూట్ కామోద్దీపనగా పనిచేస్తుందని రోమన్లు నమ్ముతారు. అక్కడ వారు అందుకోసమే బీట్‌రూట్ రసాన్ని సేవిస్తారట. అయితే మనం బీట్‌రూట్ తిన్నప్పుడు, బ్యాక్టీరియా, ఎంజైమ్‌లతో కూడిన రసాయన ప్రతి చర్యలు బీట్‌రూట్‌లోని నైట్రేట్‌ను నైట్రేట్‌గా, తర్వాత నైట్రిక్ ఆక్సైడ్‌గా మారుస్తాయి. నైట్రిక్ ఆక్సైడ్ రక్తనాళాలను విస్తరించి, రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. ఇది లైంగిక సామర్థ్యంపై సానుకూల ప్రభావం చూపొచ్చు.

# ఈ డ్రింక్‌తో రోజు ప్రారంభిస్తే రోజంతా ఉత్సాహం, ఉత్తేజం




: మనం రోజును ఎలా ప్రారంభించామనే దానిపై మిగిలిన రోజంతా మనం ఎంత ఉత్సాహంగా, ఉత్తేజంగా ఉండగలమనేది ఆధారపడి ఉంటుంది. ఈ నిబంధన అందరికీ వర్తించినా ఆరోగ్యకర జీవనశైలిని అనుసరించే వారు ఈ విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలి. రాత్రంతా విశ్రాంతి తీసుకున్న అనంతరం రోజంతా మన పనులు చేసుకునేందుకు మన శరీరానికి అత్యవసర విటమిన్లు, పోషకాలు అవసరం.

దీనికోసం ఉదయాన్నే నిర్దిష్ట ఆహారాలు, పానీయాలు తీసుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ఈ జాబితాలో ఉండాల్సిన అద్భుతమైన పానీయం ఎండు ద్రాక్ష నీరు. ఈ అద్భుత పానీయం పలు ఆరోగ్య ప్రయోజనాలు అందిస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. రోజూ కిస్‌మిస్‌లు నానబెట్టిన నీరు తాగితే రోజంతా ఉత్సాహంగా, ఉల్లాసంగా గడపవచ్చని అంటున్నారు.

ఎండు ద్రాక్ష నీరు తాగడం ద్వారా గ్యాస్, కడుపుబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలను నివారించవచ్చు. జీర్ణశక్తి సాఫీగా సాగేందుకు ఈ పానీయం ఉపకరిస్తుంది. చర్మ సంరక్షణకూ ఈ పానీయం పనిచేస్తుందని అంటున్నారు. విటమిన్ ఏ, సీ పుష్కలంగా ఉండటంతో ఎండు ద్రాక్ష నీరు చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఎండు ద్రాక్ష నీటితో ఆరోగ్య ప్రయోజనాలు పరిశీలిస్తే..

# ఈ జాగ్రత్తలు పాటిస్తే వేసవిని ఆరోగ్యంగా దాటేయొచ్చు



వేసవికాలం మొదలైందో లేదో రాష్ట్రంలో రికార్డు ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. రానున్న రోజుల్లో భానుడి భగభగలు మరింత హెచ్చుతాయని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. మండే ఎండలంటే అందరికీ భయమే! ముఖ్యంగా అధిక ఉష్ణోగ్రతల వల్ల వృద్ధులకు ప్రమాదం పొంచి ఉన్నది.

వయసు పైబడటంతో వారి శరీరంలో వేడిని నియంత్రించే సామర్థ్యం క్రమంగా తగ్గుతుంది. దీంతో వాళ్లు వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. అంతమాత్రాన ఆందోళన చెందాల్సిన పనిలేదు. సరైన జాగ్రత్తలు పాటిస్తే ఈ వేసవిని ఆరోగ్యంగా దాటేయొచ్చు.

వేడి వాతావరణంలో శరీరంలో తగినంత నీటి శాతం ఉండేలా చూసుకోవాలి. దాహంగా అనిపించకపోయినా, తరచూ ద్రవాహారం తీసుకోవడం తప్పనిసరి. కాఫీలు తగ్గించాలి. మద్యపానానికి దూరంగా ఉండాలి. ఇవి నిర్జలీకరణానికి కారణం అవుతాయి.

వృద్ధుల్లో%ూ% ముఖ్యంగా గుండె, మూత్రపిండాల వ్యాధులు ఉన్నవారు, నీటిని పరిమితంగా తీసుకోవాల్సిన పరిస్థితిలో ఉన్నవారు.. వేసవిలో అదనపు జాగ్రత్తలు తీసుకోవాలి. మధ్యాహ్న సమయాల్లో ఇంటిపట్టున ఉండటం మంచిది. అత్యవసరమై బయటికి వెళ్లాల్సి వస్తే.. గాలి తగిలేలా వదులు దుస్తులు ధరించాలి, గొడుగు నీడన నడవాలి.

మధ్యాహ్నం ఏసీ, కూలర్ వాడటం మంచిది. అవకాశం లేనివాళ్లు గదిలో ఫ్యాన్‌గాలి ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలి. తడి టవల్ వాడటం వల్ల.. ఫ్యాన్ నుంచి వచ్చే వేడిగాలి కొంత చల్లబడుతుంది.

బయటికి వెళ్లినప్పుడు వదులుగా ఉండే, లేత రంగు దుస్తులను ధరించాలి. వెడల్పు అంచులతో ఉన్న టోపీలు పెట్టుకుంటే.. ఎండ నుంచి రక్షణ లభిస్తుంది.

కొన్ని ఔషధాలు శరీరం ఉష్ణోగ్రతను నియంత్రించే సామర్థ్యాన్ని దెబ్బతీస్తాయి. వైద్యుడిని కలిసి మీ ప్రిస్క్రిప్షన్‌లో అలాంటి మందులు ఏమైనా ఉంటే, వాటి ప్రభావం గురించి తెలుసుకోండి.

మీ ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు, వడగాలుల తీవ్రత గురించి ఎప్పటికప్పుడు తెలుసుకోండి. తగు జాగ్రత్తలు తీసుకోండి.

ఆహారం విషయంలోనూ నిపుణుల సలహాలు పాటించాలి. మసాలాలు ఉండే పదార్థాలు తగ్గించడం చాలా అవసరం.

వడదెబ్బకు గురైనట్టు అనిపించినా, ఒంట్లో కలవరపాటుగా ఉన్నా వెంటనే వైద్యుడిని సంప్రదించడం మర్చిపోవద్దు.

# ఫ్రూట్ VS ఫ్రూట్ జ్యూస్ .. ఆరోగ్యానికి ఏది మేలు చేస్తుందంటే..!



: పండ్లు ఆరోగ్యానికి మేలు చేస్తాయని చెబుతుంటారు. అయితే అదే పనిగా ఫ్రూట్ జ్యూస్ తీసుకోవడం ఆరోగ్యానికి అంత మంచిది కాదని పోషకాహార నిపుణులు పేర్కొంటున్నారు. పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుందని అయితే పండ్ల రసాల్లో ఫైబర్ చాలావరకూ కోల్పోతామని చెబుతున్నారు.

తాజా పండ్ల రసం తీసుకోవడం, పండును పూర్తిగా తీసుకోవడం వేర్వేరు ఫలితాలు ఇస్తాయని ప్రముఖ క్లినికల్ న్యూట్రిషనిస్ట్ డాక్టర్ సంగీతా తివారీ వివరించారు. ఫైబర్ లేకపోవడంతో ఫ్రూట్ జ్యూస్ త్వరగా బ్లడ్ షుగర్ లెవెల్స్ పెరిగేందుకు కారణమవుతుంది. పండ్ల కంటే పండ్ల రసాల్లో అధిక క్యాలరీలుండటంతో పాటు చక్కెర అధికంగా ఉంటుంది.

పండ్లలో విటమిన్స్, మినరల్స్, యాంటీఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. అయితే పండ్ల రసాల్లో కొన్ని పోషకాలు ముఖ్యంగా విటమిన్ సీ వంటివి జ్యూస్ తయారుచేసే ప్రక్రియలో కోల్పోతామని సంగీతా తివారీ తెలిపారు. పండ్ల రసాలతో పోలిస్తే పండ్లలో ఉండే ఫైబర్ కడుపు నిండిన భావన కలిగించి అధికంగా ఆహారం తీసుకోవడాన్ని నిరోధించడంతో పాటు మలబద్ధకం నివారించి జీర్ణక్రియ సాఫీగా సాగేలా చేస్తుంది.

# ఎముకలు దృఢంగా ఉండాలంటే..!



బాల్యం నుంచి వృద్ధాప్యం వరకూ ఆరోగ్యంగా చలాకీగా ఉండాలంటే దృఢమైన, ఆరోగ్యకర ఎముకలు అవసరం. ఎముక పుష్టిని కాపాడుకోవడానికి ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి. విటమిన్లు, మినరల్స్‌తో కూడిన సమతులాహారం తీసుకోవాలి. ఎముకలు దెబ్బతినకుండా ఉండేందుకు 50 ఏండ్ల వయసు నుంచి తరచూ బోన్ డెన్సిటీ పరీక్షలు చేయించుకోవాలి.

ఊబకాయం ఎముకలు, కీళ్లపై ఒత్తిడి పెంచడంతో బరువు అదుపులో ఉండేలా చూసుకోవాలి. సమతులాహారంతో పాటు నిత్యం వ్యాయామం చేస్తూ బరువు పెరగకుండా చూసుకోవాలి. ఇక ఆరోగ్యకర ఎముకల వృద్ధికి క్యాల్షియం అధికంగా ఉండే డైరీ ఉత్పత్తుల (పాలు, పెరుగు, వెన్న)ను తీసుకోవాలి.

వీటితో పాటు ఆకు కూరలు, కూరగాయలు, పోర్టిఫైడ్ సిరిల్స్, తోఫు, బాదం వంటి ఆహార పదార్థాలను ఆహారంలో భాగం చేసుకోవాలి. శరీరానికి తగినంత సూర్యరశ్మి తగిలేలా చూసుకోవాలి. ఎముకల ఆరోగ్యానికి ఈ సూచనలు పాటిస్తే మేలు..

# చిన్నపాపకు ఈ టెస్టులు, స్కాన్లు చేయించడం అవసరమా?



మా పాపకు ఆర్నెల్లు. జ్వరంగా ఉందంటే పీడియాట్రిషన్ దగ్గరకు తీసుకెళ్లాం. జలుబు, దగ్గు లాంటివేం లేవు. పరీక్షలు చేస్తే యూరిన్‌లో ఇన్ఫెక్షన్ ఉందని తెలిసింది. యాంటిబయాటిక్స్ ఇస్తే జ్వరం తగ్గింది. అయినా కూడా ఇంకా వేరే టెస్టులు, స్కాన్‌లు చేయాలని వైద్యులు సూచించారు. చిన్నపాపకు ఈ టెస్టులు, స్కాన్లు చేయించడం అవసరమా? సలహా ఇవ్వండి.

%మీరు చెప్పిన వివరాల ప్రకారం మీ పాపకు యూరినల్ ఇన్ఫెక్షన్ ఉన్నట్టు తెలుస్తున్నది. మామూలుగా జలుబు, దగ్గుతో జ్వరం ఉన్నట్లయితే వాటికి సంబంధించిన వైరస్ కారణంగా భావించొచ్చు. కానీ, జలుబు లేకుండా జ్వరం వస్తే యూరిన్ ఇన్ఫెక్షన్ కావొచ్చని అనుమానిస్తారు. అటువంటి సమయంలోనే మీ వైద్యుడు యూరిన్ టెస్టులు చేయించారు.

యూరిన్ ఇన్ఫెక్షన్ నిర్ధారణ అయ్యింది. అది మూత్రాశయానికే పరిమితమయ్యిందా? లేక మూత్రపిండాల వరకు పాకిందా? అనే విషయం తెలుసుకునేందుకు అల్ట్రాసౌండ్ స్కాన్ చేస్తారు. అంతేకాకుండా మూత్రనాళాలు, మూత్రపిండాలు, మూత్రాశయంలో ఏమైనా పుట్టుకతోనే నిర్మాణపరమైన లోపాలేమైనా ఉన్నాయేమో పరిశీలిస్తారు. ఇంకా ఎంసీయూజీ (మైక్చురేటింగ్ సిస్టోయూరెత్రోగ్రామ్) చేయడం కూడా చాలా ముఖ్యం. ఎందుకంటే ఒకవేళ మూత్రపిండాల్లో తయారైన మూత్రం మూత్రనాళాల ద్వారా మూత్రాశయంలోకి చేరుతుంది.

మూత్రాశయం నుంచి మూత్రం తిరిగి మూత్రనాళాల్లోకి రాకూడదు. అలా రావడం వల్ల తరుచూ ఇన్ఫెక్షన్లు వస్తుంటాయి. అందుకే టెస్టులు చేస్తారు. ఇన్ఫెక్షన్ ప్రభావం ఏ మేరకు ఉంటుందో తెలుసుకునేందుకు డీఎంఎస్ఏ (డైమెర్క్యాప్టో సక్సినిక్ యాసిడ్) స్కాన్ చేస్తారు. దీనిద్వారా కిడ్నీల్లో స్కార్ ఏమైనా ఏర్పడిందా? అని తెలుసుకునేందుకు కూడా టెస్టులు చేయిస్తారు. కాబట్టి ఈ టెస్టులన్నీ చేయించడం మంచిది.

# ఈ కూరగాయలతో ఇన్‌ఫ్లమేషన్‌కు చెక్

శరీరంలో ఇన్‌ఫ్లేమేషన్ (మంట, వాపు ప్రక్రియ)ను నివారించే ఆహారాలను తీసుకోవడంపై అవగాహన పెరుగుతోంది. మనం తీసుకునే ఆహారం ఇన్‌ఫ్లమేషన్‌పై పెను ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా ఐదు కూరగాయలు మన శరీరంలో ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించేందుకు సాయపడతాయి. ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించే కూరగాయల్లో ముందుగా బెల్‌పెప్పర్స్ ముందువరసలో నిలుస్తాయి.బెల్‌పెప్పర్స్‌లో విటమిన్ ఏ, విటమిన్ సీతో పాటు యాంటీఆక్సిడెంట్స్ పుష్కలంగా లభిస్తాయి. క్యాప్సికంగా కూడా పిలిచే బెల్‌పెప్పర్స్ శరీరంలో ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించి డీజనరేటివ్ వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తాయి.

# గుండె ఆరోగ్యం కోసం రోజుకు ఎంత సాల్ట్ తీసుకోవాలంటే..!

ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) గణాంకాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా హృద్రోగాలు అత్యధిక మరణాలకు కారణమవుతున్నాయి. గత కొన్నేండ్లుగా యువతతో పాటు పెద్దల్లో హృద్రోగాలు గణనీయంగా పెరగడం ఆందోళన రేకెత్తిస్తోంది. శారీరక వ్యాయామం



లేకపోవడం, ప్రాసెస్డ్ ఆహారపదార్థాలు అధికంగా తీసుకోవడం, పొగతాగడం, అధిక బరువు, మధుమేహం, అధిక రక్తపోటు వంటివి గుండె జబ్బుల ముప్పును పెంచుతున్నాయి.

మనం తీసుకునే ఆహారం కూడా గుండెపై పలురకాలుగా పెను ప్రభావం చూపుతుంది. రోజూ అధికంగా ఉప్పు వాడకం గుండెపై ప్రభావం చూపడంతో పాటు ఆరోగ్యాన్నీ దెబ్బతీస్తుంది. శరీరం విధులు సక్రమంగా నిర్వర్తించేందుకు సాల్ట్‌లో ఉండే సోడియం కీలకమైన మినరల్ కాగా, దీన్ని అధికంగా తీసుకుంటే బీపీ, బరువు పెరగడంతో పాటు కడుపుబ్బరం, వాపు వంటి అనారోగ్యాలకు దారితీస్తుంది. ఇది గుండె, కిడ్నీల పనితీరునూ దెబ్బతీస్తుంది. రోజుకు 2300 మిల్లీగ్రాములు అంటే 5 గ్రాములకు మించి ఉప్పు వాడకూడదని అమెరికన్ హెల్త్ అసోసియేషన్ సూచిస్తోంది.

ఇక బీపీతో బాధపడేవారు రోజుకు 1500 మిల్లీగ్రాములు మించి సోడియం తీసుకోకూడదు. అంటే రక్తపోటు బాధితులు రోజుకు ఒక టీస్పూన్ కంటే తక్కువ సాల్ట్‌ను తీసుకోవాలి. సాల్ట్‌ను తగ్గించుకోవాలంటే సోడియం తక్కువగా ఉన్న ఆహారపదార్థాలను తీసుకోవాలి. ఆహారపదార్థాలపై లేబుల్స్‌ను పరిశీలించి సోడియం తక్కువగా ఉన్న పదార్థాలను ఎంపిక చేసుకోవాలి. పొటాషియం అధికంగా ఉన్న ఆహార పదార్థాలను ఎంపిక చేసుకోవాలి. సోడియం ప్రభావాన్ని తగ్గించే పొటాషియంతో కూడిన అరటిపండ్లు, బంగాళాదుంపలు, పాలకూర, పుచ్చకాయ, బీట్రూట్ వంటివి ఆహారంలో భాగం చేసుకోవాలి.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, D.No. 10-1-70/A, Lingojiguda, Opp. H.P Gas Agency, Karmanghat, Saroornagar ,RangaReddy( Dist.), Hyderabad - 500035, Telangana .Published at Plot No.43,Flat No.210,Raja Rjeswari APTS,HUDA Complex,Saroornagar,Ranga Reddy(Dist),Hyderabad.500035, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy